ANN తెలుగు

Follow: @ANNTELUGU

26-01-2026

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ సంపుటి- 23 సంచిక- 31 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సోమశిల సౌందర్యం.. పర్యాటకానికి మణిహారం

### మంత్రి జూపల్లి కృష్ణారావు

సోమశిల నుంచి ఎకో పార్కు వరకు బోటులో మంత్రి విహారం

**నాగర్ కర్నూల్ , మహా :** కొల్లాపూర్ నల్లమల అడవుల మధ్య కృష్ణమ్మ ఒడిలో ఒదిగి ఉన్న సోమశిల పర్యాటక కేంద్రం ఆధ్యాత్మికతకు, ప్రకృతి ప్రేమికులకు అద్భుతమైన గమ్యస్థానమని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం ఆయన సోమశిల ఎకో టూరిజం పార్కును సందర్శించారు. వ్యూ పాయింట్ నుంచి కృష్ణా నది, ప్రకృతి అందాలను వీక్షించారు. సోమశిల తీరం నుంచి ఎకో పార్కు వరకు మంత్రి బోటులో విహరించారు. అక్కడి ప్రకృతి అందాలను, అటవీ, పర్యాటక శాఖ కల్పిస్తున్న మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ* సోమశిల శ్రీశైలం జలాశయం బ్యాక్ వాటర్స్ లో ప్రకృతి అందాలు పర్యాటక ప్రేమికుల్ని సరికొత్త అనుభూతిని కలిగిస్తాయని పేర్కొన్నారు.

మిగతా 2లో

టాప్ న్యూస్



### ఇరాన్‌లో యుద్ధ మేఘాలు

- బంకర్‌లో దాక్కున్న ఖమేనీ

02



కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

### రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్

02



త్వరలోనే మూడో ప్రపంచ

### ఆర్థిక వ్యవస్థగా భారత్

- జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

03



## నీటి గుంతలో పడి.. ముగ్గురు చిన్నారులు మృత్యువాత

**నాగర్ కర్నూల్, మహా :** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి లో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నానమ్మకు బాగో లేదని తల్లిదండ్రులతో పాటు హైదరాబాదు నుండి వచ్చి సరదాగా వ్యవసాయ పొలానికి వెళ్లి అక్కడున్న నీటి గుంతలో పడి ముగ్గురు చిన్నారులు మృత్యువాత పడటంతో తల్లిదండ్రుల రోదనతో గ్రామంలో విశాద చాయలు అలుముకున్నాయి.

మిగతా 3లో



## సృజన్ రెడ్డి హరీష్ రావు సృష్టే..

- మేఘా కృష్ణారెడ్డికి రూ.25 వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించేందుకే ప్రయత్నం
- జాగృతిలో చేరండి మంచి పోస్ట్ ఇస్తా
- మహేశ్ గౌడ్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు
- నేను కాంగ్రెస్ లో చేరతాననడం హాస్యాస్పదం

02

# మునిసిపల్ షెడ్యూల్ పై డైలమా


## జాతరల మూడ్‌లో పబ్లిక్

- ఉత్సాహంగా లేని నేతలు.. 28న షెడ్యూల్ రావొచ్చని ప్రచారం
- అంత తొందరెందుకంటున్న ఎమ్మెల్యేలు
- పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలు తేలిగ్గా తీసుకోవొద్దంటున్న నేతలు
- సీఎం విదేశీపర్యటన ముగిశాకే నిర్ణయం తీసుకునే అవకాశం

రెండు, మూడురోజుల్లో షెడ్యూల్ రావొచ్చని మంత్రులు, కీలక నేతలు అంటున్నారు. మేడారం జాతరతో పాటు స్థానిక జాతరలు తెలంగాణ వ్యాప్తంగా జోరుగా జరుగుతున్నాయి. జిల్లాల్లోని పట్టణాల్లో జాతరమూడ్ కనిపిస్తుండగా, చాలా బస్తీల్లో అసలు పబ్లికే ఉండడం లేదు. తెలంగాణలో జాతరలకు ఓ ప్రత్యేక వైబ్., ఉత్సాహం ఉంటుంది. మేడారం జాతర సందడి గ్రామాలు, పట్టణాలను ఖాళీ చేస్తుండగా, పబ్లికే కాదు.. నేతలు కూడా ఎన్నికల మూడ్ కు రావడం లేదు. మంత్రులు సన్నాహక సమావేశాలు నిర్వహిస్తున్నా అంత జోష్ కనపడడం లేదు. ఇక ప్రతీ నియోజకవర్గంలో స్థానిక జాతరలు జరుగుతున్నాయి. ఇవన్నీ ఓ ఎత్తయితే.. మూడ్ ను సెట్ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానికంగా అందుబాటులో లేరు. విదేశీపర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి షెడ్యూల్ ప్రకారం ఫిబ్రవరి 1న వచ్చే అవకాశముంది. ఓ వైపు ఎన్నికల సంఘం ప్రయత్నాలు ముమ్మరం చేసినా, నేడో రేపో షెడ్యూల్ వస్తుందని చెబుతున్నా.. పలువురు ఎమ్మెల్యేలు అంత తొందరేముంది.. ఇపుడు ఎన్నికలకు వెళ్ళకుంటే ఏమవుతుంది అని వ్యాఖ్యానిస్తున్నారు. స్థానిక ఎన్నికలు అధికారపార్టీ చేతుల్లోనే ఉంటాయి. పార్టీ గుర్తుతో జరిగే ఎన్నికలు తేలిగ్గా తీసుకోవొద్దని, స్వీప్ చేసే వాతావరణం క్రియేట్ చేసి ఎలక్షన్ కు వెళ్ళాలని పలువురు నేతలు అంటున్నారు. - మహా, హైదరాబాద్

### ముందే దూకుడు

సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పర్యటనకు ముందే నిర్మల్, మహబూబ్ నగర్, ఖమ్మం సభల్లో పాల్గొని క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేశారు. అయితే నిర్మల్ ఆదిలాబాద్ జిల్లాల్లో నాగోబా జాతర, గిరిజన జాతరలు, మరోవైపు మేడారం జాతర, మినీ మేడారం జాతరలు ఎక్కడ చూసినా సందడి కనిపిస్తుంది. రిజర్వేషన్లు ఖరారు కావడంతో ఆశావహులు టికెట్ల కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రులు జిల్లాల్లో పర్యటిస్తుండగా, బీఆర్ఎస్ పార్టీ మునిసిపాలిటీల వారీగా పార్టీ ఇన్ ఛార్జిలను ప్రకటించింది. బిజెపి భారీ సభలకు సన్నాహాలు చేస్తోంది. పలు సభలకు బిజెపి జాతీయ అధ్యక్షుడు నబిన్ కూడా హాజరయ్యే అవకాశాలున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ కూడా త్వరలో రానుంది. ఈ క్రమంలో ముందు అనుకున్నట్లే ఫిబ్రవరి 15 లోగా ఎన్నికలు పూర్తిచేస్తారా? లేక ఏప్రిల్ కు వాయిదా వేస్తారా? సీఎం రేవంత్ రెడ్డి విదేశీపర్యటన నుండి వచ్చాక ఫీడ్ బ్యాక్ తీసుకుని నిర్ణయం తీసుకుంటారా? అన్నదానిపై రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. ఒక్కసారి షెడ్యూల్ రిలీజైతే.. ఇక ఆగేదేమీ ఉండదు. అందుకే షెడ్యూల్ పై మరింత స్పష్టత కోసం సర్వేలు జరుగుతున్నట్లు తెలుస్తోంది.



# 2026 పద్మాలు వీరే..

## 131 మందికి పద్మ పురస్కారాలు

- తెలంగాణ నుండి 7 గురికి పద్మాలు
- సినీ నటులు మురళీమోహన్, రాజేంద్రప్రసాద్ లకు 'పద్మ శ్రీ'
- తెలంగాణకు చెందిన విజయ్ ఆనంద్ రెడ్డి, దీపికా రెడ్డి
- మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామారెడ్డి మామిడిలకు గౌరవం
- క్రీడాకారులు రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ

**ఢిల్లీ, మహా :** ప్రముఖ సినీ నటులు, నటకిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, సీనియర్ నటుడు, మాజీ ఎంపీ మాగంటి మురళీ మోహన్‌లకు ప్రతిష్ఠాత్మక పద్మ శ్రీ పురస్కారం లభించింది. కళారంగంలో వారు అందించిన విశిష్ట సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం వారిని ఈ అత్యున్నత పౌర పురస్కారంతో గౌరవించింది. 2026 సంవత్సరానికి గాను గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ పద్మ పురస్కారాల జాబితాను విడుదల చేసింది. ఈ ఏడాది మొత్తం 131 మందిని పద్మ అవార్డులు వరించాయి. ఇందులో 5 పద్మ విభూషణ్, 13 పద్మ భూషణ్, 113 పద్మశ్రీ పురస్కారాలు ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి పలువురు ప్రముఖులు ఈ జాబితాలో చోటు దక్కించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ నుంచి రాజేంద్ర ప్రసాద్, మురళీ మోహన్‌లతో పాటు, మరణానంతరం గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం, విద్య) లకు పద్మశ్రీ లభించింది. తెలంగాణ నుంచి చంద్రమౌళి గడ్డమనుగు (సైన్స్ అండ్ ఇంజనీరింగ్), దీపికా రెడ్డి (కళలు), గూడూరు వెంకట్ రావు (వైద్యం) సహా పలువురు ఈ గౌరవాన్ని అందుకున్నారు.



కూచిపూడి నృత్యకారిణి దీపికారెడ్డి



డాక్టర్ పి. విజయ్ ఆనంద్ రెడ్డి

మిగతా 2లో

## నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు సజీవ దహనం

- కొనసాగుతున్న సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు సహాయం
- షాపు యజమానిపై కేసు నమోదు
- ఎలాంటి అనుమతులు లేవన్న ఫైర్ డీజీ విక్రం సింగ్ మాన్



02




# నాంపల్లి అగ్నిప్రమాదంలో ఐదుగురు సజీవ దహనం

- కొనసాగుతున్న సహాయక చర్యలు
- మృతుల కుటుంబాలకు సహాయం
- షాపు యజమానిపై కేసు నమోదు
- ఎలాంటి అనుమతులు లేవన్న ఫైర్ డీజీ విక్రం సింగ్ మాన్



**హైదరాబాద్, మహా :** హైదరాబాద్ లోని నాంపల్లిలో శనివారం సంభవించిన భారీ అగ్నిప్రమాదం పెను విషాదాన్ని మిగిల్చింది. మంటల్లో చిక్కుకుని కాలిపోయి ముగ్గురు చనిపోగా, ఆ చిన్నారుల్ని రక్షించేందుకు వెళ్లిన ఇద్దరు కూడా ప్రాణాలు కోల్పోయారు. అబిడ్స్ నుండి నాంపల్లి స్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న 'బచాస్ ఫర్నిచర్ క్యాస్టిల్' షోరూమ్‌లో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ దుర్ఘటనలో ఇద్దరు చిన్నారులు, ఒక మహిళతో సహా మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. ప్లాస్టిక్, కెమికల్స్ దహనమవ్వడంతో వెలువడిన దట్టమైన విషపూరిత పొగ కారణంగా ఊపిరి ఆడక వారు అక్కడికక్కడే కన్నుమూశారు. నాలుగు అంతస్తుల భవనంలోని మొదటి సెల్లార్‌లో షోరూమ్ కార్మికుల కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. శనివారం (జనవరి 24న) మధ్యాహ్నం 12:40 గంటల సమయంలో గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. లోపల ఉన్న ఫైబర్, లెదర్, పాలిష్ కెమికల్స్ కారణంగా మంటలు నిమిషాల వ్యవధిలో బిల్డింగ్ మొత్తానికి వ్యాపించాయి. ఈ సమయంలో సెల్లార్‌లో ఉన్న వాచ్‌మెన్ బేబీ (43), కార్మికుడు యాదయ్య కుమారులు అఖిల్ (12), ప్రణీత్ (9) మంటల మధ్య చిక్కుకుపోయారు.

**తీవ్రంగా శ్రమించి మంటలు ఆర్పివేసిన సిబ్బంది..**

ఈ భారీ ప్రమాదంలో ఐదుగురు ప్రాణాలు కోల్పోవడంతో పాటు కోట్ల రూపాయల విలువైన ఫర్నీచర్, ముడి సరుకులు అగ్నికి ఆహుతయ్యాయి. ఫర్నీచర్ దుకాణం కావడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. మరోవైపు బిల్డింగ్ ఇరుకైన వీధిలో ఉండటంతో భారీ క్రేన్లు, ఫైర్ ఇంజన్లు లోపలికి వెళ్లేందుకు వీలు లేకపోవడంతో సహాయక చర్యలకు ఆటంకం తలెత్తింది. ఫైర్ సిబ్బంది పైపులను సుదూరం నుంచి లాగి మంటలను ఆర్పివేసేందుకు గంటలపాటు తీవ్రంగా శ్రమించారు. ఆదివారం రెండో రోజు సైతం సెల్లార్ నుంచి రంధ్రం పెట్టి లోపలికి వెళ్లి అక్కడ చిక్కుకున్న వారిని రక్షించేందుకు డీఆర్ఎఫ్ బృందాలు, ఎస్డీఆర్ఎఫ్ టీమ్స్ ప్రయత్నిస్తున్నాయి. పోలీసులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు నాంపల్లిలో అగ్నిప్రమాదం సంభవించిన స్థలానికి వెళ్లి సహాయక చర్యలను పర్యవేక్షించారు. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. జన సంచారం, జనాలు ఎక్కువగా ఉండే భవనాల్లో సరైన అగ్నిమాపక భద్రతా చర్యలు లేకపోవడం, కేవలం ఒకే ఎంట్రీ ఎగ్జిట్ పాయింట్ ఉండటం ఈ ప్రాణనష్టానికి ప్రధాన కారణాలుగా అధికారులు పేర్కొన్నారు. వెలికితీసిన మృతదేహాలను పోలీసులు పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

**షాపు యజమానిపై క్రిమినల్ కేసులు నమోదు: మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు**

ఫైర్ సేఫ్టీ సహా ఇతర నిబంధనలు పాటించని ఫర్నీచర్ షాపు యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని పోలీసులను జిల్లా ఇఁచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. అగ్నిప్రమాదంలో చిక్కుకున్న ఇద్దరు చిన్నారులు, ఓ మహిళ, వారిని కాపాడేందుకు లోపలికి వెళ్లిన ఇద్దరు.. మొత్తం 5 మంది ప్రాణాలు కోల్పోయారు.

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

ఈ దుర్ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని మంత్రి పొన్నం వెల్లడించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఇంతటి ఘోర ప్రమాదానికి కారణమైన షాపు యజమానిపై కచ్చితంగా క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన పోలీస్ అధికారులను ఆదేశించారు. నిబంధనల ఉల్లంఘన విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించవద్దని ఆయన స్పష్టం చేశారు.

**హైడ్రా, జీహెచ్‌ఎంసీ సమన్వయంతో పనిచేయాలి**

భవిష్యత్తులో ఇలాంటి విషాదకర ఘటనలు పునరావృతం కాకుండా ఉండటానికి జీహెచ్‌ఎంసీ, పోలీస్, రెవెన్యూ, హైడ్రా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. హైదరాబాద్ నగరంలోని వాణిజ్య భవనాల్లో తనిఖీలు నిర్వహించి, భద్రతా ప్రమాణాలను పటిష్టం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించని భవనాలు ఉంటే, ప్రజలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ కోరారు.

**హైదరాబాద్‌లో అగ్నిప్రమాదాలు..**

గతంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. హైదరాబాద్ లో మిస్ యూనివర్స్ ఈవెంట్ జరిగిన కొన్నిరోజులకు చార్మినార్ సమీపంలో అగ్నిప్రమాదం సంభవించి కుటుంబంలోని పలువురు సజీవ దహనం అయ్యారు. పటాన్ చెరులోని పారిశ్రామికవాడలో సిగాచీ ఇండస్ట్రీస్ లో బాయిలర్ పేలిన ప్రమాదంలో 48 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనలు సంభవించాయి. ఏదో చోట అగ్నిప్రమాదాలు, ఆ సమయంలో ప్రభుత్వం, అధికారులు హడావుడి చేస్తున్నారు కానీ, నిబంధనలు పాటించని వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నాంపల్లి అగ్నిప్రమాదం ఘటన తరువాత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఫైర్ సేఫ్టీ నిబంధనలు, భవన నిర్మాణ అనుమతులు లేని, నగరంలోని పాత భవనాలను కూల్చివేసి ప్రమాదాలను నివారించాలన్న డిమాండ్లు పెరుగుతున్నాయి.

**ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదు: ఫైర్ డీజీ విక్రమ్.....**

నాంపల్లిలో జరిగిన అగ్ని ప్రమాదంపై ఫైర్ డీజీ విక్రమ్ సింగ్ మాన్ స్పందించారు. నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్‌లో ఫర్నీచర్, కెమికల్స్ పెట్టడం ప్రమాద తీవ్రతను పెంచిందని ఆయన తెలిపారు. ఫైర్ డిపార్ట్‌మెంట్ నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని, షార్ట్ సర్క్యూట్ లేదా సిగరెట్ ద్వారా ప్రమాదం జరిగి ఉండవచ్చని ఆయన పేర్కొన్నారు. షాపు యజమాని సతీష్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని విక్రమ్ సింగ్ మాన్ తెలిపారు.

## కాపాడేందుకు వెళ్లి ఇద్దరు సజీవదహనం..

చిన్నారుల ఆర్తనాదాలు విన్న షోరూమ్ ఉద్యోగి మహ్మద్ ఇంతియాజ్ (27), ఆటో డ్రైవర్ హబీబ్ (40) ఏమాత్రం ఆలోచించకుండా వారిని రక్షించేందుకు సెల్లార్‌లోకి కెళ్లారు. కానీ, లోపల ఆక్సిజన్ అందకపోవడం, దట్టమైన పొగ అలుముకోవడంతో వారు కూడా బయటకు రాలేక ప్రాణాలు కోల్పోయారు. అగ్నిమాపక సిబ్బంది 8 ఫైర్ ఇంజిన్లతో దాదాపు 10 గంటల పాటు శ్రమించినప్పటికీ, లోపలికి వెళ్లే మార్గం ఇరుకుగా ఉండటంతో సహాయక చర్యలు చేపట్టడానికి వీలు కాలేదు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గోడలకు డ్రిల్లింగ్ చేసి లోపలికి వెళ్లే ప్రయత్నం చేయగా, ఫైర్ రోబోలను కూడా రంగంలోకి దించారు. హైదరాబాద్ సీపీ సజ్జనార్, మేయర్ విజయలక్ష్మి, కలెక్టర్ హరిచందన స్వయంగా రెస్క్యూ ఆపరేషన్‌ను పర్యవేక్షించారు. ప్రమాదానికి కొద్దిసేపటి ముందే పనుల నిమిత్తం బయటకు వెళ్లిన యాదయ్య, లక్ష్మి దంపతులు.. తిరిగి వచ్చేసరికి తమ పిల్లలు విగతజీవులుగా పడి ఉండటంతో వారి రోదనలు చూపరులను సైతం కంటతడి పెట్టించాయి.

# 2026 పద్మాలు వీరే..

(మొదటిపేజీ తరువాయి)

కళలు, సామాజిక సేవ, సైన్స్, వాణిజ్యం, వైద్యం, విద్య వంటి వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారికి ఏటా ఈ పురస్కారాలను అందజేస్తారు. ఈసారి అవార్డు గ్రహీతలలో 19 మంది మహిళలు, 6 మంది విదేశీ/ఎన్ఆర్ఐలు ఉండగా, 16 మందికి మరణానంతరం ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారాలను మార్చి లేదా ఏప్రిల్ నెలలో రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో భారత రాష్ట్రపతి ప్రదానం చేస్తారు.

**పద్మ శ్రీ పురస్కారాలకు ఎంపికైంది వీరే..**

1. ఎ.ఇ. ముత్తునాయగం సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కేరళ
2. అనిల్ కుమార్ రస్తోగి కళలు ఉత్తర ప్రదేశ్
3. అంకే గౌడ ఎం. సామాజిక సేవ కర్ణాటక
4. ఆర్మిడా ఫెర్నాండెజ్ వైద్యం మహారాష్ట్ర
5. అరవింద్ వైద్య కళలు గుజరాత్
6. అశోక్ ఖాడే వాణిజ్యం, పరిశ్రమలు మహారాష్ట్ర
7. అశోక్ కుమార్ సింగ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఉత్తర ప్రదేశ్
8. అశోక్ కుమార్ హల్దార్ సాహిత్యం, విద్య పశ్చిమ బెంగాల్
9. బల్దేవ్ సింగ్ క్రీడలు పంజాబ్
10. భగవాన్‌దాస్ రైక్వార్ క్రీడలు మధ్యప్రదేశ్
11. భరత్ సింగ్ భారతి కళలు బీహార్
12. భిక్ల్యా లడక్యా ధిందా కళలు మహారాష్ట్ర
13. బిశ్వ బంధు (మరణానంతరం) కళలు బీహార్
14. బ్రిజ్ లాల్ భట్ సామాజిక సేవ జమ్మూ మరియు కాశ్మీర్
15. బుద్ధ రష్మి మణి ఇతరాలు (పురావస్తు శాస్త్రం) ఉత్తర ప్రదేశ్
16. డాక్టర్ బుధ్రి తాటి సామాజిక సేవ ఛత్తీస్‌గఢ్
17. చంద్రమౌళి గద్దమనుగు సైన్స్ అండ్ ఇంజనీరింగ్ తెలంగాణ
18. చరణ్ హెంబ్రామ్ సాహిత్యం, విద్య ఒడిశా
19. చిరంజీ లాల్ యాదవ్ కళలు ఉత్తర ప్రదేశ్
20. దీపికా రెడ్డి కళలు తెలంగాణ
21. ధార్మిక్‌లాల్ చునీలాల్ పాండ్యా కళలు గుజరాత్
22. గద్దె బాబు రాజేంద్ర ప్రసాద్ కళలు ఆంధ్ర ప్రదేశ్
23. గఫ్రుద్దీన్ మేవాతి జోగి కళలు రాజస్థాన్
24. గంభీర్ సింగ్ యోన్‌జోన్ సాహిత్యం, విద్య పశ్చిమ బెంగాల్
25. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (మరణానంతరం) కళలు ఆంధ్ర ప్రదేశ్
26. గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (ద్వయం) కళలు తమిళనాడు
27. గోపాల్ జీ త్రివేది సైన్స్ అండ్ ఇంజనీరింగ్ బీహార్
28. గూడూరు వెంకట్ రావు వైద్యం తెలంగాణ
29. హెచ్.వి. హండే వైద్యం తమిళనాడు
30. హాలీ వార్ సామాజిక సేవ మేఘాలయ
31. హరి మాధబ్ ముఖోపాధ్యాయ (మరణానంతరం) కళలు పశ్చిమ బెంగాల్
32. హరిచరణ్ సైకియా కళలు అస్సాం
33. హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లర్ క్రీడలు పంజాబ్
34. ఇందర్‌జిత్ సింగ్ సిద్ధూ సామాజిక సేవ చండీగఢ్
35. జనార్దన్ బాపురావ్ బోథే సామాజిక సేవ మహారాష్ట్ర
36. జోగేష్ దేవిరి ఇతరాలు (వ్యవసాయం) అస్సాం
37. జుజెర్ వాసి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మహారాష్ట్ర
38. జ్యోతిష్ దేబ్‌నాథ్ కళలు పశ్చిమ బెంగాల్
39. కె. పజనివేల్ క్రీడలు పుదుచ్చేరి
40. కె. రామసామి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ తమిళనాడు
41. కె. విజయ్ కుమార్ సివిల్ సర్వీస్ తమిళనాడు
42. కబీంద్ర పుర్కాయస్థ (మరణానంతరం) పబ్లిక్ అఫైర్స్ అస్సాం
43. కైలాష్ చంద్ర పంత్ సాహిత్యం, విద్య మధ్య ప్రదేశ్
44. కళామండలం విమల మీనన్ కళలు కేరళ
45. కేవల్ కృష్ణన్ థక్రాల్ వైద్యం ఉత్తర ప్రదేశ్
46. ఖేమ్ రాజ్ సుంద్రియాల్ కళలు హర్యానా
47. కొల్లకల్ దేవకి అమ్మ జి సామాజిక సేవ కేరళ
48. కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ తెలంగాణ
49. కుమార్ బోస్ కళలు పశ్చిమ బెంగాల్
50. కుమారసామి తంగరాజ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ తెలంగాణ
51. ప్రొఫెసర్ (డా.) లార్స్‌క్రిస్టియన్ కోచ్ కళలు జర్మనీ
52. లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా సాహిత్యం, విద్య రష్యా
53. మాధవన్ రంగనాథన్ కళలు మహారాష్ట్ర
54. మాగంటి మురళీ మోహన్ కళలు ఆంధ్ర ప్రదేశ్
55. మహేంద్ర కుమార్ మిశ్రా సాహిత్యం, విద్య ఒడిశా
56. మహేంద్ర నాథ్ రాయ్ సాహిత్యం, విద్య పశ్చిమ బెంగాల్
57. మామిడాల జగదీశ్ కుమార్ సాహిత్యం, విద్య ఢిల్లీ
58. మంగళా కపూర్ సాహిత్యం, విద్య ఉత్తర ప్రదేశ్
59. మీర్ హాజీభాయ్ కసంభాయ్ కళలు గుజరాత్
60. మోహన్ నగర్ సామాజిక సేవ మధ్యప్రదేశ్
61. నారాయణ్ వ్యాస్ ఇతరాలు (పురావస్తు శాస్త్రం) మధ్యప్రదేశ్
62. నరేష్ చంద్ర దేవ్ వర్మ సాహిత్యం, విద్య త్రిపుర
63. నీలేష్ వినోద్‌చంద్ర మాండ్లేవాలా సామాజిక సేవ గుజరాత్
64. నురుద్దీన్ అహ్మద్ కళలు అస్సాం
65. ఓతువార్ తిరుత్తణి స్వామినాథన్ కళలు తమిళనాడు
66. డాక్టర్ పద్మ గుర్మెట్ వైద్యం లడఖ్
67. పల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి వైద్యం తెలంగాణ
68. పోఖిలా లెక్తేపి కళలు అస్సాం
69. డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కోరే సాహిత్యం, విద్య కర్ణాటక
70. ప్రతీక్ శర్మ వైద్యం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా
71. ప్రవీణ్ కుమార్ క్రీడలు ఉత్తర ప్రదేశ్
72. ప్రేమ్ లాల్ గౌతమ్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ హిమాచల్ ప్రదేశ్
73. ప్రొసెన్‌జిత్ ఛటర్జీ కళలు పశ్చిమ బెంగాల్
74. డాక్టర్ పుణ్ణియమూర్తి నటేశన్ వైద్యం తమిళనాడు
75. ఆర్. కృష్ణన్ (మరణానంతరం) కళలు తమిళనాడు
76. ఆర్.వి.ఎస్. మణి సివిల్ సర్వీస్ ఢిల్లీ
77. రబిలాల్ తుడు సాహిత్యం, విద్య పశ్చిమ బెంగాల్
78. రఘుపత్ సింగ్ (మరణానంతరం) ఇతరాలు (వ్యవసాయం) ఉత్తర ప్రదేశ్
79. రఘువీర్ తుకారాం ఖేడ్కర్ కళలు మహారాష్ట్ర
80. రాజస్తపతి కాళియప్ప గౌండర్ కళలు తమిళనాడు
81. రాజేంద్ర ప్రసాద్ వైద్యం ఉత్తర ప్రదేశ్
82. రామారెడ్డి మామిడి (మరణానంతరం) ఇతరాలు (పశుసంవర్ధన) తెలంగాణ
83. రామమూర్తి శ్రీధర్ ఇతరాలు (రేడియో ప్రసారాలు) ఢిల్లీ
84. రామచంద్ర గోడ్‌బోలే, సునీత గోడ్‌బోలే (ద్వయం) వైద్యం ఛత్తీస్‌గఢ్
85. రతిలాల్ బోరిసాగర్ సాహిత్యం, విద్య గుజరాత్
86. రోహిత్ శర్మ క్రీడలు మహారాష్ట్ర
87. ఎస్.జి. సుశీలమ్మ సామాజిక సేవ కర్ణాటక
88. సంగ్యుసంగ్ ఎస్. పోంగెనెర్ కళలు నాగాలాండ్
89. సంత్ నిరంజన్ దాస్ ఇతరాలు (ఆధ్యాత్మికత) పంజాబ్
90. శరత్ కుమార్ పాత్ర కళలు ఒడిశా
91. సరోజ్ మండల్ వైద్యం పశ్చిమ బెంగాల్
92. సతీష్ షా (మరణానంతరం) కళలు మహారాష్ట్ర
93. సత్యనారాయణ్ నువాల్ వాణిజ్యం, పరిశ్రమలు మహారాష్ట్ర
94. సవితా పునియా క్రీడలు హర్యానా
95. ప్రొఫెసర్ షఫీ షౌక్ సాహిత్యం, విద్య జమ్మూ మరియు కాశ్మీర్
96. శశి శేఖర్ వెంపటి సాహిత్యం, విద్య కర్ణాటక
97. శ్రీరంగ్ దేవాబా లాడ్ ఇతరాలు (వ్యవసాయం) మహారాష్ట్ర
98. శ్యామ్ సుందర్ వైద్యం ఉత్తర ప్రదేశ్
100. సిమాంచల్ పాత్రో కళలు ఒడిశా
101. శివశంకరి సాహిత్యం, విద్య తమిళనాడు
102. డాక్టర్ సురేష్ హనగవాడి వైద్యం కర్ణాటక
103. స్వామి బ్రహ్మదేవ్ జీ మహారాజ్ సామాజిక సేవ రాజస్థాన్
104. టి.టి. జగన్నాథన్ (మరణానంతరం) వాణిజ్యం, పరిశ్రమలు కర్ణాటక
105. తగా రామ్ భీల్ కళలు రాజస్థాన్
106. తరుణ్ భట్టాచార్య కళలు పశ్చిమ బెంగాల్
107. టెచి గుబిన్ సామాజిక సేవ అరుణాచల్ ప్రదేశ్
108. తిరువారూర్ భక్తవత్సలం కళలు తమిళనాడు
109. తృప్తి ముఖర్జీ కళలు పశ్చిమ బెంగాల్
110. వీళినాథన్ కామకోటి సైన్స్ అండ్ ఇంజనీరింగ్ తమిళనాడు
111. వెంపటి కుటుంబ శాస్త్రి సాహిత్యం, విద్య ఆంధ్ర ప్రదేశ్
112. వ్లాదిమిర్ మెస్త్‌విరిష్విలి (మరణానంతరం) క్రీడలు జార్జియా
113. యుమ్నమ్ జాత్రా సింగ్ (మరణానంతరం) కళలు మణిపూర్

## ఇరాన్‌లో యుద్ధమేఘాలు

**బంకర్ లో దాక్కున్న ఖమేనీ**

**మహా:** ఇరాన్ ను యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. అమెరికా సైనిక బలగాలు ఇరాన్ వైపు కదులుతున్నట్లు వార్తలు వెలువడుతున్న నేపథ్యంలో ఇరాన్ ఉన్నతాధికారులు అప్రమత్తమయ్యారు. అమెరికా దాడి చేసే అవకాశం ఉండడంతో తమ సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీని కాపాడుకోవడానికి చర్యలు చేపట్టారు. ఖమేనీని గుర్తుతెలియని ప్రాంతంలో ఉన్న బంకర్ లోకి తరలించినట్లు సమాచారం. టెహ్రాన్ లోనే ఈ బంకర్ ఉన్నప్పటికీ కొంతమంది ఉన్నతాధికారులకు తప్ప అది ఎక్కడుందనే విషయం ఎవరికీ తెలియదని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అయితే, ఖమేనీని ఉంచిన బంకర్ నుంచే టెహ్రాన్ లోని వివిధ ప్రాంతాలకు వెళ్లేలా పలు సొరంగాలకు అనుసంధానించినట్లు తెలుస్తోంది. సుప్రీం లీడర్ గా తన ఆఫీసు విధులు నిర్వర్తించేందుకు వీలుగా తన చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి బాధ్యతలు అప్పగించారని ఇరాన్ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి. ఈ వార్తలను ఇరాన్ ప్రభుత్వ వర్గాలు అధికారికంగా ధృవీకరించలేదు.

## కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకుతిన్నారు

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఫైర్**

**కొత్తగూడెం, మహా:** మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు రాష్ట్రాన్ని దోచుకున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఆదివారం కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన భాజపా కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. "దోచుకున్నది పంచుకోవడంలో ఏర్పడిన విభేదాల కారణంగానే కేసీఆర్ కుటుంబం విచ్ఛిన్నమైంది. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు రెండూ దూప్ ఫైట్లు నిర్వహించుకుంటున్నాయి. సింగరేణి సంస్థను గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటోంది. డబ్బు కోసం పార్టీలు మారుస్తూ రాజ్యాంగానికి తూట్లు పట్టిస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మున్సిపాలిటీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని" అన్నారు.

## సృజన్ రెడ్డి హరీష్ రావు సృష్టే

- మేఘా కృష్ణారెడ్డికి రూ.25 వేల కోట్ల కాంట్రాక్టు ఇప్పించేందుకే ప్రయత్నం
- జాగృతిలో చేరండి మంచి పోస్ట్ ఇస్తా
- మహేశ్ గౌడ్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు
- నేను కాంగ్రెస్ లో చేరతాననడం హాస్యాస్పదం



**హైదరాబాద్, మహా :** ఓడిపోయే పార్టీ కాంగ్రెస్, అందులో నేను చేరతాననడం హాస్యాస్పదమని జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. ఇదే సమయంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌కు కవిత ఓపన్ ఆఫర్ ఇచ్చారు. మహేశ్ గౌడ్‌ను జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని, జాగృతిలో చేరితే ఆయనకు మంచి పోస్ట్ ఇస్తానని అన్నారు. తనను కాంగ్రెస్‌లో చేర్చుకోమని టీపీసీసీ అధ్యక్షుడు అంటున్నారనిష అసలు నేనెందుకు కాంగ్రెస్ లో చేరుతానని అన్నారు. ఆదివారం జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కవిత కాంగ్రెస్ పార్టీపై, టీపీసీసీ చీఫ్ పై ప్రశ్నల వర్షం కురిపించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. తాను కాంగ్రెస్‌లో చేరతానని మహేశ్ కుమార్ గౌడ్‌కు కల వచ్చిందా..? అని ఎద్దేవా చేశారు. ఆయన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు.

**గుంట నక్కను గుడ్డిగా ఫాలో అయ్యారు**

మేఘా కృష్ణారెడ్డికి రూ.25 వేల కోట్ల నైనీ టెండర్ల కాంట్రాక్ట్ ఇచ్చే ప్రయత్నం జరుగుతున్నదని.. మేఘా అనే తిమింగలాన్ని రక్షించేందుకు బీఆర్ఎస్ చిన్న చేప చుట్టూ సింగరేణి టెండర్ల వ్యవహారాన్ని తిప్పుతున్నదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్‌రావు టార్గెట్‌గా కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డికి కాంట్రాక్టులు ఇప్పించింది హరీష్ రావే అని అన్నారు. సృజన్ రెడ్డి పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావే కారణమని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా..?. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమేనని అన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుంది..?. సీనియర్ అయిన హరీశ్‌రావుకు ఈవిషయం తెలియదా? అని నిలదీశారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని హరీష్‌రావు అంటున్నారంటే కేసీఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా..?' అని కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. 'హరీశ్‌రావు లేఖ రాయగానే కిషన్‌రెడ్డి మీటింగ్ పెడుతున్నారు. హరీశ్‌రావు బాధ అంతా ఆయన కమీషన్ల కోసమే. ఆయనకు చెందిన కంపెనీకి సింగరేణి టెండర్ ఎలా వచ్చిందని అడిగారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న బొగ్గు గనులను తెలంగాణకు కేటాయించటానికి కిషన్‌రెడ్డి చొరవ తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ కాంట్రాక్టర్ల పక్షాన మాట్లాడటం బాధాకరమన్నారు. జీతాలు ఇవ్వటానికి కూడా సింగరేణి వద్ద నిధులు లేవని, జాగృతి రెండేళ్లుగా సింగరేణి టెండర్‌లపై మాట్లాడుతుంటే భట్టి విక్రమార్క కనీసం స్పందించలేదని మండిపడ్డారు. సింగరేణికి చెందిన 25టెండర్లలో ఎక్కువ బీఆర్ఎస్ నేతలకు చెందిన కంపెనీలకే దక్కాయన్నారు., ఓబీ వర్క్స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తీసుకురావడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు అని అన్నారు. సింగరేణి కార్మికుల కోసం జాగృతి పోరాటం చేస్తుందని కవిత స్పష్టం చేశారు.






## సోమశిల సౌందర్యం.. పర్యాటకానికి మణిహారం

**మంత్రి జూపల్లి కృష్ణారావు**

సోమశిల నుంచి ఎకో పార్కు వరకు బోటులో మంత్రి విహారం

(మొదటిపేజీ తరువాయి)



ఇక్కడి వ్యూ పాయింట్ వద్ద ప్రకృతి దృశ్యాలు పర్యాటకులను కట్టిపడేస్తాయని, ముఖ్యంగా ఎకో పార్కు పరిసరాల్లోకి అప్పుడప్పుడు పులులు వంటి వన్యప్రాణులు రావడం ఇక్కడి పర్యాటకానికి మరింత ఆకర్షణను తెస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర గ్రామీణ ప్రాంత ప్రజలతో పాటు, దేశ విదేశీ పర్యాటకులను పెద్ద ఎత్తున ఆకర్షించేలా సోమశిలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. సోమశిల ప్రాంతం కేవలం విహారకేంద్రంగానే కాకుండా 15 శివాలయాల సముదాయంతో ఆధ్యాత్మిక క్షేత్రంగానూ అలరారుతోందని ఆయన గుర్తు చేశారు. పర్యాటకుల సౌకర్యార్థం తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ సోమశిల నుండి శ్రీశైలం వరకు ఐదు గంటల పాటు సాగే ప్రత్యేక బోటింగ్ సేవలను అందిస్తోందని, ఈ ప్రయాణంలో నదీ తీర అందాలను చూస్తూ సాగే ప్రయాణం మధురానుభూతిని కలిగిస్తుందని చెప్పారు.

# నీటి గుంతలో పడి.. ముగ్గురు చిన్నారులు మృత్యువాత



(మొదటిపేజీ తరువాయి)

నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలం ముచ్చర్లపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి రజిని దంపతులు హైదరాబాద్లోని తుర్కయంజాల్ ప్రాంతంలో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా శ్రీకాంత్ రెడ్డి తల్లికి ఆరోగ్యం బాగా లేకపోవడంతో , అదే సమయంలో ఊరుకొండ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలను కూడా తిలకించవచ్చన్న ఉద్దేశంతో రెండు రోజుల సెలవు ఉండడంతో తన ఇద్దరు పిల్లలు స్నేహ (13) శ్రీమన్య(11) పాటు తన అక్క చంద్రకళ, మేనకోడలు సిరి(12)ను కూడా వెంటబెట్టుకొచ్చాడు. ఈరోజు ఉదయం సరదాగా వ్యవసాయ పొలానికి చూడ్డానికి వెళ్లిన శ్రీకాంత్ రెడ్డి తన ఇద్దరు పిల్లలతో పాటు మేనకోడలు సిరి ని కూడా వ్యవసాయ పొలానికి తీసుకువెళ్లాడు. తన పొలంలోని నీటి గుంతలో ఈత కొట్టడానికి పిల్లలు ముచ్చటపడుతుండగా గుంత లోతును అంచనా వేయని శ్రీకాంత్ రెడ్డి దిగమని చెప్పడంతో పిల్లలు నీటి గుంతలో దూకి మునిగిపోతూ ఆర్తనాదాలు చేయడంతో ఒడ్డున ఉన్న శ్రీకాంత్ ఈత రాకపోవడంతో ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో చుట్టుపక్కల వాళ్ళని పిలుచుకు రావడానికి వెళ్లి తిరిగి వచ్చే లోపు ముగ్గురు పిల్లలు కూడా తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయారు. చుట్టుపక్కల వారు వచ్చి తాడు సాయంతో పిల్లల్ని బయటకు తీసి చూడగా నిర్జీవంగా పడి ఉన్న పిల్లలను చూసి బోరున విలపిస్తున్నాడు. తనకళ్ళ ముందే ముగ్గురు పిల్లలు విగతగా జీవులుగా మారడంతో అతన్ని ఆపడం ఎవరు తరం కావడం లేదు.. తల్లిదండ్రుల రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోస్టుమార్టం నిమిత్తం చిన్నారుల మృతదేహాలను కల్వకుర్తి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ తెలిపారు...





## త్వరలోనే మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్

### జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం

**ఢిల్లీ, మహా :** భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. సోమవారం)జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని, న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం అనే ఆదర్శాలు భారత రాజ్యాంగంలో పొందుపరిచి ఉన్నాయని అన్నారు. రాజ్యాంగ నిబంధనల ద్వారా పటిష్టమైన జాతీయ స్ఫూర్తిని, దేశ సమైక్యతను రాజ్యాంగ నిర్మాతలు పాదుకొలిపారని చెప్పారు. బలమైన స్వాతంత్రోద్యమంతో 1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్రం వచ్చిందని, స్వతంత్ర దేశ పౌరులుగా మన భవిష్యత్తును మనమే నిర్దేశించుకునే హక్కు పొందామని, 1950 జనవరి 26 నుంచి మన గణతంత్ర దేశాన్ని రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన దిశగా ముందుకు తీసుకువెళ్తున్నామని అన్నారు.

#### నారీశక్తి కీలకం

నారీశక్తి ప్రాధాన్యతను ద్రౌపది ముర్ము ప్రముఖంగా ప్రస్తావిస్తూ.. వికసిత్ భారత్ నిర్మాణంలో నారీశక్తి కీలకమని అన్నారు. సంప్రదాయ స్టీరియోటైప్‌ను బ్రేక్ చేస్తూ మహిళలు ముందుకు దూసుకెళ్తున్నారని, దేశాభివృద్ధిలో చురుకుగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. వ్యవసాయ రంగం నుంచి అంతరిక్షం వరకూ, స్వయం ఉపాధి నుంచి సాయుధ బలగాల వరకూ మహిళలు ప్రతిరంగంలోనూ తమదైన బలమైన ముద్రను చాటుతున్నారని అన్నారు. గత ఏడాది నవంబర్‌లో ఐసీసీ మహిళా క్రికెట్ వరల్డ్ కప్‌ను, బ్లైండ్ ఉమన్ టీ20 వరల్డ్ కప్‌ను మన ఆడకూతుళ్లు సొంతం చేసుకున్నారని అన్నారు. గత ఏడాది చెస్ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్ కూడా ఇద్దరు భారతీయ మహిళల మధ్యే జరిగిందని గుర్తు చేశారు.

## హెచ్-1బీ వీసాదారులకు షాక్

- 2027కు చేరిన ఇంటర్వ్యూ తేదీలు
- భారత్‌లో వీసా స్టాంపింగ్ కోసం వచ్చి చిక్కుకుపోయిన నిపుణులు
- సోషల్ మీడియా పరిశీలన నిబంధనతో ప్రక్రియలో తీవ్ర జాప్యం
- ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదంలో వేలాది మంది భారతీయ టెక్కీలు
- కుటుంబాలకు దూరమై ఆర్థిక, మానసిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధితులు

**మహా :** అమెరికాలో పనిచేస్తున్న భారతీయ హెచ్ 1 బి వీసాదారులకు ఊహించని షాక్ తగిలింది. వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన వేలాది మంది నిపుణులు ఇక్కడే చిక్కుకుపోయారు. వారి వీసా ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్లు ఏకంగా 2027 సంవత్సరానికి వాయిదా పడటంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా కొద్ది రోజుల్లో ముగిసే ఈ ప్రక్రియ, ఇప్పుడు ఏడాదికి పైగా ఆలస్యం కావడంతో వారి ఉద్యోగాలు, కుటుంబ భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. 2025 డిసెంబర్ మధ్య నుంచి యూఎస్ కాన్సులేట్లు కొత్త భద్రతా నిబంధనలను అమలు చేయడమే ఈ జాప్యానికి ప్రధాన కారణంగా తెలుస్తోంది. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులు నిర్ణయించారు. దీనివల్ల ఒక్కో దరఖాస్తుకు అదనంగా 2030 నిమిషాల సమయం పడుతుండటంతో, రోజువారీగా నిర్వహించే ఇంటర్వ్యూల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2026 జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఇంటర్వ్యూలకు హాజరుకావాల్సిన వారికి కూడా తాజాగా 2027 ఏప్రిల్, మే నెలలకు తేదీలను మారుస్తున్నట్లు ఈమెయిల్స్ వస్తున్నాయి. దీంతో వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన ఉద్యోగులు అమెరికాలోని తమ కుటుంబాలకు, పిల్లలకు దూరమయ్యారు. అక్కడ ఇళ్ల అద్దెలు, ఇతర బిల్లులు చెల్లిస్తూనే ఇక్కడ చిక్కుకుపోవడంతో తీవ్ర ఆర్థిక, మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఈ సంక్షోభం దృష్ట్యా, అమెరికాలో ఉన్న హెచ్ 1బి ఉద్యోగులు అత్యవసరం అయితే తప్ప వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు ప్రయాణించవద్దని ఇమ్మిగ్రేషన్ న్యాయవాదులు సూచిస్తున్నారు. ప్రస్తుతానికి 2027 వరకు కొత్తగా సాధారణ ఇంటర్వ్యూ స్లాట్లు అందుబాటులో లేకపోవడంతో, వేలాది మంది భారతీయ నిపుణుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

## పలువురు డీఎస్పీల బదిలీలు

### ఉత్తర్వులు జారీ చేసిన డీజీపీ

**హైదరాబాద్, మహా :** తెలంగాణలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న ఏసీపీ, డీఎస్పీలను బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ సీసీఎస్‌లో ఏసీపీగా పనిచేస్తున్న ఎల్.ఆదినారాయణను కొత్తగూడెంకు డీఎస్పీగా బదిలీ చేశారు. ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న అబ్దుల్ రహ్మాన్‌ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ సీటీసీలో ఏసీపీగా పనిచేస్తున్న డీవీ. ప్రదీఫ్ కుమార్‌రెడ్డిని ఆదిబట్ల ఏసీపీగా బదిలీ చేశారు. సీఐడీ విభాగంలో డీఎస్పీగా పనిచేస్తున్న ఎం.ఆదిమూర్తిని మియాపూర్ ట్రాఫిక్ ఏసీపీగా , మల్కాజిగిరిలో ఏసీపీగా పనిచేస్తున్న ఎస్.చక్రపాణిని జవహర్‌నగర్ ఏసీపీగా, నగరంలో ఎస్బీ ఏసీపీగా పనిచేస్తున్న మోహన్ కుమార్‌ను మేడిపల్లి ఏసీపీగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట టాస్క్‌ఫోర్స్‌లో ఏసీపీగా ఉన్న బి. రవీందర్‌ను భువనగిరి డీఎస్పీగా, యాంటి నార్కోటిక్ బ్యూరోలో డీఎస్పీగా ఉన్న సీహెచ్ శ్రీదర్‌ను మహంకాళి ఏసీపీగా, టీజీపీఏలో డీఎస్పీగా పనిచేస్తున్న సారంగాపాణిని ఎల్లెందు డీఎస్పీగా ఇక్కడ డీఎస్పీగా పనిచేస్తున్న ఎన్. చంద్రబానును హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో కాలేజీ విద్యార్థుల డ్రగ్స్ కలకలం.. ఐదుగురి అరెస్ట్

**హైదరాబాద్, మహా:** హైదరాబాద్‌లోని పంజాగుట్టలో పోలీసులు డ్రగ్స్ కేసులో ఐదుగురు కాలేజీ విద్యార్థులను అరెస్టు చేశారు. నాగార్జున సర్కిల్ వద్ద వీరిని 10 గ్రాముల ఎండీఎంఏతో రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఒకే కాలేజీకి చెందిన వీరు డ్రగ్స్ తీసుకుంటున్నారన్న సమాచారంతో పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఈ డ్రగ్స్ నెట్‌వర్క్‌పై పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. తెలంగాణ పోలీస్ శాఖ డ్రగ్ కల్చర్‌పై కఠిన చర్యలు తీసుకుంటామని, నిందితులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించింది.



## యూట్యూబ్ చూసి భార్యతో వలపు వల

### బెడ్‌రూంలో సీక్రెట్ కెమెరాలు పెట్టి రికార్డ్

**కరీంనగర్, మహా :** 'కరీంనగర్ కపుల్' బూతు బాగోతం సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కేందుకు అడ్డదారులు తొక్కిన దంపతులు హనీ ట్రాప్‌తో పలువుర్ని మోసం చేశారు. వ్యాపారంలో నష్టపోయామనే సాకుతో అమాయకులను వల వేసి లక్షలాది రూపాయలు వసూలు చేశారు. ఈ కేసులో భార్యాభర్తలను కరీంనగర్ రూరల్ పోలీసులు శనివారం తిరిగి జైలుకు తరలించారు. కాగా, రెండు రోజుల పోలీస్ కస్టడీలో నిందితులు వెల్లడించిన నిజాలు విస్తుగొలుపుతున్నాయి. పోలీసుల కథనం ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన నిందితుడు గతంలో మార్బుల్, ఇంటీరియర్ డెకరేషన్ వ్యాపారం చేసేవాడు. అయితే ఆ వ్యాపారంలో భారీగా నష్టాలు రావడంతో అప్పుల ఊబిలో కూరుకుపోయాడు. ఈ కష్టాల నుంచి సులభంగా బయటపడేందుకు 'ఈజీ మనీ' మార్గాలను యూట్యూబ్‌లో వెతికాడు. 'హనీ ట్రాప్' ద్వారా ప్రముఖులను బ్లాక్ మెయిల్ చేయవచ్చని తెలుసుకున్న అతను, ఆ విషయాన్ని తన భార్యకు వివరించాడు. భర్త చెప్పిన నేరపూరిత ఆలోచనకు ఆమె కూడా సహకరించడంతో ఈ వలపు వల వ్యవహారం మొదలైంది. ముందుగా సోషల్ మీడియా ద్వారా సంపన్న వ్యాపారులు, యువకులను ఆకర్షించేలా భార్య ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసేవారు. అలా పరిచయమైన వారిని తమ అపార్ట్‌మెంట్‌కు ఆహ్వానించేవారు. అయితే.. ముందస్తు ప్లాన్ ప్రకారం భర్తే స్వయంగా తన బెడ్‌రూమ్‌లో రహస్యంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాడు. బాధితులతో భార్య సన్నిహితంగా ఉన్న సమయాలను రికార్డ్ చేసేవాడు. సుమారు 50 మందికి పైగా వీరి వలలో చిక్కినట్లు సమాచారం. నిందితులు ఎంతలా తెగించారంటే తాము నివసిస్తున్న రూ.45 లక్షల ఫ్లాట్ వాయిదాలను కూడా బాధితుల ద్వారానే కట్టించుకున్నారు. మరికొంత మంది నుంచి నగదు, ఏసీలు, ల్యాప్‌టాప్‌లు వసూలు చేశారు. డబ్బు ఇవ్వడానికి నిరాకరించిన వారికి తమ వద్ద ఉన్న వీడియోలను చూపించి భయపెట్టేవారు. పోలీసులకు ఫిర్యాదు చేస్తామని లేదా సోషల్ మీడియాలో పెడతామని బెదిరించేవారు. పరువు పోతుందనే భయంతో చాలామంది బాధితులు రూ. వేల నుంచి లక్షల వరకు నిందితులకు చెల్లించారు. కస్టడీ విచారణలో పోలీసులు నిందితుల నుంచి సీసీ కెమెరాలు, రూ. లక్ష నగదు, కంప్యూటర్ హార్డ్ డిస్క్‌లు, ఏసీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో ఇంకా ఎవరెవరు బాధితులు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది.

## రాష్ట్ర పతి అవార్డుకు జైళ్ల శాఖకు చెందిన ఇద్దరు అధికారులు ఎంపిక





**కుషాయిగూడ, మహా:** తెలంగాణ జైల్ల శాఖలో ఇద్దరు అధికారులకు రాష్ట్రపతి అవార్డులకు ఎంపికయ్యారు వరంగల్ సెంటర్ జైలుకు చెందిన డిప్యూటీ జైలర్ సుధాకర్ రెడ్డి చర్లపల్లి ఖైదీల వ్యవసాయ క్షేత్రం అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ అశోక్ లు ఎంపికయ్యారు గత ముప్పై సంవత్సరాల క్రితం జైల్ల శాఖలో వాటర్ నుంచి అసిస్టెంట్ డిప్యూటీ జైలర్ దాకా పదోన్నతి పొందారు. ముప్పై ఏళ్లుగా జైల శాఖలో సేవలు అందించారు. ఖైదీల సదుపావర్ధనలో వీరు కనబరిచిన ప్రతిభ ఎలాంటి ఆరోపణలు. లేకపోవడం విధి నిర్వహణలో క్రమశిక్షణ ప్రదర్శించడం జైల్ల శాఖ ఉన్నత అధికారుల మన్నలలు పొందడం తెలంగాణ జైల్ల శాఖ ఉన్నత అధికారులు. ఇద్దరి అధికారులను ఎంపిక చేసి ఈ ప్రతి పదనను కేంద్రంకు పంపించారు 2026 జనవరి. 26న రిపబ్లిక్ డే సందర్భంగా. ఇద్దరి అది కారులను ఎంపికయ్యారు ఎంపిక కావడంతో ఆనందాలకు అంతు లేకుండా పోయింది గత ముప్పై ఎంళ్లుగా జైల శాఖలో ఎంతో కష్టపడి ఒడి దోడుకులు ఎదురుకొని. అటు పొట్టులు అధింగామించి. క్రమశిక్షణతో. ఉన్నత అధికారుల ఆదేశాలను తుచ తప్పకుండా పాటిచీడం వల్లే రాష్ట్రపతి అవార్డు కు. ఎంపికయి నాళ్ళు ఎంపికయినా. జైల అధికారులు సుధాకర్ రెడ్డి. అశోక్ లు తెలిపారు . రాష్ట్ర పతి అవార్డుకు. ఎంపిక కావడం అంటే మరింత బాధ్యత పెంచింది అన్నారు.

## ఐదు రోజుల పని దినాల అమలు డిమాండ్


### ఈ నెల 27న దేశవ్యాప్తంగా బ్యాంకుల సమ్మె

**కుషాయిగూడ మహా :** వారానికి 5 రోజుల పని దినాల విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశంలోని ప్రధాన బ్యాంకు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి. జనవరి 27న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించనున్నట్లు యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యూఎఫ్ బీయూ) ప్రకటించింది. ఈ సమ్మె కారణంగా ఆ రోజు బ్యాంకింగ్ సేవలకు అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఎన్డీటీవీ ప్రాఫిట్ నివేదిక ప్రకారం, జనవరి 26 అర్ధరాత్రి నుంచి 27 అర్ధరాత్రి వరకు ఈ సమ్మె జరగనుంది. తొమ్మిది బ్యాంకు సంఘాల ఉమ్మడి వేదిక అయిన యూఎఫ్ బీయూ, ఇండస్ట్రియల్ డిస్ప్యూట్స్ యాక్ట్ 1947 ప్రకారం ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ), చీఫ్ లేబర్ కమిషనర్, ఆర్థిక సేవల విభాగానికి (డీఎఫ్ఎస్) సమ్మె నోటీసు పంపింది. బ్యాంకులకు అన్ని శనివారాలు సెలవు దినాలుగా ప్రకటించి, 5 రోజుల పని విధానాన్ని అమలు చేయాలన్నదే తమ ప్రధాన డిమాండ్ అని యూనియన్లు స్పష్టం చేశాయి. ఇప్పటికే ఈ ప్రతిపాదనకు ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ (ఐబీఏ) ఆమోదం తెలిపి ప్రభుత్వానికి సిఫార్సు చేసిందని యూనియన్లు గుర్తుచేశాయి. 2023 డిసెంబర్ 7న ఐబీఏ, యూఎఫ్ బీయూ మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు ఈ సిఫార్సు జరిగింది. అయితే, ప్రభుత్వ నియంత్రణ సంస్థల నుంచి తుది ఆమోదం లభించడంలో తొమ్మిది నెలలకు పైగా జాప్యం జరుగుతోందని, ఈ కారణంగానే తాము మళ్లీ ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందని యూఎఫ్ బీయూ తెలిపింది. పనిదినాలు తగ్గినా, మొత్తం పనిగంటలు తగ్గకుండా ఉండేందుకు రోజువారీ పనివేళలను 40 నిమిషాలు పెంచేందుకు కూడా యూనియన్లు అంగీకరించడం గమనార్హం.

## మందుబాబులు కారుతో బీభత్సం..

### ఎస్సై కాలుకు తీవ్ర గాయం

- డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తుండగా ఘటన
- గాయపరిచి పారిపోతున్న వాహనాన్ని పట్టుకున్న పోలీసులు
- నిందితులపై కేసు నమోదు దర్యాప్తు





**రంగారెడ్డి జిల్లా మహా:** యాచారం మండల కేంద్రంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న పోలీసుల పైకి దూసుకు వచ్చిన కారు బీభత్సం సృష్టించింది. ఎస్సై కాలుకు గాయం. యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణ ఘటన చోటుచేసుకుంది. రంగారెడ్డి జిల్లా, యాచారం పోలీస్ స్టేషన్ ముందు సాగర్ రహదారిపై, సిఐ నందీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహిస్తున్న క్రమంలో మందుబాబులు వీరంగం సృష్టించారు. వాహనాలను నిలిపి తనిఖీ చేసి పంపిస్తున్న తరుణంలో అటుగా దూసుకు వచ్చిన షిఫ్ట్ కారు దానిలో ఉన్న వాహనదారులు ఫుల్లుగా మద్యం సేవించి, వేగ వేగంగా వాహనాన్ని నడుపుతూ ఉండడంతో, పోలీసులు నిలువరించే క్రమంలో వాహనాన్ని నిలపకుండా వేగంగా వెళ్లడంతో ఎస్సై మధు కాలుకు గాయం కావడంతో, మాల్ గ్రామంలోని ఓ దవఖానలో చికిత్స అందించడం జరిగింది. అదే వేగంతో దూసుకొచ్చిన కారు, యాచారంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మరో ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని దవఖానకు తరలించారు. మందుబాబులు అతివేగంగా అక్కడి నుంచి పరారై వెళ్తున్న క్రమంలో, పోలీస్ వాహనం వారిని వెంబడించగా ఇబ్రహీంపట్నం మండలం ఖానాపూర్ గ్రామంలో ఆ యొక్క వాహనాన్ని పట్టుకోవడం జరిగింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరుగుతుందని సిఐ వెల్లడించారు.

## 15 మంది తెలంగాణ పోలీసులకు రాష్ట్రపతి విశిష్ట సేవా పథకాలు

**హైదరాబాద్, మహా :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి విశిష్ట సేవా పథకాలకు తెలంగాణ పోలీసు ఎంపికయ్యారు. మెడల్ ఆఫ్ గ్యాలంటరీ అవార్డులకు హెడ్ కానిస్టేబుల్ మ్రి వెంకట రెడ్డి ఎంపిక అయ్యారు. రాష్ట్రపతి విశిష్ట సేవా పథకాలకు ఇద్దరు అధికారులు ఎంపికయ్యారు. అడిషినల్ ఎస్పీ మంద జీఎస్ ప్రకాష్ రావు, సబ్ ఇన్‌స్పెక్టర్ ఎ.దామోదర్ రెడ్డి ఎంపిక అయ్యారు. మెడల్ ఫర్ మెరిటేరియస్ సర్వీసెస్ అవార్డుకి 15 మంది పోలీస్ అధికారులు ఎంపిక కాగా వారిలో ఎస్ఐబీ ఐజీ సుమతికి మెడల్ ఫర్ మెరిటేరియస్ సర్వీసెస్ అవార్డు ఎంపిక అయ్యారు. హోంగార్డ్ విభాగం నుంచి ముగ్గురు, ఫైర్ విభాగం ముగ్గురు నుంచి ఎంపికయ్యారు పోలీస్, ఫైర్, హోమ్ గార్డ్ , సివిల్ డిఫెన్స్ , కరెక్షనల్ సర్వీసెస్ నుంచి అవార్డు గ్రహీతలను ఎంపిక చేశారు.

**మెడల్ ఆఫ్ గ్యాలంటరీ –**

మ్రి వెంకట రెడ్డి హెడ్ కానిస్టేబుల్

**రాష్ట్రపతి విశిష్ట సేవ పతకం** (ప్రెసిడెంట్ మెడల్ ఫర్ డిస్టిన్ గ్యూషడ్ సర్వీస్)

మంద జీఎస్ ప్రకాష్ రావు అడిషినల్ ఎస్పీ

ఎ.దామోదర్ రెడ్డి సబ్ ఇన్స్ పెక్టర్

మెడల్ ఫర్ మెరిటేరియస్ సర్వీసెస్

**అవార్డు గ్రహీత - హోదా**

బీ. సుమతి ఐజీ, ఎస్ఐబీ

పి.వెంకట్ రాములు కమాండెంట్

ఎం. శంకర్ డీఎస్పీ

ఎ.భాను మూర్తి సీనియర్ కమాండెంట్

కేవీఎం ప్రసాద్ డీసీపీ

సి వంశీ మోహన్ రెడ్డి డీఎస్పీ

టీ.లక్ష్మి డీఎస్పీ

బీ.ఎల్లయ్య సబ్ ఇన్‌స్పెక్టర్,

వి.పురుషోత్తం రెడ్డి సబ్ ఇన్‌స్పెక్టర్,

సయ్యద్ అబ్దుల్ కరీం సబ్ ఇన్‌స్పెక్టర్,

బీ. ఆనందమ్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్,

పైలి మనోహర్ హెడ్ కానిస్టేబుల్

## ఎంబీసీ జాబితాలోకి మరో 14 కులాలు

- 50కు చేరుకోనున్న ఎంబీసీ కులాల జాబితా
- కేంద్రానికి పంపాలని నిర్ణయించిన రాష్ట్ర ప్రభుత్వం
- బీసీ కమి,న్ సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన తరగతుల (ఎంబీసీ) జాబితాను విస్తరించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ప్రస్తుతం ఉన్న జాబితాకు అదనంగా మరో 14 కులాలను చేర్చి ఆ వివరాలను కేంద్ర ప్రభుత్వానికి పంపేందుకు రంగం సిద్ధం చేసింది. దీనివల్ల రాష్ట్రంలో సంచార జాతుల సంఖ్య 50కి చేరనుంది. ఈ నిర్ణయం ద్వారా వేలాది కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ ఫలాలు అందనున్నాయి.

### ఎంబీసీ జాబితాలో చేరనున్న కొత్త కులాలు

రాష్ట్ర బీసీ కమిషన్ సిఫార్సుల మేరకు ప్రభుత్వం ఈ 14 కులాలను గుర్తించింది. దాసరి (బెగ్గరి), జంగం, పంబాల, వాల్మీకి బోయ, తల్యారీ, చుండువాళ్లు, యాట, కునపులి, రాజానాల, బుక్క అయ్యావార్స్, సిద్దుల, సిక్లిగర్, ఫకీర్, గుడ్డి ఏలుగు వాళ్లు. ప్రస్తుతం ఎంబీసీ జాబితాలో 36 కులాలు ఉండగా.. తాజా మార్పులతో ఈ సంఖ్య 50కి పెరుగుతుంది. ఈ కులాల సామాజిక, ఆర్థిక స్థితిగతులపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన బీసీ కమిషన్.. వీరిని ఎంబీసీ పరిధిలోకి తీసుకురావాలని ప్రభుత్వానికి నివేదించింది.

### కేంద్ర ప్రభుత్వ 'సీడ్' పథకం ప్రయోజనాలు

ఎంబీసీ జాబితాలో చేరిన కులాలకు కేంద్ర ప్రభుత్వం డీనోటిఫైడ్ ట్రైబల్ (డీఎన్ టీ) సర్టిఫికెట్లను జారీ చేస్తుంది. దీనివల్ల కేంద్ర సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న 'స్కీమ్ ఫర్ ఎకనామిక్ ఎంపవర్మెంట్ ఆఫ్ డీఎన్టీస్' పథకం కింద పలు ప్రయోజనాలు లభిస్తాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత కోచింగ్.. కుటుంబ సభ్యులందరికీ మెరుగైన వైద్య సదుపాయాలు.. సొంత ఇంటి కల నెరవేర్చుకోవడానికి ఆర్థిక సాయం.. స్వయం ఉపాధి కోసం తక్కువ వడ్డీకే రుణాలు లాంటివి అందజేస్తారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన సమగ్ర కుల సర్వే ప్రకారం తెలంగాణలో ఎంబీసీల జనాభా సుమారు 11 లక్షలకు పైగా ఉన్నట్లు అంచనా. ఇందులో వడ్డెర, బోయ కులాల జనాభా సగం కంటే ఎక్కువగా ఉన్నప్పటికీ.. మిగిలిన చిన్న కులాల వారు తీవ్రమైన పేదరికంలో మగ్గుతున్నారు. సంచార జీవనం గడిపే ఈ జాతులకు శాశ్వత చిరునామా లేకపోవడం వల్ల ఇప్పటివరకు ప్రభుత్వ పథకాలు అందడం లేదు. తాజాగా కేంద్రానికి పంపనున్న జాబితా ద్వారా వీరందరికీ డీడబ్ల్యూబీడీఎన్ సీ బోర్డు ద్వారా ప్రత్యేక గుర్తింపు లభించనుంది. దీనివల్ల అట్టడుగున ఉన్న ఈ 14 కులాల ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.

## మేడారం బాట పట్టిన జనం

### మహాజాతర ప్రాంగణం కిటకిట

**వరంగల్, మహా :** వనదేవతల మహా జాతర సందడి మొదలైంది. వరుస సెలవులు రావడంతో జాతరకు జనం పోటెత్తుతున్నారు. ములుగు జిల్లాలో సమ్మక్క, సారలమ్మ జాతర ఈ నెల 28 నుంచి ప్రారంభం కానుండడంతో ముందుగానే భక్తులు మేడారం బాట పడుతున్నారు. ఆదివారం వేలల్లో భక్తులు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగున ఉన్న ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ నుంచి ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో కుటుంబ సమేతంగా వచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. దీంతో మేడారంతో పాటు పరిసరాలన్నీ భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. క్యూలైన్లలో బారులుతీరి గద్దెల ప్రాంగణం చేరుకొని బంగారం (బెల్లం) సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

## వేడుక సమయాలు

1
ఇటు మేరోళ్ళ కుట్టు మెషీన్ల శబ్దాలు
అటు శాలోళ్ళ బీడీ ఆకుల కత్తిరింపుల సంగీతం చెట్టు
కింద వెన్నెల వెలుగుల్లో
చిర్రాగోనె తొక్కుడుబిల్ల ఆటల తోరణాలు కట్టి
అర్ధ రాత్రి పిల్లల స్వాగత గీతాలు
చలి మంటలు ఆరిన పిదప మిగిలిన
బూడిద వంటి బాల్య జ్ఞాపకం న్యూ ఇయర్
2
తీగ మీద నడక కాలేజీ చదువు
రవంత బ్యాలెన్స్ తప్పితే
కుటుంబం రోడ్డున పడుతుందన్న బెంగ
మొదలయే పరీక్షల కోసం
కప్పుల్లో మాయమైన టీ వంటి
కాలేజీ రోజుల జ్ఞాపకం న్యూ ఇయర్
3
యవ్వన గుడారం లోకి ఎప్పుడెట్లా
జొరబడిందో గుర్తు లేదు
రోజులనూ నెలలనూ సంవత్సరాలనూ క్షణాలుగా ఎట్లా
కరిగించిందో సోయి లేదు
తన నవ్వుల పలకరింపుల నక్షత్రాలను
తలపైన ధరించి అర్ధరాత్రి
నగర దారుల పై విహరించిన
యవ్వన జ్ఞాపకం న్యూ ఇయర్
4
అంత చొరవగా చొరబడిన తాను
ఎంత నిర్దయగా నిష్క్రమించిందో
నిష్క్రమణ పిదప క్షణాలు, రోజులు నెలలు
సంవత్సరాలెందుకయ్యాయో
తను దహించిన గుండె గూడును
సిగరెట్ పొగల్తో బాటిళ్ళ ద్రవాలతో
చల్లార్చిన దిమ్మరి జ్ఞాపకం న్యూ ఇయర్
5
'చెల్లెలికి ఆపరేషన్
ఇరవై వేలైనా కావాలిరా'
ఒకటి కాదు లక్ష చెప్పు
డబ్బులు కావాలి .... దేనికైనా
అర్ధరాత్రి ఆసుపత్రి అరుగుల మీద
ఇరవై వేల కోసం రెండు కొవ్వొత్తులై
కరిగిన తండ్రీ కొడుకుల
పీడకల జ్ఞాపకం న్యూ ఇయర్
6
కొత్త కాంతుల వీధి దీపాల నగలతో
మిల మిల మెరిసే భాగ్యనగరం
మతాబుల శబ్ద సంగీతంలో
తేలియాడే మహానగరం
మూతలు తెరిచిన స్వేచ్ఛలో
మత్తుగా ఓలలాడే విశ్వనగరం
ఎవరి లోకం వాళ్ళుగా బతికే
ఏకాకి స్వాగత గీతాలలో
తడి తడిగా తగిలే
తలపోతల జ్ఞాపకం న్యూ ఇయర్
7
భూమిమీద కళ్లు తెరవగానే
బుగ్గ మీద ముద్దాడి, చనుబాలు యిచ్చి
బువ్వ పెట్టి, బుజ్జగించి
మాటలు నేర్పి, లోకానికి పరిచయం చేసి ప్రేమను
పంచిన తల్లి పదం నేర్పి పద్యం నేర్పి
నడక నేర్పి నడత నేర్పి
లోకం లోపలి లోకాల లోకి
దయతో నడిపించిన తండ్రి
తల్లిదండ్రుల మరణంతో సతమతమై
పాత ఏడాది దుఃఖపు బరువును
మోసుకుంటూ వచ్చిన బిడ్డ
వెర్రి పలవరింతల పదం న్యూ ఇయర్
8
ప్రయాణిస్తున్న దారి
అంతిమంగా సేదతీరే తావుకు వెళుతున్నదా
లేక, మరింత అలసటను కానుకగా ఇవ్వనున్నదా
తెలియని డోలాయమాన జీవితం
పగటికీ రాత్రికీ నడుమ
పనికీ విశ్రాంతికీ నడుమ
మెలకువకూ నిద్రకూ నడుమ కట్టిన వంతెనల జీవితం
ఆశలు నిరాశలు కలలు కల్లలు ఆశయాలు లక్ష్యాలు
గమ్యాలు గాలి బుడగల వలె పేలిపోయి గడ్డిపోచ వలె
నగ్నంగా నిలబడిన జీవితం చిద్విలాసం న్యూ ఇయర్

**కోడూరి విజయకుమార్**
**8330954074**

## విదూషక విషాదం

ఇక్కడే నిలుచున్న
చోటే అగిపోతే
నేను నదిని ఎట్లా
అవుతాను
ఇప్పుడే గలగల మాట్లాడకపోతే
నేను సెలయేరు ఎలా అవుతాను

కొన్ని లేత ఆకుపచ్చ కలలని
కూడా మోసుకు రాకుంటే
కొన్ని గులకరాళ్ళని
వెంట తీసుకురాకుంటే
నేను ప్రవాహాన్ని ఎట్లా అవుతాను

నా ఒడ్డు ఇరువైపులా
వెలసిన గ్రామాలు పట్టణాలు నగరాలు
నాలో దోసిలితో దాహాన్ని తీర్చుకుంటూ
గంగమ్మ గంగయ్యలై మురిసి పోతారు
నేను పాల నురగు నవ్వులతో
దీవించి కదిలి పోకుంటే
రెండు చేతులెత్తి శనార్తి ఎలా పెడుతారు
పరిగెత్తి చేన్లను పండించకుంటే
నేను పంట కాలువను ఎలా అవుతాను
అన్నమై గంజి గట్కై ఆకలి తీర్చకుంటే
నేను కట్ట మైసమ్మను
ఎలా అవుతాను
ఎల్లలను కాపాడకుంటే
నేను ఎల్లమ్మను ఎలా అవుతాను
ప్రజలను రక్షించకుంటే
నేను పోచమ్మను ఎలా అవుతాను

నడిచి నడిచి కునుకు తీస్తే
నా పేరు ప్రాజెక్టు అవుతుంది
పరిగెత్తి పరిగెత్తి అలసిపోతే
నా రూపం చెరువు అవుతుంది

లక్షలాది ఏళ్లుగా కూడబెట్టిన
ఇసుక ఐశ్వర్యాన్ని దోచుకున్నారు
గుట్టల్ని నమిలి వేసి అడవుల్ని కొట్టేసి
జీవధాతువును పగలే కాజేసారు

అయినప్పటికీ
విదూషక విషాదమేమంటే
నది పేరు మారక పోవడం
నది చిరునామా ఏమారక పోవడం

**జూకంటి జగన్నాథం**
**9441078095**

### అఫ్సర్ కి సిటీ కాలేజ్ మఖ్దూమ్ మొహియుద్దీన్ జాతీయ పురస్కార ప్రదానం

సిటీ కాలేజ్ మఖ్దూమ్ మొహియుద్దీన్ జాతీయ పురస్కార (2026)ప్రదాన సభ ప్రభుత్వ సిటీ కళాశాల (హైదరాబాద్) గ్రేట్ హాల్లో జనవరి 27 మంగళ వారం ఉదయం 10.30 గం.కు జరుగుతుంది.
అఫ్సర్ పురస్కారం స్వీకరిస్తారు.
కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విప్లవ్ దత్ శుక్ల అధ్యక్షత వహించే ఈ సభలో గోరటి వెంకన్న ముఖ్య అతిథిగా,

కవి యాకూబ్, వేణు ఊడుగుల, కె ఆనందాచారి, శ్రీమతి పి .శాంతి అతిథులుగా పాల్గొంటారు.
కోయి కోటేశ్వరరావు, జె నీరజ సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తారు.

సిటీ కాలేజ్ మఖ్దూమ్ మొహియుద్దీన్ జాతీయ అవార్డు కమిటి

### తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖసౌజన్యంతో..

చందన పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో వాసరచెట్ల జయంతి కథా సంపుటి శర్వమ్మ మరణం
ఆవిష్కరణ సభ తేదీ : 28/01/2026
బుధవారం, సాయంత్రం 5 గంటలకు రవీంద్ర భారతి సమావేశ మందిరంలో జరుగుతుంది.

సభాధ్యక్షురాలు: జ్వలిత
ముఖ్య అతిథి & ఆవిష్కర్త: డా. నందిని సిధారెడ్డి
ప్రత్యేక అతిథి: డా. ఏనుగు నరసింహారెడ్డి
ఆత్మీయ అతిథి: డా. నాళేశ్వరం శంకరం
విశిష్ఠ అతిథి : డా. నామోజు బాలాచారి
కార్యదర్శి
పుస్తక విశ్లేషణ:
డా. తంగెళ్ళ శ్రీదేవి
డా. నర్రా ప్రవీణ్ రెడ్డి
ఆహ్వానం: ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్

## రచనలకు ఆహ్వానం

సాహిత్య పేజీ కోసం కవులు, రచయితల నుండి
కథలు, కవిత్వం, సాహిత్య వ్యాసాలు,
పుస్తక సమీక్షలు మొదలైనవి..
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp 9247580946

## పుస్తక సమీక్షల కోసం...

తమ కొత్త పుస్తకాలను రెండు ప్రతులను ఈ
దిగువ చిరునామాకు పంపించగలరు.
43/A, MLA Colony, Road No. 12,
Banjara Hills, Hyderabad. Telangana- 500034.

## దయాపూరిత హృదయ మృదంగ ధ్వానం

# కవి శక్తి ఛటోపాధ్యాయ్

రవీంద్రుడి మార్మిక కవిత్వ ఛాయలనుండి, రవీంద్రుడి అడుగుజాడల లోనే నడిచిన (రుపాసి బంగ్లార్ కబీ) మోస్ట్ బ్యూటిఫుల్ కవి ఆఫ్ బెంగాల్ జిబానంద దాస్ ప్రభావం నుండి బెంగాలీ కవిత్వాన్ని దారి మళ్లించి ఒక ఐకానిక్ పోయెట్ గా తన తరాన్ని తన తరువాతి తరాలను ప్రభావితం చేసినవాడు శక్తి చటోపాధ్యాయ్

మనం తెలుగులో దందహ్యమాన దశాబ్దం అని మాట్లాడుకున్నట్టుగానే బెంగాల్ లో కూడా ఒక దందహ్యమాన దశాబ్దం వున్నది. అది 1960 విభజనానంతరం బెంగాల్ లో పెరిగిపోయిన నిరుద్యోగం, ఆకలి, రాజకీయ అ రాజకీయం లాంటి నిరంతర సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నప్పుడు, యువతలో తీవ్రమైన నిరాశ నిస్పృహలు కొలువుతీరినప్పుడు బెంగాలీ భద్రలోక కవిత్వం లోకి ఒక సునామీ లాగా

భాష లో భావం లో ఒక తిరుగుబాటునకు తీసుకునివచ్చింది Hungry Generation. నిజానికి మన తెలుగు దిగంబర కవిత్వ ఉద్యమానికి ఈ హంగ్రీ జనరేషన్ కవిత్వ మే ఒక పెద్ద స్ఫూర్తి, ప్రేరణ. బెంగాలీ కవిత్వానికి కూడా ఈ హంగ్రీ జనరేషన్ కవులు ఒక షాక్ ఇచ్చారు. 1961 లో మొదలయిన ఈ కవిత్వ ఉద్యమాన్ని మలయ్ రాయ్ చౌధురీ , సమీర్ రాయ్ చౌధురీ, శక్తీ చటోపాధ్యాయ్, దేవీ రాయ్, ముందుండి నడిపారు.

They had coined Hungryalism from the word 'Hungry' used by Geoffrey Chaucer in his poetic line "in the swore hungry Tyme". The central theme of the movement was Oswald Spengler's idea of History, that an ailing culture feeds on cultural elements brought from outside. These writers felt that Bengali culture had reached its zenith and was now living on alien food.

ఈ తాత్విక దృక్పథం తో మొదలు అయిన ఈ కవిత్వ ఉద్యమం బెంగాల్ లో ఒక సంచలనం సృష్టించింది. అప్పటికే కవులుగా ప్రసిద్ధుడు అయిన సునీల గంగోపాధ్యాయ్ మొదట ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చినా తరువాత వచ్చిన విభేదాల వలన ఈ ఉద్యమానికి పూర్తిగా శత్రువుగా మారిపోయాడు. చిత్రం ఏమిటంటే ఈ హంగ్రీ జనరేషన్ కవిత్వాన్ని మొదట అచ్చు వేసింది సునీల్ గంగోపాధ్యాయ్ నే. ఆ తరువాత ఈ మూవ్మెంట్ మీద ఆయన ఒక విపులమైన పుస్తకం The Hungriyalists రాసారు కూడా

ఒక బెంగాలీ సాహిత్య విమర్శకుడు చెప్పిన దాని ప్రకారం


The poets significantly brought about a change in the language and vocabulary used in Indian literature. The Hungryalists wanted to disturb the reader's mind that was filled with preconceived colonial ideas. That's why it became one of most controversial movement during its time and faced huge criticism from the upper class of the society and government.

అయితే ఈ ఉద్యమం ఎంతో కాలం కొనసాగలేదు. సెప్టెంబర్ 2, 1964 న బెంగాల్ ప్రభుత్వం పదకొండుమంది కవులను అరెస్ట్ చేసింది. భాషలో అశ్లీల, ప్రభుత్వాన్ని కూలదోసే కుట్ర లను కారణాలుగా చూపి అరెస్ట్ చేసి పదకొండుంది కవులను జైలులో పెట్టింది. కొన్ని సంవత్సరాలపాటు సాగిన కోర్ట్ కేసులు ప్రపంచవ్యాప్తంగా మేధావుల దృష్టిని ఆకర్షించాయి. ఆక్టేవియో పాజ్, బీట్ కవి ఎలెన్ గిన్స్ బెర్గ్, ఎర్నెస్టో కార్డెన్ల మొదలైన కవులు మలే రాయ్ చౌధురీ, శక్తీ చటోపాధ్యాయ్ ను కలుసుకున్నారు. శక్తీ చటోపాధ్యాయ్ కి గిన్స్ బెర్గ్ తో అప్పుడు కలిగిన స్నేహం తరువాత కూడా కొనసాగింది. ఆ తరువాత కేసుల భయం తో కొంతమంది కవులు పక్కకు తప్పుకోవడం, వామపక్ష విద్యార్థి ఉద్యమాల ఛాయలో హంగ్రీ జనరేషన్ మూవ్ మెంట్ చల్లారిపోయింది. కానీ ఈ ఉద్యమం భారతదేశ వ్యాప్తంగా హిందీ, మరాఠీ, అస్సామీ, తెలుగు, ఉర్దూ భాషలలో కవిత్వ ఉద్యమాలకు దారిదీపంగా, చుక్కానిలా నిల్చింది

దక్షిణ 24 పరాగణాల జిల్లాలో బామనాథ్ చటోపాధ్యాయ్, కమలాదేవి దంపతులకు శక్తీ చటోపాధ్యాయ్ జన్మించాడు. నాలుగేళ్ళ వయసులోనే తండ్రి చనిపోతే అమ్మమ్మ దగ్గరే పెరిగాడు. వ్యాపారస్తుడు అయిన మేనమామ అకౌంటెంట్ వుద్యోగం ఇస్తాను అంటే కామర్స్ చదవడానికి కాలేజీ లో చేరి ఆ కామర్స్ నచ్చక మధ్యలోనే వదిలివేసి, బెంగాలీ సాహిత్యం చదువుకోవడానికి ఆసక్తి చూపించాడు . కానీ పరీక్షలు రాయకపోవడం తో డిగ్రీ ఏదీ చేతికి రాలేదు. మేనమామ నుండి విడిపోయి తల్లితోనూ, సోదరుడితోనూ ఉల్టాదంగా మురికివాడలో ఉండటం మొదలు పెట్టాడు. తన మొదటికవిత యమ అక్కడున్నప్పుడే, మరో ప్రముఖ బెంగాలీ కవి బుద్ధదేవ్ బోస్ ఆధ్వర్యం లో వచ్చే కవిత లో అచ్చు అయింది. జాదవ్ పూర్ యూనివర్సిటీ లో కంపేరిటివ్ స్టడీస్ లో చేరమని బుద్ధదేవ్ చేసిన వత్తిడి మీద చేరాడు కానీ అక్కడ కూడా తన చదువును కొనసాగించలేదు

సంచార గుణం, దేశ దిమ్మరితనం శక్తి లో మొదటినుండీ వుంది. ఆ బోహేమియాన్ తత్వం అతడిని కుదురుగా ఉండనీయలేదు. ఒక ఫార్మా కంపెనీలో స్టోర్ కీపర్ గా పనిచేసి, ఒక ట్యుటోరియల్ కాలేజీ లో టీచర్ గా పనిచేసి, సొంత వ్యాపారం చేసి దేంట్లోనూ కుదురుగా నిలవక ఒక దేశద్రిమ్మరి జీవితానికి అలవాటు పడ్డాడు. తన మొదటి కవిత్వ సంపుటి "హే ప్రేమ్! హే నిశ్శబ్దో" 1962 లో వచ్చింది. ఈ కవిత్వ సంపుటిలోని కవిత్వమంతా ఇప్పుడు జార్ఖండ్ లో సింగభూమ్ జిల్లాలోని చైబసా లో సమీర్ రే చౌదరీ కి అతిథిగా వున్నప్పుడు రాసినవే.

అక్కడఉన్నప్పుడే సమీర్ రాయ్ చౌధురీ మరదలు తో ప్రేమలో పడ్డాడు. ఆ ప్రేమ అతడిని బెంగాల్ లో అతి గొప్ప లిరికల్ పోయెట్ గా తీర్చి దిద్దింది.




సునీల్ గంగోపాధ్యాయ్ తో శక్తి స్నేహం బెంగాల్ కవిత్వ ప్రపంచం లో సునీల్ శక్తి గా మారుమోగిపోయింది. హంగ్రీ జనరేషన్ ఎపిసోడ్ ముగిసిపోయాక సునీల్ తో కలిసి కృత్తిభాష్ కవిత్వ పత్రికను నడపడం లో తన సర్వశక్తులు ధారపోసాడు. ఆ రోజులలో సునీల్, శక్తి మరో ఇద్దరు కవులతో కలిసి బెంగాల్ కవిత్వం ప్రపంచం లో చేసిన హల్ చల్ Moddhorate Kolkata shashon kre charjon jubok" (In midnight, Kolkata is ruled by four young men) అని బెంగాల్ అనుకునేలా చేసింది.

శక్తి చటోపాధ్యాయ్ కి మనుషులను , మనసులను ఆకట్టుకునే శక్తి in built గా పుట్టుకతోనే వచ్చింది. అతడు ఎంతదేశ దిమ్మరి అయినా కావచ్చు, కానీ మనుషులను ప్రేమించడం లో అతడిని మించిన వారు లేరు. ఒక మనిషిని ఒకసారి చూస్తే చాలు కొన్ని దశాబ్దాల తరువాత కూడా ఆ మనిషి కనిపిస్తే పేరు పెట్టి పిలిచే శక్తి అతడి సొంతం . లోలోపల ఉన్న ఆ ప్రేమే అతడిని ప్రపంచాన్ని గెలిచేలా చేసింది అతడికి తాను రాసిన కవిత్వం పట్ల పెద్దగా పట్టింపు లేదు. వాటిని దాచేవాడు కాదు. ఎక్కడెక్కడో పోగట్టుకునేవాడు. అతడు దాదాపు 45 కవిత్వ సంపుటాలు ప్రచురించిన అవేవీ తనకై తాను ప్రచురించినవి కావు. 1979 లో కలకత్తా బుక్ ఫెయిర్ లో శక్తి మిత్రుడు సమీర్ సేన్ గుప్తా ఒక అద్భుతం చేసి చూపించాలి అనుకున్నాడు. అప్పటికి శక్తి కవిత్వసంపుటాలు 18 వచ్చాయి. 18 సంపుటలనుండి 18 కవితలు తీసుకుని వాటికి జతగా తనకు బాగా నచ్చిన మరొక రెండు కవితలు కలిపియు 20 ఇయర్స్ 20 పోయెమ్స్ శీర్షికన ఒక కవిత్వ సంపుటి శక్తి చేతిరాతతో ప్రచురింపచేయాలి అనుకున్నాడు. ఈ సంకల్పం చెప్పుకున్నాక అతడు శక్తి దగ్గరకు వెళ్లి తన ఆలోచన చెపితే ఏ కళ ను వున్నాడో శక్తి దానికి ఒప్పుకున్నాడు. 20 కవితలు నీట్ గా చేత్తో రాసి ఇచ్చాడు. 500 కాపీలు ప్రచురించాక వాటన్నిటి మీద కవి స్వయంగా సంతకం చేస్తే ఎలా ఉంటుంది అన్న ఆలోచన సమీర్ సేన్ కి వచ్చి నెమ్మదిగా ఆ విషయం శక్తి చెవిన వేసాడు. ఆసంపుటిని బుక్ ఫెయిర్ లో ఆవిష్కరించాలి అన్నది సమీర్ సేన్ ఆలోచన.

చివరకు అన్నీ అనుకూలంగా కుదిరి ఇంకో రెండు రోజులలో బుక్ ఫెయిర్ ముగుస్తుంది అనగా ఆవిష్కరణ జరిగి కవి స్వయంగా సంతకం చేసిన 500 కాపీలు మూడు స్టాల్స్ లో ఉంచారు. అవన్నీ ఒక్క రోజులో హాట్ కేక్ లా అమ్ముడుపోయాయి. బుక్ ఫెయిర్ చివరి రోజున ఒకే ఒక కాపీ మిగిలి వుంది. సందీపన్ చౌధురీ బుక్ ఫెయిర్ ఇంకో గంటలో ముగుస్తుంది అనగా మైక్రోఫోన్ అందుకుని " The last copy of this year's most astonishing book is now auctioning " అని ప్రకటించగానే బుక్ ఫెయిర్ సందర్శకులు బిలబిలమని వచ్చేసారు. 5 రూపాయల ఖరీదైన ఆ కవిత్వ సంపుటి 32 రూపాయలకు అమ్ముడు పోయింది

అది శక్తి కవిత్వ శక్తి
శక్తి కి ఒక బీహారీ స్నేహితుడు ఉండేవాడు . అతడికి కాస్త కవిత్వం రాసే శక్తి కూడా వుంది. ఒక జాతీయబ్యాంక్ లో పనిచేస్తూ కాళీఘాట్ లో ఉండేవాడు. శక్తి ఏ అర్ధరాత్రో ఆ బీహారీ స్నేహితుడి ఇంటికి వెళ్లి నిద్ర లేపేవాడు. స్నేహితుడి భార్య లక్ష్మి ని చూసి "లక్ష్మీ! ఆకలిగా వుంది

రెండు రొట్టెలు ఉంటే ఇవ్వు " అనే వాడు. ఆమె రొట్టెలు పెడితే తిని సేహితుడి తో కవిత్వ కబుర్లు చెప్పుకుని ఏ తెల్లవారుజామునో వెళ్లిపోయేవాడు . ఇలా ఒక రోజు కాదు చాలా తరచుగా జరుగుతుండేసరికి లక్ష్మి మరో రెండు రొట్టెలు శక్తి కోసం దాచిపెట్టేది. అతడు వచ్చిన రోజు తినేవాడు. రాకపోతే మరుసటి రోజు ఉదయమే ఏ బిచ్చగాళ్లకో ఆమె ఇచ్చేది. ఇలా ఉండగా ఆ స్నేహితుడికి ధన్ బాద్ బదిలీ అయింది. పిల్లల చదువులు డిస్టర్బ్ అవుతాయని స్నేహితుడు కుటుంబాన్ని కలకత్తాలోనే ఉంచి తానొక్కడే ధన్ బాద్ వెళ్ళిపోయాడు. వారానికి ఒకసారి వచ్చేవాడు. స్నేహితుడు లేకపోయినా ఏ అర్ధ రాత్రో శక్తి వచ్చి రెండు రొట్టెలు తిని వెళ్లిపోయేవాడు.

ఒక రోజు అర్ధరాత్రి శక్తి కి బదులుగా భర్త వచ్చాడు ధన్ బాద్ నుండి. "నాకు ఆకలిగా వుంది. ఈ అర్ధరాత్రి అన్నం ఏమి వండుతావు కానీ శక్తి కోసం రొట్టెలు దాచి వుంచుతావు కదా. అవి పెట్టు. తను ఇక రాడు లే " అన్నాడు. లక్ష్మి ఏమీ మాట్లాడకుండా అర్ధరాత్రి అన్నం వండి భర్తకు పెట్టి "ఆ రెండు రొట్టెలు శక్తివి! అతడు ఏ తెల్లవారుజామునో వస్తే, ఆకలితో ఎలా పంపను? అవి శక్తి కి మాత్రమే ప్రత్యేకం " అన్నది


అది శక్తి ఛటోపాధ్యాయ్ కి ఉన్న మనుషులను గెలుచుకునే శక్తి. కవిత్వం మనుషులను ఉన్నతులు గా చేస్తుంది అంటే ఇదేనేమో

నాకు ఈ సంఘటన చదువుతుంటే మా ప్రసేన్ సహచరి ఇంద్రాణి గారు గుర్తుకు వచ్చారు. ఆమె కూడా అంతే! ప్రసేన్ స్నేహితులు ఎవరు ఏ అర్ధరాత్రి ఇంటికి వెళ్లినా ఏదో ఒకటి పెట్టకుండా ఉండరు

శక్తి ఛటోపాధ్యాయ్ కవిత్వం గురించి నేనేమీ వ్యాఖ్యానించను. అది చదువుకుని, ఆనందించి, అనుభవించి పలవరించవలసిందే శక్తీ ఛటోపాధ్యాయ్ కవితలు కొన్ని

**అతి పురాతన, సరి కొత్త దుఃఖం**

పాతబడి జ్ఞాపకంగా మిగిలిపోయిన దుఃఖాన్ని
మళ్ళీ వచ్చి నా పక్కన కూర్చోమని ఆహ్వానించాను
నేను నా నీడ పక్కనే కూర్చుని వున్నాను
ఆ దుఃఖ జ్ఞాపకం వచ్చి నా పక్కన కూర్చుంటే
సంతోషిస్తాను
బహుశా! నా సరి కొత్త దుఃఖానికి కూడా నేనిదే
చెప్తానేమో
వెళ్ళ , కొన్నాళ్ళు ఆ ఆనంద నందన వనం లో
విహరించి
పూలను తెంపేయి, పచ్చటి ఆకులను కాల్చేయి



శక్తి ఛటోపాధ్యాయ

తోటను పూర్తిగా నాశనం చేసి అలసిపోయాక
వచ్చి నా పక్కన కూర్చో
ఇప్పుడా పాత దుఃఖ శకలానికి నా పక్కన కాస్త
చోటిస్తా
కొన్ని వందల ఇళ్లలో, కొన్ని వందల మనసులలో
దుఃఖాగ్ని రగిలించి అలసి వచ్చింది కదా
దానిక్కాస్త శాంతి కావాలి. కాస్త విశ్రాంతి కావాలి
సేద దీర్చే సాహచర్యం కావాలి
అందుకే దాన్ని నా పక్కన కూర్చొనిస్తా
సరికొత్త దుఃఖ దేహమా! కొన్నాళ్ళు ఆగిన తరువాత
నువ్వు మళ్ళీ రా!
(బెంగాలీ మూలం: శక్తి చటోపాధ్యాయ్
ఆంగ్లానువాదం: సందీప్ రాయ్)

**తోట లో ఉన్నావా? నా చేతిని అందుకో ...!**

తోటలో ఉన్నావా? నా చేతిని అందుకో
ఆ రోజు నువ్వు నా చేతిని అందుకున్న రోజు
నా హృదయం ఈ సృష్టిలోని ప్రతి ఆశ్చర్యంతోనూ
నిండిపోయింది
అదొక యుద్ధ మారణకాండ
అదొక సృష్టి జయ జయ ధ్వానం
నీ చేతిలో ఆ పయనించే శక్తి వున్నది
అది నీ హృదయాన్ని సమాధానపరుస్తుందా?
ఒకానొక మరచిపోలేని వాసంత సమీరం మీద
ఈ ప్రపంచాన్ని చుట్టి తిరిగి వస్తుందా?
రోలర్ కోస్ట్ అటునుండి ఇటూ ఇటు నుండి అటూ
తిరుగుతూనే వున్నది. ఈ క్షణానికి ఇక విశ్రాంతి లేదు
కాలం గడచిపోతున్నది! గంటలు గంటలుగా
తోట లో ఉన్నావా? వచ్చి నా చేతిని అందుకో
తోటలో ఉన్నావా? వచ్చి నా చేతిని అందుకో

(బెంగాలీ నుండి ఆంగ్లం లోకి అరుణవ సిన్హా)

శక్తి ఛటోపాధ్యాయ్ కవిత్వం చదవడం ఒక అనుభవం. అతడి కవిత్వం లో మొదట్లో ఒక దేశ దిమ్మరి తనం ఉండేది. తరువాత అది మృత్యు భీతిగా మారింది. ప్రేమ, ప్రాకృతిక శక్తుల పట్ల అనుకంప, దయాపూరిత హృదయ మృదంగ ధ్వానం, సెలయేటి గలగలలు, ఒకింత ఆత్మ న్యూనతా భావం, మరికొంత అపరాధ భావన, ఇంకొంత పశ్చాత్తాపం కలిస్తే శక్తి కవిత్వం

'జేతే పారి కింతు కేనో యాబో' (Jete Pari Kintu Keno Jabo నేను వెళ్ళగలను, కానీ ఎందుకు వెళ్ళాలి?) అనే కవిత్వ సంపుటికి గాను శక్తి చటోపాధ్యాయ్ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డును 1983 లో అందుకున్నారు.హే ప్రేమ్, హే నైశబ్ద (O Love, O Silence 1956),ధర్మేఓ ఆచో, జిరాఫేఓ ఆచో (You are in Religion, you are in the Giraffe - 1965),హేమంతేర్ అరణ్యే ఆమి పోస్ట్మ్యాన్ (I am a Postman in the Autumnal Forest),సోనార్ మాఛీ ఖూన్ కరేఛీ (I have Killed the Golden Fly),శక్తి ఇతర కవిత్వ సంపుటాలు. కుయోతల (The Wellside): ఇది ఆయన రాసిన నవల. 1995, మార్చి 23న 61 సంవత్సరాల వయసు లో పశ్చిమ బెంగాల్లోని శాంతినికేతన్లో మరణించడానికి కొన్ని గంటల ముందే ఆయన ఒక ఉపన్యాసం కూడా ఇచ్చారు. గుండెపోటు కారణంగా ఆయన మరణించినట్లు చెబుతారు.
చదవండి! మనోమయ ప్రపంచం లోకి కొత్త తలుపులు తెరుచుకుంటాయి

**- వంశీకృష్ణ,**
**95734 27422**

# మట్టి మనుషుల సాంస్కృతిక దస్తావేజు!

కవిత్వం ఎప్పుడు పుడుతుంది? ఒక గాయం పాటగా మారినప్పుడు, ఒక కన్నీటి చుక్క అక్షరమై నిలిచినప్పుడు, తరాల చరిత్ర వర్తమానంలోకి ప్రవహించినప్పుడు కవిత్వం పుడుతుంది.
తెలంగాణ మట్టి పొరల్లోని జ్ఞాపకాలను, మనుషుల మధ్యన ఉండాల్సిన తడిని అక్షరాల్లోకి ఒంపడంలో అన్నవరం దేవేందర్ ది ప్రత్యేకమైన శైలి. ఆయన తాజా కవితా సంపుటి "అట్లనే" పేజీలు తిరగేస్తుంటే.. మనం పుస్తకం చదువుతున్నట్లు ఉండదు. మన పక్కనే కూర్చుని ఒక మనిషి తన జీవితాన్ని, మన జీవితాన్ని, మన ఊరిని, మన చరిత్రను మన కళ్ల ముందు పరుస్తున్నట్లు ఉంటుంది.
ఈ పుస్తకానికి "అట్లనే" అని పేరు పెట్టడంలోనే కవి నిజాయితీ కనిపిస్తుంది. జీవితాన్ని రంగులతో కప్పిపుచ్చకుండా, ఉన్నది ఉన్నట్లుగా——అంటే "అట్లనే"——చూపించడమే ఈ కవిత్వ పరమార్థం.
వేదనలోంచి పుట్టిన బీజావాపనం
చాలామంది కవిత్వాన్ని ఒక అలంకారంగా చూస్తారు. కానీ దేవేందర్ కు కవిత్వం ఒక బాధ్యత. "ముల్లు కుచ్చుకున్న నొప్పి" అనే కవితలో ఆయన కవిత్వ రహస్యాన్ని విప్పుతారు. "గుండె కలుక్కుమన్నప్పుడు వచ్చిన నొప్పి / మనోఫలకం మీద చమక్కున మెరుస్తుంది / తక్షణమే పద్య బీజావాపనం" అని ఆయన అంటారు. కులవృత్తి దారుల చేతిలో వస్తువులు ఎంత సహజంగా తయారవుతాయో, కవిత్వం కూడా అంతే సహజంగా సృజనాత్మకతతో వస్తుందని ఆయన నమ్ముతారు. ఇది కేవలం రాయడం కోసం రాసిన రాతలు కావు, "గూడు కట్టుకున్న బాధల్లోని అక్షరాలు".
సద్ది: ఒక తరాల వారధి
ఈ పుస్తకంలో పాఠకుడి గుండెను బలంగా తాకే కవిత "సద్ది". ఈనాడు కార్పొరేట్ ఆఫీసుల్లో కూర్చుని తినే 'లంచ్ బాక్స్' కు, ఒకనాడు పొలం గట్ల మీద తినే 'సద్ది'కి మధ్య ఉన్న అంతరాన్ని,




అనుబంధాన్ని ఈ కవిత అద్భుతంగా ఆవిష్కరిస్తుంది.
భార్య ప్రేమగా బాక్స్ కట్టిస్తే, లంచ్ టైంలో దాన్ని తెరిచినప్పుడు.. "నే వండిన కూరకు నీ మగ చెయ్యి తగిలి / మరింత కమ్మగా ఉన్నదండీ" అని ఆమె అన్న మాటల్లోని దాంపత్య మాధుర్యాన్ని కవి పట్టుకున్నారు.
అదే సమయంలో, గతాన్ని తలుచుకుంటూ.. "బురద కాళ్లతోనే పొలం ఒడ్డు మీద కూచొని / మయ్యర మయ్యర బువ్వ తిన్న జ్ఞాపకం" అంటూ శ్రమజీవుల ఆకలిని, తృప్తిని కళ్ళకు కడతారు. అంతేకాదు, ఉద్యమ కాలంలో అడవిలో అన్నలకు సద్ది మోసుకెళ్లడం "ఒక సాహసం" అని, అది తుపాకీ నీడన తినే "రణ భోజనం" అని చెప్పడం ద్వారా సద్దిని ఒక విప్లవ ప్రతీకగా మార్చారు.
అభివృద్ధి పేరిట విధ్వంసం
పల్లెటూరు అంటే రమ్యమైన ప్రకృతి మాత్రమే కాదు, అది మనుషుల సమూహం. కానీ నేడు "జాతీయ రహదారులు" పల్లె గుండెల్ని చీల్చుతున్నాయి. "ఊరు: జాతీయ రహదారి" కవితలో.. "మనుషులను అటూ ఇటు రానీయకుండా / పల్లెను రెండు దోస వచ్చలుగా చీల్చుతంది" అని రాసిన వాక్యం చదివితే గుండె బరువెక్కుతుంది. ఒకప్పుడు కలిసున్న ఇళ్లు, మనుషులు ఇప్పుడు రోడ్డుకు అటు, ఇటు విసిరేయబడ్డారు. ఊరు "పట్నపు సోకులన్నీ దిద్దుకున్నది" కానీ దాని ఆత్మను కోల్పోయిందని కవి ఆవేదన చెందుతారు. "పెరిగిన ఊరు చిద్రమై విరిగిపోతంది" అనే హెచ్చరిక ఆధునిక సమాజానికి ఒక మేల్కొలుపు.
అదే సమయంలో "సామాన్య శాస్త్రం" కవితలో పల్లెటూరి స్త్రీల శ్రమను, వారి అలంకరణను "అచ్చమైన ఆర్గానిక్ ఈస్తటిక్ ఫార్మేషన్" గా అభివర్ణించడం దేవేందర్ ఆధునిక దృక్పథానికి నిదర్శనం.
చరిత్రకు సాక్ష్యం తెలంగాణ అస్తిత్వం
తెలంగాణ చరిత్రను, ముఖ్యంగా సెప్టెంబర్ 17నాటి పరిస్థితులను "సంలీనం" కవితలో కవి రికార్డు చేశారు. "సంస్థాన రాజ్యం సమస్తం జాతీయతలో ఐక్యం" అంటూనే, నాటి రజాకార్ల అకృత్యాలను, రైతుల సాయుధ పోరాటాన్ని గుర్తుచేస్తారు. "గుత్పల సంఘం నిర్మాణం" నుండి రైతుల చేతుల్లోకి రైఫిళ్లు వచ్చిన వైనాన్ని ఆయన చిత్రించారు.
అలాగే "దక్కన్ పతాకం" కవితలో హైదరాబాద్ నగర విశిష్టతను చాటారు. "ఇది తూర్పు పడమరల నట్టనడిగడ్డ / బహు సంస్కృతుల దక్కన్ పీఠభూమి" అని, ఇక్కడ అన్ని భాషల వారు, మతాల వారు కలిసి జీవించే "సహజీవన" తత్వాన్ని గొప్పగా కీర్తించారు.
రాజ్యాంగమే మా ఆత్మగౌరవం
సమాజంలో అసమానతలను ప్రశ్నించని కవిత్వం వ్యర్థం. "ప్రాతఃస్మరణ" కవితలో దేవేందర్ అంబేద్కర్ ను స్మరిస్తూ.. రాజ్యాంగాన్ని "బానిసత్వపు కట్లు తెంపిన అక్షర ఖడ్గం" అని అభివర్ణించారు. "పుట్టిన పుట్టుక పై నియమావళి ఒకటి / పౌరులందరూ సమానమనే అధికరణం మరొకటి" అంటూ కుల వ్యవస్థపై తిరుగుబాటు చేశారు. రాజ్యాంగం అనేది కేవలం చట్టం కాదు, అది "మానవ సమానత్వ కొలమానిక" అని ఆయన తేల్చిచెప్పారు.
గూడు ఖాళీ అయిన వేళ...
ఈ పుస్తకంలో అత్యంత ఆర్ద్రమైన కవిత "పిల్లలు ఊరెళ్ళినంకల". సెలవులకు వచ్చిన మనవలు, మనవరాళ్లు తిరిగి వెళ్లిపోయాక, ఆ ఇల్లు, ఆ తాతయ్య మనసు ఎలా ఉంటుందో ఇందులో చెప్పారు. "చెట్టు మీంచి చిలకలన్నీ ఎగిరిపోయినట్లు / మనసంతా ఆకురాలిన శిశిరం" అనే ఒక్క వాక్యం చాలు, ఆ ఒంటరితనాన్ని చెప్పడానికి. పిల్లలు ఉన్నప్పుడు ఇల్లంతా సందడి, ఇప్పుడు "తెల్లని గోడలన్నీ రంగు చిత్రాల ఎదిరిచూపులు". ఈ కవిత ప్రతి వృద్ధుడి అంతరంగ ఆవిష్కరణ.
అన్నవరం దేవేందర్ "అట్లనే" కేవలం కవితల సంపుటి కాదు. ఇది మన కాలపు చరిత్ర. ఇందులో కనిపించే పాత్రలు మనకు తెలిసినవే. ఆ యాస మనదే. ఆ బాధ మనదే. ఆ జ్ఞాపకం మనదే. "సహజాతి సహజ శ్రమ జీవన చేతనలు" నిండిన ఈ పుస్తకం, తెలుగు సాహిత్యంలో ఒక మైలురాయిగా నిలుస్తుంది. జీవితాన్ని "అట్లనే" స్వీకరించగల ధైర్యం, ప్రేమిచగల గుండె ఉన్న ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం ఇది.

**భూక్య గోపి నాయక్**
**99891 59196**

**ప్రతుల కొరకు:**
**అన్నవరం దేవేందర్**
**9440764379 కు**
**Rs.125 / ఫోన్ పే చేసి , చిరునామా తో పాటు స్క్రీన్ షాట్ వాట్సప్ చేయాలి.**

### ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన

# సమాజ్వాది పార్టీ నాయకులు..



**మొయినాబాద్ మహా:** జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొని మున్సిపాలిటీలపై బీఆర్ఎస్ జెండా ఎగరవేయాలని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మొయినాబాద్ మున్సిపాలిటీకి చెందిన సమాజ్వాది పార్టీ మండల మాజీ అధ్యక్షుడు చేవెళ్ల ప్రభుచరణ్, నాయకులు, కార్యకర్తలతో కలిసి బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకొని మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరవెయ్యాలని నాయకులు, కార్యకర్తలకు ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అక్రమాలు అన్యాయాలను అరికట్టాలంటే మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు తగిన గుణపాఠం చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల్లో నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేస్తే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు అధిక మెజారిటీతో గెలుపొందుతారని, ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్కేపల్లి బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు పెంద్యాల శ్రీనివాస్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ కుమ్మరి రాము, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సీ.హెచ్. దామోదర్ రెడ్డి, ఉద్యమకారులు ఈదులకంటి రవీందర్, మాజీ ఉపసర్పంచ్ విగ్నేష్, బత్తుల రాజేష్, ఈదులకంటి మహేందర్, దప్పు కరంచంద్, ఎండీ.యూసుఫ్, బొట్టు రాకేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్


## మున్సిపాలిటీలో రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులు





**షాద్‌నగర్, మహా:** షాద్ నగర్ మున్సిపాలిటీ అంటేనే ఎన్నెన్నో సమస్యలు.. పరిష్కారాల కోసం ఎదురుచూపులు.. ఎప్పుడూ ఏదో అవసరం.. అవసరాన్ని తెచ్చే నాయకత్వం అత్యవసరం.. అందుకే ప్రస్తుత ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమస్యలపై యుద్ధం మొదలు పెట్టారు.. పరిష్కారాలకు సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలో ఆదివారం రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం 10 వార్డులలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్లు, అంతర్గత కాలువల పనులు ఇందులో ఉన్నాయి. వార్డుల వారీగా తీసుకుంటే పట్టణంలోని 27వ వార్డులో రూ. 60 లక్షలు, 15వ వార్డులో 25 లక్షలు, నాలుగవ వార్డులో 50 లక్షలు, 18వ వార్డులో 50 లక్షలు, 17వ వార్డులో 25 లక్షలు, 19వ వార్డులో 25 లక్షలు, ఏడవ వార్డులో కోటి రూపాయలు, 8వ వార్డులో 40 లక్షలు, పదవ వార్డులో కోటి రూపాయలు, ఒకటో వార్డులో 50 లక్షలు వెచ్చించి ఈ పనులను చేపడుతున్నారు. ఆదేవిధంగా కీర్తి అపార్ట్మెంట్ సమీపంలో అంతర్గత కాలువ నిర్మాణానికి కోటి 50 లక్షలు కేటాయించారు. ఆయా వార్డుల్లో యుద్ధప్రాతిపదికన పనులు మొదలు పెట్టడంతో కాలనీ వాసుల నుంచి హర్షం వ్యక్తం అవుతుంది. వార్డుల వారీగా ప్రాధాన్యత పద్ధతిలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఎట్టి పరిస్థితుల్లో ఆపేది లేదని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శంకుస్థాపన సందర్భంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వరుసక్రమంలో ఈ కార్యక్రమాలు చేపట్టిన ఆయన అనంతరం మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందే మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని తాను హామీ ఇచ్చానని, ఇచ్చిన హామీ ప్రకారం ఈ పనులు చేపడుతున్నానని ఆయన వెల్లడించారు. పురపాలిక ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతి వాడు కూడా ఆదర్శవంతంగా తయారు చేయడమే తన లక్ష్యమన్నారు. ఆయా వార్డుల మాజీ కౌన్సిలర్లు, నాయకులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** రథసప్తమి సందర్భంగా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలోని చారిత్రాత్మక శ్రీ అమ్మపల్లి సీతారామచంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఈ వేడుకల్లో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హాజరయ్యారు. కల్యాణోత్సవంలో సీతారాముల పవిత్ర కల్యాణాన్ని భక్తిశ్రద్ధలతో కలా తిలకించారు. అనంతరం గర్భాలయంలోమూలమూర్తులను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రథసప్తమి వంటి పవిత్రమైన రోజున అమ్మపల్లి రామచంద్ర స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనడం తమ భాగ్యము. నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆ ఆ సీతారామచంద్ర మూర్తిలను ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## గ్రామీణ ప్రాంతాల్లో జరిగే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక

### ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్ మహా ;** శంషాబాద్ జోన్ పరిధిలోని హామీదులానగర్ గ్రామంలో మల్లన్న స్వామి ఆలయంలో మల్లికార్జునస్వామి కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతు. గ్రామీణ ప్రాంతంలో జరిగే జాతరలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గణేష్ గుప్తా, మాజీ వైస్ చైర్మన్ గోపాల్ యాదవ్, సొసైటీ చైర్మన్ దవణాకర్ గౌడ్, మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, రాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## జహంగీర్ పీర్ దర్గాను సందర్శించిన మంత్రి మొహమ్మద్ అజరుద్దీన్


### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి సందర్శన



**షాద్ నగర్. మహా:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని కొత్తూరు మండలం హజరత్ జహంగీర్ పీర్ దర్గాను మంత్రి మొహమ్మద్ అజరుద్దీన్ సందర్శించుకున్నారు. మంత్రి మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన హజరత్ జహంగీర్ పీర్ దర్గా ఎంతో పవిత్రమైందని ఇక్కడికి రావడం ఎంతో సంతోషంగా ఉందని ఇక్కడి అభివృద్ధి గతం గతహా ఆ ప్రస్తావన లేకుండా జరగబోయేది చేసుకుంటూ చక్కగా అభివృద్ధి చేసుకుందామని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ స్పష్టం చేశారు. పటాన్ చెరువు కాంగ్రెస్ నాయకుడు రామ్మోహన్ న్యాజ్ సందర్భంగా మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్ అదేవిధంగా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డిలతో కలిసి బాబాను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అజారుద్దీన్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ.. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తో కలిసి దర్శించుకోవడం జరిగిందని ఇక్కడ అభివృద్ధి గురించి అసెంబ్లీలో పలు సందర్భాల్లో తనకు విజ్ఞాపన పత్రాలు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శంకర్ కోరుకున్న విధంగా ఇక్కడ అభివృద్ధి జరుగుతుందని గతంలో ఏం జరిగిందో తనకు తెలియదని ఇప్పుడు కొత్తగా అభివృద్ధిని మొదలు పెడదామని మంత్రి అజహారుద్దీన్ అన్నారు. భక్తులు ఎన్నో కోర్కెలతో బాబా వద్దకు వచ్చి ముక్కులు చెల్లించుకుంటానని వారందరికీ శుభం జరుగుతుందని తాను కూడా మొదటిసారి ఇక్కడికి రావడం జరిగిందని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఎమ్మెల్యే శంకర్ అన్న ఇక్కడ ఎమ్మెల్యేగా ఉన్నారని ఆయన ఎప్పుడూ ఇక్కడ పోటీ చేసిన గెలిపించాలంటూ మంత్రి విజ్ఞప్తి చేయడం విశేషం. ఎమ్మెల్యే శంకరన్న కోరుకున్న విధంగా దర్గాను అభివృద్ధి చేస్తానని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం మంత్రిని పలువురు భక్తులతో పాటు స్థానికులు ఘనంగా సన్మానించారు.

# భారత రాజ్యాంగంలో ఓటు హక్కు విలువైనది

- **దేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు**
- **యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి**
- **ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి**




**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** భారత రాజ్యాంగం దేశంలోని ప్రతి ఒక్క పౌరునికి ఓటు హక్కు కల్పించడం జరిగిందని, ఓటును వినియోగించుకోవడం పౌరుడు హక్కు అని ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజన్ అధికారి అనంతరెడ్డి ఆధ్వర్యంలో, 16వ జాతీయ ఓటర్ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆనంద్ రెడ్డి, ఎమ్మార్వో సునీత రెడ్డితో కలిసి, ఖానాపూర్ లోని రెవెన్యూ డివిజన్ కార్యాలయం నుంచి ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కు పై ఉద్యోగులు, విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. ఆర్డీఓ మాట్లాడుతూ దేశంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు, ఓటు హక్కు ద్వారా ఎన్నిక చేసుకున్న ప్రభుత్వం వెంటనే అధికారం చేపడుతోందని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని మించిన రాజ్యాంగం మరో దేశానికి లేదని గుర్తు చేశారు. ఈ తరుణంలో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని యువతకు పిలుపునిచ్చారు.

# ముస్తాబైన బాకారం ప్రాథమిక ఉన్నత పాఠశాల

### సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్




**మొయినాబాద్ మహా:** మొయినాబాద్ మండలం బాకారం జగీర్ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా రంగులకు నోచుకోని ప్రభుత్వ పాఠశాలకు గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ ఉపసర్పంచ్ సుభాష్ చంద్రబోస్ రెడ్డి వార్డు సభ్యులతో కలిసి ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేసి ముస్తాబ్ చేసారు. బాకారం జాగీర్ గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలను మరింత అభివృద్ధి చేయాలని ఆలోచనతో ఉన్నానని ఆయన తెలిపారు. దీంతో నూతన సర్పంచిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం మొదటి ప్రాధాన్యతగా ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేసే కార్యక్రమాలు ఆయన చేపట్టారు.గతంలో స్కూల్ భవన నిర్మాణాలు చేపట్టినప్పుడు వేసిన రంగులు, స్కూల్ భవనాలు శిథిలావస్థలకు చేరుకున్నప్పటికీ ఏనాడు కూడా రంగులకు నోచుకోలేదు. బాకారం సర్పంచిగా ఎన్నికైన కొన్ని రోజులకే మొదటి ప్రాధాన్యతగా గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజల సహకారంతో యుద్ధ ప్రాతిపదికన సర్పంచ్ పట్టుదలతో స్కూల్ భవనాలకు రంగులు వేసి ముస్తాబ్ చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలను రంగులతో ముస్తాబై జాతీయ పండుగ సందర్భంగా గణతంత్ర దినోత్సవం వేడుకలకు ముందుగానే స్కూల్ భవనాలను ముస్తాబు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిన గ్రామ సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డు సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ ప్రజలు నాయకులు, వారిని అభినందించారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చెయ్యాలనే సంకల్పంతో ముందుకు వెళ్తున్నామని భాకారం జాగీర్ గ్రామ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్ స్పష్టం చేశారు.

# కడ్తాల చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం



**ఆమనగల్లు, మహా:** కడ్తాల్ మండల కేంద్రంలో వెలసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 29 నుండి 3 వరకు జరగనున్నాయి. ఈ మేరకు ఆలయ అభివృద్ధి చైర్మన్ పాలాది ఆంజనేయులు స్థానిక మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ్మా రెడ్డితో కలిసి పలువురికి ఆహ్వాన పత్రికలు అందజేశారు.ఆదివారం కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ కు ఆహ్వాన పత్రిక అందజేశారు. వారం రోజులపాటు జరిగే బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఉత్సవాలను జయప్రదము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ రైతు అధ్యక్షుడు జోగు వీరయ్య, మాజీ వార్డు సభ్యులు మూడ అశోక్ నాయకులు పర్వత కుమార్ యాదవ్, క్యామ సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరావేద్దాం

### ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి



**ఆమనగల్లు,మహా:** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం,యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుల్లా పనిచేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు దళపతి గౌడ్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, యూత్ రాష్ట్ర అధ్యక్షుడు శివచరణ్ రెడ్డి, టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఈ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి యూత్ కాంగ్రెస్ నాయకులు సైనికుడిలా కృషి చేయాలన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసుందుకు కార్యకర్తలు సమష్టిగా పని చేయాలన్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ రవికాంత్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి సంతోష్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రమేష్ నాయక్, జిల్లా జాయింట్ సెక్రటరీ క్యామా రాజేష్, ఆయా మండలాల అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, బోసు రవి, ఇమ్రాన్ బాబా, షాబుద్దీన్, కృష్ణ యాదవ్, రాఘవేందర్ మరియు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్గమల్ల జగన్, నాయకులు అబ్దుల్ అలీమ్, సురేష్ నాయక్, ఎన్ఎస్ఈయుఐ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఫరీద్, నాజర్, దేవరశెట్టి మహేష్, కుమార్ గౌడ్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# సీయంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కంది శ్రీనివాస రెడ్డి




**ఆదిలాబాద్ మహా :** పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పేదల వైద్యఖర్చుల నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధినుండి వచ్చిన చెక్కులను ఆదివారం తన క్యాంపు కార్యాలయం ప్రజాసేవాభవన్ లో ఆయన లబ్దిదారులకు అందించారు. మొత్తం 5 లక్షల 35 వేల 5వందల విలువ గల 15 చెక్కులను పంపిణీ చేసారు. సీయంఆర్ ఎఫ్ సహాయం కోసం తన క్యాంపు కార్యాలయం లో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసామని ఆసుపత్రుల్లో డబ్బుల పెట్టి వైద్యం చేయించుకున్నవారికి ముఖ్యమంత్రి సహాయ నిధినుండి ఆర్థిక సాయంకోసం దరఖాస్తు పెట్టుకోవచ్చన్నారు. తన క్యాంపు కార్యాలయం ద్వారా ఇప్పటి వరకు 2 కోట్ల 38 లక్షల విలువ గల సీయంఆర్ ఎఫ్ చెక్కులు అందించినట్టు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు , డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావు, కొండా గంగాధర్ , కోలా నర్సింలు, అల్చేట్టి నాగన్న, సుధాకర్ గౌడ్, గణపతి రెడ్డి, రవీందర్ రెడ్డి,షకీల్, అశోక్ రెడ్డి మల్లారెడ్డి, రకేష్ రెడ్డి, ప్రభాకర్, వేణుగోపాల్, శివప్రసాద్, సంటెన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి..

- మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ
- శ్రీ శివ సాయి హై స్కూల్లో ఘనంగా 25వ వార్షికోత్సవ వేడుకలు..



**మొయినాబాద్ మహా:** విద్యార్థులకు సృజనాత్మక నాణ్యమైన విద్యను అందించినప్పుడే విద్యార్థులు అభివృద్ధి చెందేందుకు వీలుంటుందని, మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐపీఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ లు పేర్కొన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామ పరిధిలో శ్రీ శివ సాయి హై స్కూల్ 25వ వార్షికోత్సవ కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పాఠశాల కరస్పాండెంట్ గోపాలరావు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి విద్యార్థులు రేపటి భావిభారత పౌరులుగా తీర్చిదిద్దవలసిన బాధ్యత పాఠశాల యాజమాన్యంపై ఆధారపడి ఉంటుందని, అన్నారు. డబ్బేకు ప్రాధాన్యత ఇస్తూ.. నడుపుతున్న పాఠశాలలకు చమర గీతం పాడి. విద్యార్థుల భవిష్యత్తు కొరకు పాటుపడవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. తను శ్రీ శివ సాయి పబ్లిక్ పాఠశాలకు 13సార్లు వచ్చి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొన్నడం నాకు ఎంతో గర్వకారణమని, సబిత ఇంద్రారెడ్డి అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారి జేడి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వాలు పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించి. విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే బాధ్యతను తీసుకోవాలని జేడీ లక్ష్మీనారాయణ తెలిపారు. మారుమూల గ్రామంలో పేద విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యాలను అభినందించారు. తను ఈ కార్యక్రమానికి హాజరు కావడం తను చిన్ననాటి పాఠశాలల్లో చదువుకున్న విద్య గుర్తుకొస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, బీజపురం సుమలత, బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న సతీష్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దారెడ్డి వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త నరసింహారెడ్డి, ముదిగొండ రవి యాదవ్, షాబాద్ శ్యామ్ రావు, కొత్త మాణిక్ రెడ్డి, స్కూల్ ప్రిన్సిపల్ పల్లగొల్ల కృష్ణ యాదవ్, స్థానిక నాయకులు మరియు ప్రగతి రిసార్ట్స్ జీవీ.కే రావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు పాఠశాలలో మంచి మార్కులు ర్యాంకులు సాధించిన వారికి బహుమతులను అందించారు.

# బీసీల వ్యతిరేక పార్టీలు కాంగ్రెస్, బిజెపిలను ఓడించండి

### మున్సిపాలిటీ ఎన్నికలలో బీ.ఎస్.పీ. అభ్యర్థులను ఆదరించండి



**మంచిర్యాల, మహా :** బీసీల 42 శాతం వ్యతిరేక పార్టీలు అయినటువంటి కాంగ్రెస్, బిజెపిలను ఓడించండని బీఎస్పీ రాష్ట్ర కోఆర్డినేటర్, న్యాయవాది నిషాని రామచంద్రం పిలుపునిచ్చారు. ఆదివారం మంచిర్యాలలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జోన్ స్థాయి మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. అనంతరం నస్పూర్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకవైపు బీసీల రిజర్వేషన్ 42 శాతానికి అనుకూలం అంటూనే మరోవైపు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో రెండవ దఫా అసెంబ్లీ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభ లో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేస్తామని హామీ ఇచ్చారని వెల్లడించారు. ఈ మాట ఇచ్చి రెండు సంవత్సరాలు పూర్తయిన బీసీ కుల గణన చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో కూడా అమలు చేయలేదని ఆయన మండిపడ్డారు. కేంద్రంలో అధికారం ఉన్న బీజేపీ బీసీల 42 శాతం రిజర్వేషన్ లకు వ్యతిరేకం అని అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ పాలన లో ఎన్నికల హామీలు ఇంకా పూర్తి గా అమలు చేసే దిక్కు లేదన్నారు.తెలంగాణ లో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హయాంలో దళితుల పై దాడులు జరుగుతున్నాయి అన్నారు. దళిత యువకులు లాకప్ డెత్ లు కూడా జరుగుతున్నాయని వెల్లడించారు. దళిత మహిళాలు మానభంగాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. కేంద్రం లో అధికారం లో ఉన్న బీజేపీ రాజ్యాంగం ను రద్దు చేసి బహుజనులను బానిసలుగా చేయడానికి కుట్ర చేస్తుందని ఆరోపించారు. రానున్న మున్సిపల్ ఎన్నికలో బీజేపీ కాంగ్రెస్ తెరాస లను ఓడించి బీఎస్పీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు.
బీసీ లకి ఇప్పుడున్న 27 శాతం రిజర్వేషన్ లు అమలు కావడానికి బీఎస్పీ పోరాటమే కారణమని అన్నారు. వీపీ సింగ్ ప్రధాని గా ఉన్నపుడు బీఎస్పీ వ్యవస్థాపకులు మాన్యవర్ కాన్షిరాం మండల్ కమిషన్ అమలు కోసం అలుపెరుగని పోరాటం చేసి రోజు కు 5000 మంది బీఎస్పీ కార్యకర్తలను జైలుకు పంపిన జనక లేదని పేర్కొన్నారు. బీసీ లకు జనాభా ప్రకారం రాజ్యాధికారం బీసీ లకు సామాజిక న్యాయం బీఎస్పీ తోనే సాధ్యం అని అన్నారు. ఈ సమావేశం లో జోన్ ఇంచార్జ్ లు అడ్వకేట్ నీరడి ఈశ్వర్, గైని గంగాధర్, కాదసి రవీందర్, జిల్లా ఇంచార్జ్ లు దాగం శ్రీనివాస్, నాగుల కిరణ్ బాబు, జిల్లా అధ్యక్షులు ముల్కల రాజేంద్ర ప్రసాద్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు బొల్లంపెల్లి సంపత్ కుమార్, ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు దుర్గం తుకారాం, నిజామాబాదు జిల్లా అధ్యక్షులు సింగాడే పాండు, నిర్మల్ జిల్లా ఇంచార్జ్ లక్ష్మి, జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ జగన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# భారతదేశంలో "ఓటు హక్కు" ఆయుధం

### బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్



**మంచిర్యాల, మహా :** భారతదేశంలో "ఓటు హక్కు" ఆయుధమని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ భవన సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకొని భారత ఎన్నికల సంఘం కమీషనర్ జ్ఞానేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు, జిల్లా విద్యాశాఖ అధికారి యాదయ్య, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్, ప్రోగ్రాం అధికారి ప్రసాద్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ 1950 జనవరి 25 నాడు ప్రలోభాలకు తావు లేకుండా ఎన్నికలు సంఘం స్థాపించడం జరిగిందని తెలిపారు. ప్రపంచంలోనే మన దేశం అతి పెద్ద ప్రజాస్వామ్యం కలిగి ఉందని అన్నారు. మనదేశంలో వేలు మీద పడే సిరా చుక్క ద్వారా మాత్రమే ప్రభుత్వాలు మారతాయని,18 సంవత్సరాలు నిండిన యువ ఓటర్లు ఓటు నమోదు చేసుకొని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఇలా ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు తమ ఓటు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఒక్క ఓటుతో గెలుపు, ఓటములు స్థానాలు మారుతాయని తెలిపారు. యువ ఓటర్లు తమ స్నేహితులు, బంధువులు, కుటుంబ సభ్యులు ఖచ్చితంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో అర్హత గల ఓటర్లు ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. అనంతరం 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని "నా భారతదేశంనా ఓటు" అనే నినాదంతో అధికారులు, సిబ్బందితో ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకున్న సీనియర్ సిటిజన్స్, యంగ్ ఓటర్స్, దివ్యాంగ ఓటర్లు, ఓటు హక్కు నమోదు చేయడానికి కృషి చేసిన ఉత్తమ బూత్ స్థాయి అధికారులు, స్వీప్ నోడల్ ఆఫీసర్, ఓటు హక్కు వినియోగంపై ప్రచారం చేసిన కళాజాత బృందాన్ని, లక్షెట్టిపేట, హాజీపూర్ తహసిల్దార్లను శాలువాతో సత్కరించి జ్ఞాపికలు, ధ్రువపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌లో భారీ చేరికలు

## 21, 41వ వార్డుల నుండి కంది శ్రీనివాస రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిక

### కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించిన కంది శ్రీనివాస రెడ్డి.. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యమని వెల్లడి

**ఆదిలాబాద్ మహా :** మున్సిపల్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేద్దామని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం ప్రజా సేవాభవన్ లో జరిగిన చేరికల కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. 21వ వార్డు క్రాంతినగర్, తిలక్ నగర్ నుండి జగడం లక్ష్మణ్ ఆధ్వర్యంలో, 41వ వార్డు నుండి అనిల్, సిరాజ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. మున్సిపల్ ఎన్నికల ముంగిట పార్టీలోకి చేరికలు జరగడం మంచి పరిణామమన్నారు. ఇంత మంది చేరికతో పార్టీ కి వెయ్యి ఏనుగుల బలమిచ్చిందన్నారు. 40 వార్డుల్లో గెలిచి కాంగ్రెస్ పార్టీ సత్తా ఏంటో ప్రతిపక్షాలకు తెలియచేయాలన్నారు. ఇప్పటికే సర్పంచ్ ఎన్నికల్లో దాదాపు 60శాతానికి పైగా స్థానాలు గెలుచుకున్నామని అదే ఊపుతో రెట్టించిన ఉత్సాహంతో మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పని చేద్దామన్నారు. .కాంగ్రెస్ ప్రభుత్వం పేదల కోసం ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత కరెంట్, 500 లకు గ్యాస్ సిలిండర్ ,రేషన్ కార్డులు, సన్నబియ్యం లాంటివెన్నో అందిస్తుందన్నారు. మరొక శుభవార్త అంటూ ప్రతీ మహిళకు నెలకు 2500 రూపాయల పథకం త్వరలో రాబోతుందన్నారు. సీయం రేవంత్ రెడ్డి దీనిని త్వరలో ప్రారంభించబోతున్నారంటూ చెప్పారు.అందుకే ఎన్నో మంచి పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు,మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ సంతోష్ రావు , డీసీసీబీ మాజీ చైర్మన్ అడ్డి భోజరెడ్డి, బాలూరి గోవర్ధన్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి శాంతన్ రావు, కొండా గంగాధర్ , కోలా నర్సింలు, అల్చేట్టి నాగన్న, సుధాకర్ గౌడ్, గణపతి రెడ్డి, రవీందర్ రెడ్డి,షకీల్, అశోక్ రెడ్డి మల్లారెడ్డి, రకేష్ రెడ్డి, ప్రభాకర్, వేణుగోపాల్, శివప్రసాద్, సంటెన్నతదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ పమేలా సత్పతికి విశిష్ట అవార్డు

### ఎన్నికల నిర్వహణలో కరీంనగర్‌కు రాష్ట్ర స్థాయి గౌరవం




**కరీంనగర్ మహా :** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వేడుకల్లో కరీంనగర్ జిల్లాకు మరో అరుదైన గౌరవం దక్కింది. ఎన్నికల నిర్వహణలో వినూత్న విధానాలు, ఓటర్ల అవగాహన కార్యక్రమాలు, సిబ్బంది శిక్షణ-సామర్థ్యాభివృద్ధి రంగాల్లో చూపిన అసాధారణ ప్రతిభకు గాను కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని రాష్ట్ర స్థాయి అవార్డు వరించింది. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని స్వీకరించారు. కలెక్టర్ పమేలా సత్పతి దిశా నిర్దేశంలో జిల్లా ఎన్నికల యంత్రాంగం చేపట్టిన సమగ్ర శిక్షణ కార్యక్రమాలు, ఎన్నికల నిబంధనలు-విధివిధానాల పై సిబ్బందికి ఇచ్చిన స్పష్టమైన అవగాహన, పోలింగ్ ప్రక్రియలో పారదర్శకతకు తీసుకున్న చర్యలు ఈ అవార్డుకు ప్రధాన కారణాలుగా నిలిచాయి. ఎన్నికల ప్రక్రియలో కీలక బాధ్యతలు నిర్వహించే ఎన్నికల అధికారులు, సహాయక అధికారులు, పోలింగ్ సిబ్బంది, పరిశీలకులకు వ్యవస్థబద్ధమైన శిక్షణ ఇవ్వడంతో పాటు వారి నైపుణ్యాలను మెరుగుపరచడంపై ప్రత్యేక దృష్టి సారించారు. అదే సమయంలో, వినూత్న ఓటర్ల అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజాస్వామ్యంపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేసింది. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, "జిల్లా యంత్రాంగం, ఎన్నికల అధికారులు, సిబ్బంది అందరి సమష్టి కృషి వల్లే ఈ అవార్డు సాధ్యమైంది" అని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన ప్రతి అధికారికి ఆమె అభినందనలు తెలిపారు. ఈ అవార్డు కరీంనగర్ జిల్లా ఎన్నికల యంత్రాంగం ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి, సుశిక్షిత సిబ్బందితో నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించగల సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచిందని అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## ప్రథమ చికిత్స సంఘం కార్యాలయంలో దొంగతనం



**మందమర్రి, మహా :** మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధి ప్రథమ చికిత్స సంఘం కార్యాలయంలో ఆదివారం దొంగతనం జరిగినట్లు సంఘం సభ్యులు గుర్తించారు. పట్టణంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి కార్యవర్గ సమావేశం నిర్వహించుకోవడానికి ఆదివారం సభ్యులు కార్యాలయానికి వెళ్ళగా తాళం, తలుపులు పలుగగొట్టిన దృశ్యాలను చూసి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మందమర్రి ఆర్ఎంపి, పిఎంపి సంఘం అధ్యక్షులు కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ మందమర్రి పట్టణంలో ఆర్ఎంపి, పిఎంపి లు ప్రజలకు ఎంతగానో సహాయ సహకారాలు అందిస్తున్నారని తెలిపారు. అలాంటి మా కార్యాలయంలో 20 వేల రూపాయల విలగల సామాగ్రిని దొంగిలించడం పట్ల ఆయన విచారణ వ్యక్తం చేశారు. దొంగతనం జరిగిన ఉదాంతం గురించి స్థానిక ఎస్సై గోపతి నరేష్‌కు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.

# మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

- మైనార్టీలంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలి..
- మైనారిటీలతో మా తండ్రి జగపతిరావుకు అత్యంత సన్నిహిత్యం ఉండేది..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్ మహా:** మైనార్టీల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మైనార్టీలంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఆదివారం రాత్రి 32 డివిజన్ హుస్సేన్ పురలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ కార్యాలయాన్ని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి డివిజన్ కాంగ్రెస్ నాయకుడు ఎం ఏ అహ్మద్ నవీద్ తో కలిసి రాజేందర్ రావ్ ప్రారంభించారు. అంతకుముందు రాజేందర్ రావ్ వారితో కలిసి నాకా చౌరస్తా నుంచి ర్యాలీగా 32వ డివిజన్ హుస్సేన్ పురకు తరలివచ్చారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మైనార్టీ సోదరులకు ప్రజలకు అభివాదం తెలుపుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజేందర్రావు మాట్లాడుతూ మా తండ్రి మాజీ ఎమ్మెల్యే జగపతిరావుతో మైనార్టీ సన్నిహిత సంబంధాలు ఉండేవని మైనార్టీల సంక్షేమానికి జగపతిరావు కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా వ్యవహరించిన కాలంలో జగపతిరావు కరీంనగర్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దారని తెలిపారు. కరీంనగర్లో గల్లి గల్లికి వెళ్లిన జగపతిరావు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రత్యక్షంగా కనిపిస్తున్నాయని తెలిపారు. జగపతిరావు ఆశయాల సాధనకు నిరంతరం పాటు పడుతున్నానని కరీంనగర్ ప్రజల బాగోగుల కోసమే నిరంతరం తపన పడుతున్నానని రాజేందర్ రావు చెప్పారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సమద్ నవాబ్ మా తండ్రి జగపతిరావుకు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు. ఆయన కుమారుడు నవీద్ కు ప్రజల్లోనూ మంచి పేరు ఉందని డివిజన్ ప్రజలు ఆదరించాలని రాజేంద్రావు కోరారు. కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మైనార్టీలంతా గెలిపించాలని తద్వారా మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డివిజన్ నాయకులు మైనార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైనది

### వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ మహా ;** ప్రజాస్వామ్యంలో ఓటు ఎంతో కీలకమైందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని హనుమకొండ అదాలత్ సర్కిల్ లోని డీఈఓ కార్యాలయం వద్ద నుండి కలెక్టరేట్ వరకు చేపట్టిన ర్యాలీని కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ర వి, ఆర్డీవో రాథోడ్ రమేష్, తదితరుల సమక్షంలో ఎమ్మెల్యే జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, యువత, అధికారులు, వివిధ పార్టీల ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీ హనుమకొండ కలెక్టరేట్ వరకు ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు అనేది ప్రజాస్వామ్యానికి ప్రాణం వంటిదని, ప్రతి ఓటు ఎంతో విలువైనదని అన్నారు. పల్లె నుండి పట్నం దాకా ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఓటు అనే ఆయుధాన్ని సరైన పద్ధతిలో వినియోగించుకోవాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు. ఓటు హక్కు ప్రాముఖ్యత, ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేస్తూ తెలంగాణ సాంస్కృతిక కళాకారులు గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఇ వి. శ్రీనివాస్ రావు, కాజీపేట, హనుమకొండ తహసిల్దార్లు రాజు, రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, ఇతర అధికారులు, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

## శరవేగంగా వేములవాడ తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి పనులు

### పనులను స్వయంగా పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**వేములవాడ మహా :** వేములవాడ పట్టణ అభివృద్ధిలో కీలకమైన తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా రాజన్న భక్తులు, వేములవాడ పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న ఈ బ్రిడ్జి నిర్మాణం ఇప్పుడు సాకారం అవుతుండటంతో స్థానికుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బ్రిడ్జి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, ఆదివారం స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ అధికారులతో కలిసి నిర్మాణ పనులను స్వయంగా పరిశీలించారు.పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతలో ఎలాంటి రాజీ పడకుండా, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ బ్రిడ్జి పూర్తయితే వేములవాడ పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు గణనీయంగా తగ్గడంతో పాటు, రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు రాకపోకలు మరింత సులభంగా మారనున్నాయి. అలాగే తిప్పాపూర్, పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ బ్రిడ్జి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది. వేములవాడ అభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రజలకు ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు.




## గవర్నర్ చేతుల మీదుగా వరంగల్ జిల్లా కలెక్టర్ కు రాష్ట్ర స్థాయి అవార్డు

**వరంగల్ మహా;** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక అవార్డు అందుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల నిర్వహణలో భాగంగా ఓటర్లను ఆకర్షించే విధంగా, గ్రీన్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, వినూత్నంగా ఓటర్ అవగాహన కార్యక్రమాల అమలు ద్వారా ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచినందుకు గాను ఈ రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ జిల్లాకు లభించింది.




### జనగామ కలెక్టర్ కు గవర్నర్ చేతుల మీదుగా

## రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు

**జనగామ మహా;** 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని 2025 సంవత్సరానికి గాను ఎన్నికల నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అధికారుల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి నిన్న శనివారం ప్రకటించారు. ఇందులో జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ 'శిక్షణ, సామర్థ్య పెంపు' (ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్) విభాగంలో ఈ అవార్డును దక్కించుకున్నారు. ఆదివారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో జరిగిన రాష్ట్రస్థాయి వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ అవార్డును అందుకున్నారు.

# వందేమాతర గీతం భారత దేశానికి గర్వ కారణం

### కేయూలో ఘనంగా వందేమాతరం150వ వార్షికోత్సవం.. కేయూలో ఉపన్యాస, వ్యాసరచన పోటీలు





**హన్మకొండ మహా;** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, కాకతీయ విశ్వవిద్యాలయం లో వందేమాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం సెనేట్ హాల్ లో విద్యార్థుల కోసం వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించింది. వందేమాతరం - భారత దేశానికి గర్వ కారణం" అనే అంశం పై జరిగిన ఈ పోటీలలో కేయూ పీజీ కళాశాలలోని అన్ని విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ దేశభక్తిని, ప్రతిభను చాటుకున్నారు. చాలా తక్కువ సమయం లోనే ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడిందనీ డా రాధిక, కార్యక్రమ కో ఆర్డినేటర్ తెలిపారు. విద్యార్థులు భారత జాతీయ గీతం యొక్క చారిత్రక, సాంస్కృతిక ప్రాముఖ్యతను లోతుగా విశ్లేషిస్తూ తమ ఆలోచనలను వ్యక్తపరిచారు. ఇది విశ్వవిద్యాలయం జాతీయ వారసత్వాన్ని గౌరవించే కట్టుబాటును ప్రతిబింబించిందనీ ప్రో మామిడాల ఇస్తారి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ గా ప్రొఫెసర్ ఇస్తారి మామిడాల, డీన్ స్టూడెంట్ అఫైర్స్ వ్యవహరించగా, డాక్టర్ రాధిక, యువ సంక్షేమ అధికారి సమన్వయకర్తగా బాధ్యతలు నిర్వర్తించారు. పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రొఫెసర్ జి. రామేశ్వరం, రిటైర్డ్ ప్రొఫెసర్, డాక్టర్ బి. సంజీవరావు, రిటైర్డ్ ప్రొఫెసర్, జీడీసీ హన్మకొండ వ్యవహరించి వారి విలువైన సమయాన్ని కేటాయించి విద్యార్థులను ప్రోత్సహించారు. విజేతల పేర్లు జనవరి 26, 2026న జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో ప్రకటించి బహుమతులు విశ్వవిద్యాలయం ప్రధాన జెండా ఆవిష్కరణ వేదిక వద్ద, గౌరవ వైస్‌చాన్సలర్ రిజిస్ట్రార్ సమక్షంలో అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో దేశభక్తి, విద్యా ప్రతిభ, సాంస్కృతిక గర్వాన్ని పెంపొందించడంలో విశ్వవిద్యాలయం కట్టుబాటును మరోసారి స్పష్టంగా చూపించింది.

# జిల్లాలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం






జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ వాజ్పేయి, కేయూ రిజిస్ట్రార్,అదనపు కలెక్టర్

**వరంగల్ మహా;** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లాలో విస్తృత స్థాయిలో ఓటరు అవగాహన కార్యక్రమాలతో పాటు పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు. బల్దియా కార్యాలయం నుండి ఐఎంఈ హాల్ వరకు ర్యాలీలు నిర్వహించగా, విద్యార్థులతో కలిసి ఎంజీఎం సర్కిల్ వద్ద మానవహారం, ఫ్లాష్‌మాబ్ కార్యక్రమాలు చేపట్టి ఓటు ప్రాముఖ్యతను తెలియజేస్తూ స్లొగన్స్, ప్లే కార్డుల ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ వాజ్పేయి, కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రం, అదనపు కలెక్టర్ జి. సంధ్యారాణి, ఆర్డీవో వరంగల్ సుమ, స్వీప్ నోడల్ అధికారి, డీఎస్డీవో భాగ్యలక్ష్మి పాల్గొని ఓటు యొక్క ప్రాముఖ్యతను వివరించారు.గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో, ఓటరు అవగాహన కార్యక్రమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో ఓటు హక్కు ప్రాధాన్యతపై చైతన్యం కల్పించినందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కు ఆదివారం రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ చేతుల మీదుగా విశిష్ట పురస్కారం అందుకోనున్నారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు తెలిపింది. కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ వి రామచంద్రం ముఖ్య అతిథిగా పాల్గొని 16వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 1950లో జాతీయ ఎన్నికల సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని, దాని పురస్కారంగా 2011 నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25ను జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ ఏడాది "మై ఇండియా మై ఓట్" అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. ఓటు అనేది ప్రజాస్వామ్య విలువలను పెంపొందించే శక్తివంతమైన ఆయుధమని, ఓటుకు అమ్ముకుని వ్యక్తిత్వాన్ని తాకట్టు పెట్టే పరిస్థితులు రావద్దని హెచ్చరించారు.

**అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి మాట్లాడుతూ**


18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావడంలో బీఎల్ఓల పాత్ర కీలకమని, ఓటరు జాబితాలో పొరపాట్లు సరిదిద్దడం, మరణించిన వారి పేర్లు తొలగించడం, చిరునామా మార్పులు నవీకరించడం వంటి పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిషన్ ఆఫ్ ఇండియా సభ్యుడు గణేష్ కుమార్ సందేశాన్ని పీపిటి ద్వారా ప్రజలకు వినిపించారు. అనంతరం సీనియర్ సిటిజన్లను గుర్తించి సన్మానించగా, 18 సంవత్సరాలు నిండిన యువతను కూడా సత్కరించారు. ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి, స్వీప్ నోడల్ ఆఫీసర్, డీఎస్డీవో భాగ్యలక్ష్మి, డీఎంహెచ్ఓ సాంబశివరావు, వరంగల్ తహసీల్దార్ ఇక్బాల్, ఖిలా వరంగల్ తహసీల్దార్ శ్రీకాంత్, ఇన్స్పెక్టర్ కరుణాకర్ రావు, ఎల్‌డీఎం రాజు, ట్రాన్స్‌జెండర్ ప్రతినిధులు పుష్పితాలయం అందించగా, బీఎల్ఓలు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదలకు భరోసా కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం

### 57 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**వరంగల్ మహా;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనవోలు మండల పరిధిలోని 57 మంది అర్హులైన లబ్ధిదారులకు మొత్తం రూ 57, లక్షల 06 వేల 612 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డల వివాహాలు ఆర్థిక భారంగా మారకూడదనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి కీలక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. ఈ పథకాలు పేద, బలహీన వర్గాల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఆడబిడ్డల భవిష్యత్తుకు బలమైన ఆధారంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వము అందిస్తున్న సహాయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ పిల్లల వివాహాలను గౌరవప్రదంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పోలేపల్లి శివశంకర్ రెడ్డి, సర్పంచ్ జెట్టబోయిన రాజు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు యాంకర్ సాంబయ్య, కాంగ్రెస్ నాయకులు మధు గౌడ్, సత్తి రెడ్డి, మార్నేని లక్ష్మణరావు, పెండ్ల సంపత్, రాజిరెడ్డి, తో పాటు మండల, గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## సురాపానకం అతి మధురం

### బీర్ల అయిలయ్య

**యాదగిరిగుట్ట, మహా:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం దాతరపల్లి గ్రామంలో గౌడ్ అన్నలు తమ తాటి చెట్ల వద్దకు వెళ్లేందుకు సౌకర్యంగా ఉండేందుకు రోడ్డును మరమ్మతులు చేసిన సందర్భంగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆ ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గౌడ్ అన్నలు ఏర్పాటు చేసిన స్వాగతాన్ని స్వీకరించిన ఆయన, తాటి వనంలో సంప్రదాయ సురా పానకం (కల్లు)ను స్వీకరించారు. అనంతరం గౌడ్ వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారి సాధకబాధలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గారు పేర్కొంటూ, గౌడ్ అన్నల సంక్షేమానికి అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

**రైతులు జాగ్రత్త గా వుండాలి**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగం గ్రామ పరిధిలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది. ఈ ఘటనలో పులి దాడి చేసి ఓ దూడను చంపిందని గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా బాధిత రైతును ఎమ్మెల్యే ఓదార్చి, ప్రభుత్వం తరపున అన్ని విధాల సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ట్రాప్ కెమెరాల సహాయంతో,డ్రోన్ కెమెరాల సహాయం తో,ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గుర్తించాలని తెలిపారు.

ఫండ్లకు కొంత కేటాయిస్తే మెరుగైన ఆదాయం
స్థిరమైన ఆదాయానికి ఎఫ్‌డీలు తప్పనిసరి
అత్యవసరమైతే తీసుకునేలా సేవింగ్స్‌లోనూ కొంత
ఒకచోట తక్కువ వచ్చినా మరోచోట ఎక్కువ రాబడి
ప్రశాంతమైన జీవితానికి డైవర్సిఫికేషన్ తప్పనిసరి
సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ద్వారా నెలవారీ మొత్తం

# విశ్రాంత జీవనంలోనూ ఫండించొచ్చు!



**స్టాక్ మార్కెట్ పెట్టుబడులంటేనే కాస్త టెన్షన్. ఎందుకంటే ఇక్కడ రాబడుల వెనకాల రిస్కూ ఉంటుంది. వయసులో ఉన్నవారికైతే ఓకే. మార్కెట్లు పడినా కొన్నాళ్లు వేచిచూస్తే మళ్లీ సర్దుకుంటాయి. మరి రిటైరీల మాటేంటి? నెలవారీ ఆదాయంతోనే నెట్టుకురావాల్సిన సీనియర్ సిటిజన్లు ఈ టెన్షన్లతో సుఖవంతమైన జీవితాన్ని ఆస్వాదించటం సాధ్యమా? అలాగని ఎఫ్‌డీలపైనే ఆధారపడితే అంతకంతకూ వడ్డీ రేట్లు తగ్గుతూ పోతున్నాయి. పైపెచ్చు జీవన వ్యయాలు, వైద్యం ఖర్చుల్లాంటివి పెరిగిపోతున్నాయి. మరి విశ్రాంత జీవనం గౌరవప్రదంగా, ఆర్థికంగా స్వేచ్ఛతో సాగించాలంటే దారేంటి? ద్రవ్యోల్బణాన్ని మించి కాకపోయినా బ్యాంకు ఎఫ్‌డీలకన్నా మెరుగైన రాబడి అందించే సాధనాలు ఏమున్నాయి? మ్యుచువల్ ఫండ్స్ వైపు మళ్లొచ్చా? అసలు సీనియర్ సిటిజన్లకు అవి మంచివేనా అనే ప్రశ్నలకు అంత తేలిగ్గా సమాధానాలు దొరకవు. కాకపోతే ఆచి తూచి, సరైన వ్యూహంతో ఎంచుకుంటే సీనియర్ సిటిజన్లకూ ఫండ్స్ ప్రయోజనకరంగానే ఉంటాయనేది నిపుణుల మాట. దాన్ని వివరించే ప్రయత్నమే ఈ వెల్త్ స్టోరీ....**

**ప్రాధాన్యాలు మారుతాయి..**

వయస్సు పెరిగే కొద్దీ ప్రాధాన్యాలు మారుతాయి. యువ ఇన్వెస్టర్లతో పోలిస్తే సీనియర్ సిటిజన్ల ఆర్థిక అవసరాలు, ప్రణాళికలు వేరుగా ఉంటాయి. వారికి రాబడికన్నా తమ పెట్టుబడిని కాపాడుకోవటం ముఖ్యం. క్రమం తప్పకుండా, కచ్చితంగా కొంత మొత్తం ఆదాయంగా చేతికి అందటం అంతకన్నా ముఖ్యం. అది కూడా పెరిగే ధరలను తట్టుకునే భరోసానివ్వాలి. ఆరోగ్యం పరంగానో లేక మరొకటో అత్యవసర పరిస్థితి ఏర్పడితే వెంటనే చేతిలో నగదు ఉండాలి. ఇలా ఒకటా, రెండా.. పెట్టుబడి పెట్టేటప్పుడు ఎన్నో విషయాలు చూసుకోవాలి. మ్యూచువల్ ఫండ్‌స్‌ని సరిగ్గా ఉపయోగించుకోగలిగితే, సంప్రదాయ పెట్టుబడి సాధనాలకు తోడుగా ఉంటూ, ఈ లక్ష్యాలను సాధించుకోవడంలో సహాయకరంగానూ ఉంటాయి.

**సౌకర్యవంతంగా జీవించాలంటే...**

ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో, అద్దెను మినహాయించి తక్కువలో తక్కువగా, ఓ మధ్యతరగతి సీనియర్ సిటిజన్ కుటుంబ ఖర్చులు ఇలా ఉంటున్నాయి...

- కరెంటు, ఇంటి మెయింటెనెన్సు మొదలైనవి: రూ. 8,000-10,000
- నిత్యావసరాలు : రూ. 10,000-12,000
- వైద్యం, ఔషధాల ఖర్చులు: రూ. 5,000-7,000
- ప్రయాణాలు, వ్యక్తిగత అవసరాల ఖర్చులు: రూ. 5,000-6,000
- ఇలా, ఒక మోస్తరు సౌకర్యవంతంగా జీవించాలంటే నెలకు సింపుల్‌గా రూ. 30,000 నుంచి రూ. 40,000 వరకు అవసరమవుతోంది.
- మరికాస్త సౌకర్యవంతంగా ఉండాలంటే (ట్రావెల్, హాబీలు, పని మనుషులు) ఖర్చులు నెలకు రూ. 45,000-60,000 వరకు పెరుగుతాయి.

**ఇంత ఆదాయం రావాలంటే ఎంత దాచిపెట్టాలి?**

రిటైర్మెంట్ తర్వాత కూడా ఖర్చుల కోసం నెలకు రూ. 30,000 నుంచి రూ. 60,000 వరకు అందుకోవాలంటే, అందుకు ఏ స్థాయిలో పెట్టుబడులు ఉండాలి? వార్షికంగా ఎంత మొత్తం రాబడిని ఆశించవచ్చు అనేది మరో ప్రశ్న. సీనియర్ సిటిజన్లకు, పెట్టుబడి భారీగా వృద్ధి చెందడం కన్నా, రాబడిపరమైన భద్రత అవసరం కాబట్టి తక్కువలో తక్కువగా ఏటా 6-7 శాతం రాబడిని ఆశించవచ్చు. దాన్ని బట్టి, పెద్దగా రిస్కులు ఉండని, పోర్ట్‌ఫోలియో డైవర్సిఫికేషన్ ప్రాతిపదికన చూస్తే..

**సీనియర్ సిటిజన్లకు పెట్టుబడి ఆప్షన్లు..**

బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లు, సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీములు - స్థిరత్వం కోసం ఇవి పెట్టుబడులకు భద్రతనిచ్చేలా, రాబడులు అంచనాలకు తగ్గట్లుగా ఉంటాయి. క్రమం తప్పకుండా వడ్డీ ఆదాయం వస్తుంది. కాకపోతే పెరిగే ధరలకు తగ్గ స్థాయిలో రాబడి ఉండకపోవచ్చు. కాబట్టి పోర్ట్‌ఫోలియోలో వీటికి 30-40 శాతం పెట్టుబడిని కేటాయించవచ్చు.

**డెట్ మ్యూచువల్ ఫండ్స్**

వీటిలో వివిధ కేటగిరీలున్నా.. సీనియర్ సిటిజన్లకు ఈ కిందివి అనువైనవిగా ఉంటాయి.

- సంప్రదాయ హైబ్రిడ్ ఫండ్స్
- స్వల్పకాలిక ఫండ్స్
- కార్పొరేట్ బాండ్ ఫండ్స్

వీటిని ఎందుకు పరిశీలించవచ్చంటే, ఇవి ఎఫ్‌డీలతో పోలిస్తే పన్నుల అనంతరం మరింత మెరుగైన రాబడిని అందిస్తాయి. ఎప్పుడు కావాలంటే అప్పుడు నగదు కింద మార్చుకునే (లిక్విడిటీ) వీలుంటుంది. విత్‌డ్రాయల్ సులభతరంగా ఉంటుంది. వీటికి 30-35 శాతం కేటాయించవచ్చు.

**ఎస్‌డబ్ల్యూపీ (సిస్టమాటిక్ విత్‌డ్రాయల్ ప్లాన్) – పొదుపు మొత్తం నుంచి నెలవారీ జీతం**

ఎస్‌డబ్ల్యూపీ అనేది మ్యుచువల్ ఫండ్స్ నుంచి ప్రతి నెలా ఇంత మొత్తాన్ని విత్‌డ్రా చేసుకునేందుకు వీలు కల్పిస్తుంది. దీన్ని పెన్షనో లేదా శాలరీగానో అనుకోవచ్చు. వడ్డీ ఆదాయంతో పోలిస్తే దీనిపై పన్ను ప్రయోజనాలు పొందవచ్చు. ఎంత విత్‌డ్రా చేసుకోవాలనేది ఎప్పటికప్పుడు మార్చుకోవచ్చు. డెట్ లేదా కన్జర్వేటివ్ హైబ్రిడ్ ఫండ్‌స్‌తో కలిపి ఉపయోగించుకోవచ్చు.

**ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ – పరిమిత స్థాయిలోనే, కాకపోతే కీలకం**

సీనియర్ సిటిజన్స్ అయినంత మాత్రాన షేర్లకు పూర్తిగా దూరంగా ఉండాల్సిన పనిలేదు. లార్జ్ క్యాప్ లేదా ఇండెక్స్ ఫండ్స్ లాంటివి ఎంచుకోవచ్చు. పెట్టుబడుల్లో 10-20 శాతానికి మించకుండా ఈక్విటీలకు కేటాయించవచ్చు. దీర్ఘకాలంలో ద్రవ్యోల్బణం నుంచి పొదుపు మొత్తాలను కాపాడుకోవడానికి ఈ ఫండ్స్ ఉపయోగపడతాయి.

**శాంపిల్ రిటైర్మెంట్ పోర్ట్‌ఫోలియో (రూ. 1 కోటి నిధి)**

- బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు + ఎస్‌సీఎస్ఎస్: రూ. 35 లక్షలు
- డెట్/కన్జర్వేటివ్ హైబ్రిడ్ మ్యూచువల్ ఫండ్స్: రూ. 35 లక్షలు
- ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్ / ఇండెక్స్ ఫండ్స్: రూ. 15 లక్షలు
- ఎమర్జెన్సీ నగదు - సేవింగ్స్: రూ. 15 లక్షలు

పోర్ట్‌ఫోలియోను ఇలా తీర్చిదిద్దుకుంటే ఒక మోస్తరు స్థిరత్వంతో ప్రతి నెలా సుమారు రూ.45,000 నుంచి రూ. 55,000 వరకు అందుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

**సీనియర్ సిటిజన్స్ గుర్తుంచుకోతగిన కీలకమైన అయిదు సూత్రాలు ..**

- భారీ రాబడుల హామీలతో ఊరించే స్కీములకు దూరంగా ఉండాలి
- వడ్డీపై మాత్రమే ఆధారపడకుండా ఎస్‌డబ్ల్యూపీని ఉపయోగించుకోవాలి
- చేతిలో ఉన్న మొత్తం నిధిని ఒకే సాధనంలో ఇన్వెస్ట్ చేయొద్దు.
- నామినేషన్లు, వీలునామా అప్‌డేటెడ్‌గా ఉండేలా చూసుకోవాలి
- తగినంత స్థాయిలో హెల్త్ ఇన్సూరెన్స్ ఉండాలి.



# బడ్జెట్, ఫెడ్ పైనే ఫోకస్

వచ్చే నెల తొలి రోజున కేంద్ర ప్రభుత్వం సార్వత్రిక బడ్జెట్‌కు తెరతీయనుంది. మరోపక్క బుధవారం(28న) యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లపై సమీక్ష చేపట్టనుంది. ఈ నెల డెరివేటివ్ కాంట్రాక్టుల గడువు ముగియనుండటంతోపాటు ఫిబ్రవరి సిరీస్ ప్రారంభంకానుంది. వెరసి ఈ వారం దేశీ స్టాక్ మార్కెట్లను పలు అంశాలు ప్రభావితం చేయనున్నట్లు నిపుణులు పేర్కొంటున్నారు. వివరాలు చూద్దాం.. రిపబ్లిక్ డే సందర్భంగా నేడు(26న) స్టాక్ మార్కెట్లు పనిచేయవు. దీంతో ఈ వారం ట్రేడింగ్ నాలుగు రోజులకే పరిమితంకానుంది. అయితే ఆదివారం(ఫిబ్రవరి 1న) కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో 2026-27 బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. దీంతో ఆదివారం సైతం స్టాక్ ఎక్స్ఛేంజీలు ట్రేడింగ్‌కు వీలు కల్పిస్తున్నాయి. ఎన్ఎస్ఈలో జనవరి ఎఫ్అండ్ఓ కాంట్రాక్టుల గడువు రేపు(27న) ముగియనుంది. బీఎస్ఈలో వీటి ఎక్స్‌పైరీ గురువారం(29న)కాగా.. రెండు ఎక్స్ఛేంజీలలోనూ ఫిబ్రవరి సిరీస్ ప్రారంభంకానుంది. కాగా.. యూరోపియన్ యూనియన్- భారత్ మధ్య వాణిజ్య డీల్ కుదిరితే ఇన్వెస్టర్లకు ఉపశమనం లభించే వీలుంది.

**వడ్డీ తగ్గించేనా?**

కొత్త ఏడాదిలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న తొలి పాలసీ సమీక్షా సమావేశంలో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించవచ్చని ఆర్థికవేత్తలు భావిస్తున్నారు. ఇందుకు ద్రవ్యోల్బణం, ఉపాధిసహా.. ఫెడ్ చైర్మన్ పావెల్‌పై రాజకీయంగా, లీగల్‌గా ఒత్తిడి కొనసాగుతుండటం ప్రభావం చూపవచ్చని పేర్కొన్నారు. వెరసి ఫెడ్ ఫండ్స్ రేట్లు 3.5-3.75 శాతంవద్దే కొనసాగే వీలుంది. గురువారం(29న) నవంబర్ నెలకు యూఎస్ వాణిజ్య గణాంకాలు వెలువడనున్నాయి. అక్టోబర్‌లో వాణిజ్య లోటు 29.4 బిలియన్ డాలర్లుగా నమోదైంది.


**ఇతర దేశీ అంశాల ఎఫెక్ట్**

విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు(ఎఫ్‌పీఐలు) దేశీ స్టాక్స్‌లో అమ్మకాలకే కట్టుబడుతున్నారు. ఈ నెలలో ఇప్పటివరకూ రూ. 36,591 కోట్ల పెట్టుబడులను నికరంగా వెనక్కి తీసుకున్నారు. దీంతో రూపాయిపై సైతం ఒత్తిడి పడుతున్నట్లు ఆర్థికవేత్తలు చెబుతున్నారు. వెరసి డాలరుతో మారకంలో రూపాయి గత వారం 91.97కు పతనమైన విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. 2025 డిసెంబర్ నెలకు పారిశ్రామికోత్పత్తి(ఐఐపీ) గణాంకాలు 28న విడుదలకానున్నాయి. నవంబర్‌లో ఐఐపీ 6.7 % ఎగసింది. మరిన్ని దిగ్గజాలు 2026 క్యూ3(అక్టోబర్-డిసెంబర్) ఫలితాలు ప్రకటించనున్నాయి. జాబితాలో యాక్సిస్ బ్యాంక్, ఎల్అండ్‌టీ, మారుతీ, ఐటీసీ, బజాజ్ ఆటో, ఎన్‌టీపీసీ తదితరాలున్నాయి.

# దేశం-విదేశం

NATIONAL-INTERNATIONAL


# మంచులో చిక్కుకున్న లగ్జరీ షిప్.. 400 మందిని కాపాడిన పోలార్ స్టార్



అంటార్కిటికా ఖండం మొత్తం మంచుతోనే కప్పబడి ఉంటుంది. గడ్డకట్టే చలి, అడుగు తీసి అడుగు వేయలేనంత దట్టమైన మంచు పలకలు ఆవరించి ఉంటాయి. అయితే అటువంటి ప్రమాదకర పరిస్థితుల్లో ఇటీవల 400 మందికి పైగా ప్రయాణికులతో వెళ్తున్న ఒక లగ్జరీ క్రూయిజ్ షిప్ ప్రమాదవశాత్తు ఇరుక్కుపోయింది. అమెరికా కోస్ట్ గార్డ్ రంగంలోకి దిగి వారిని రక్షించారు.

**అసలేమి జరిగిందంటే?**

ఆస్ట్రేలియాకు చెందిన 'సీనిక్ ఎక్లిప్స్ II' అనే విలాసవంతమైన నౌక గత వారం అంటార్కికా సమీపంలోని రాస్ సీ దట్టమైన మంచు గడ్డల మధ్య చిక్కుకుపోయింది. అంగుళం కూడా కదలలేని షిప్ ఉండిపోయింది. షిప్‌లో సుమారు 228 మంది ప్రయాణికులు, 176 మంది సిబ్బంది ఉన్నారు. వెంటనే సహాయం కోసం అమెరికా కోస్ట్ గార్డ్‌ను సంప్రదించారు. దీంతో అదేసమయంలో అటుగా వెళ్తున్న యూఎస్ కోస్ట్ గార్డ్‌కు చెందిన భారీ ఐస్‌బ్రేకర్ నౌక 'పోలార్ స్టార్' రంగంలోకి దిగింది. పోలార్ స్టార్ క్రూయిజ్ షిప్ చుట్టూ ఉన్న గట్టి మంచు గడ్డలను ముక్కలు చేస్తూ ముందుకు వెళ్లింది. క్రూయిజ్ షిప్ కదలడానికి వీలుగా మంచులో ఒక కాలువ లాంటి మార్గాన్ని ఏర్పరిచింది. పోలార్ స్టార్ ఏర్పరిచిన మార్గం ద్వారా 'సీనిక్ ఎక్లిప్స్ II' మంచు పలకల నుంచి బయటకు వచ్చింది. దీంతో షిప్‌లో ఉన్నవారంతా ఊపిరి పీల్చుకున్నారు. పోలార్ స్టార్ అనేది ఏకైక భారీ ఐస్‌బ్రేకర్ నౌక కావడం గమనార్హం. అంటార్కిటికాలోని శాస్త్రవేత్తలకు సరుకులు చేరవేయడానికి వెళ్తుండగా ఈ రక్షణ చర్యలో పోలార్ స్టార్ పాల్గొంది.



# ఇరాన్ నిరసనల్లో 30 వేల మంది మృతి

## మీడియా కథనాల్లో సంచలనాలు

**మహా :** ఇరాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెల్లుబికిన నిరసనల్లో వేల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయినట్లు 'టైమ్' పత్రిక సంచలన కథనం వెలువరించింది. ఒక్క జనవరి 8, 9వ తేదీల్లోనే ఇరాన్ వీధుల్లో చోటుచేసుకొన్న హింసాత్మక ఘటనల్లో దాదాపు 30 వేలమంది చనిపోయి ఉండవచ్చని స్థానిక ఆరోగ్యశాఖ అధికారులను ఉటంకిస్తూ పేర్కొంది. భారీ సంఖ్యలో ప్రజలను ఇరాన్ భద్రతా దళాలు ఊచకోత కోశాయని.. మృతదేహాల తరలింపునకు అంబులెన్సుల స్థానంలో 18 చక్రాల ట్రక్కులను వినియోగించాల్సి వచ్చినట్లు తెలిపింది. ఆర్థిక సంక్షోభంతో ఇటీవల ఇరాన్‌లో ఆందోళనలు వెల్లువెత్తాయి. దేశవ్యాప్తంగా నాలుగు వేలకుపైగా ప్రదేశాల్లో నిరసనలు జరిగాయి. దీంతో ఆందోళనకారులపై భద్రతా బలగాలు ఉక్కుపాదం మోపాయి. జనవరి 21న ప్రభుత్వ వర్గాలు ప్రకటించిన 3,117 కంటే మృతుల సంఖ్య చాలా ఎక్కువ ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు.. అమెరికా కేంద్రంగా పనిచేసే హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్ న్యూస్ ఏజెన్సీ ఇప్పటివరకు 5,459 మరణాలను ధ్రువీకరించగా.. మరో 17,031 మరణాలపై సమాచారం సేకరిస్తోంది. ఇటీవలి పరిణామాలపై అమెరికా హెచ్చరికలు, ఆ దేశం దాడి చేస్తుందనే భయాల నడుమ ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని అధికారులు టెహ్రాన్‌లోని సురక్షితమైన బంకర్‌కు తరలించినట్లు సమాచారం. ఈ క్రమంలోనే సుప్రీం లీడర్ తన కార్యాలయ బాధ్యతలను చిన్న కుమారుడు మసూద్ ఖమేనీకి అప్పగించినట్లుగా మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో కార్యనిర్వాహక వర్గంతో సమన్వయ పనులు కూడా ఆయనే చూడనున్నట్లు తెలిపాయి.

# అమెరికాను వణికిస్తున్న చలి తుఫాన్

## వేలాదిగా విమాన సర్వీసులు రద్దు

## విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం



**వాషింగ్టన్:** భీకర శీతాకాలపు తుఫాన్ అమెరికాను వణికిస్తోంది. ఉష్ణోగ్రతలు మైనస్‌లలో నమోదవుతున్నాయి. దేశవ్యాప్తంగా విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఏకంగా 14,100 విమాన సర్వీసులు రద్దు కాగా, 8 వేల విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. రహదారులపై మంచు పేరుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి, ప్రమాదాలు పెరుగుతున్నాయి. విద్యుత్ తీగలు తెగిపోయి లక్షలాది ఇళ్లు చీకట్లలో మగ్గుతున్నాయి. హీటింగ్ వ్యవస్థలు సైతం పనిచేయకపోవడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. పాఠశాలలు, కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రజలు ఇళ్లలోనే ఉండిపోవాలని అధికారులు సూచించారు. ఇవే పరిస్థితులు సోమవారం కూడా కొనసాగే అవకాశముందని అంచనా వేసింది. పలు రాష్ట్రాలకు అత్యవసర పరిస్థితిని ప్రకటించేందుకు అధ్యక్షుడు ట్రంప్ అనుమతినిచ్చారు.



# షేక్ హసీనా వ్యాఖ్యలపై బంగ్లా సర్కార్ ఫైర్..!

బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవల ఢిల్లీలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో హసీనా ఆడియో సందేశం ద్వారా ప్రసంగించారు. ఈ సందర్భంగా మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వంపై ఆమె సంచలన వ్యాఖ్యలు చేశారు. యూనస్ ఒక హంతక ఫాసిస్ట్, వడ్డీ వ్యాపారి, డబ్బు అక్రమంగా తరలించేవాడు, అధికార దాహం గల దేశద్రోహి అని హసీనా మండిపడ్డారు. తాజాగా ఆమె వ్యాఖ్యలపై యూనస్ సర్కార్ స్పందించింది. "మానవత్వానికి వ్యతిరేకంగా నేరాలకు పాల్పడ్డారన్న కేసులో ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ దోషిగా తేల్చిన షేక్ హసీనాను ఒక బహిరంగ కార్యక్రమంలో ప్రసంగించడానికి అనుమతించడం ఆశ్చర్యానికి గురిచేసింది. ఇలాంటి చర్యలు ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను దెబ్బతీస్తాయని, ఇది ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదకరం. ద్వైపాక్షిక అప్పగింత ఒప్పందం ప్రకారం షేక్ హసీనాను తమకు అప్పగించాలని తాము పదేపదే కోరుతున్నా, భారత్ స్పందించకపోవడం మమ్మల్ని అసంతృప్తికి గురిచేస్తోంది"బంగ్లా విదేశాంగ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. కాగా బంగ్లాదేశ్‌లో ఫిబ్రవరి 12, 2026న సార్వత్రిక ఎన్నికలు జరగనున్న తరుణంలో హసీనా ప్రసంగం తీవ్ర దుమారం రేపుతోంది.

# కెనడాలో భారత సంతతి వ్యక్తి మృతి




**బర్న్‌బీ:** కెనడాలోని బ్రిటిష్ కొలంబియా రాష్ట్రంలో రెండు ముఠాల మధ్య జరిగిన కాల్పుల్లో భారత సంతతికి చెందిన దిల్‌రాజ్ గిల్(28) అనే యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ నెల 22వ తేదీన సాయంత్రం 5.30 గంటల సమయంలో బర్న్‌బీలోని కెనడా వేలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని వాంకోవర్‌కు చెందిన దిల్‌రాజ్ గిల్‌గా గుర్తించామని తెలిపింది. గ్యాంగ్‌ల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా ఉద్దేశపూర్వకంగా జరిగిన హత్యగా భావిస్తున్నామని తెలిపింది. కాల్పులు జరిగిన వెంటనే నిందితుడు లేదా నిందితులు ఆ ప్రాంతం నుంచి పరారయ్యారని, వాహనం దహనంతో వారికి సంబంధముంటుందని అనుమానాలున్నాయని ఆర్‌సీఎంపీ పేర్కొంది. వివిధ ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా దర్యాప్తు జరుగుతోందని వివరించింది.



# విలక్షణ నటుడు

హీరో, విలన్, క్యారెక్టర్ ఆరిస్టు... ఇలా భిన్న కోణాల్లో నిరూపించుకున్న మాధవన్‌ను పద్మశ్రీ పురస్కారం వరించింది. మాధవన్ అసలు పేరు రంగనాథన్ మాధవన్. 1970లో జూన్ 1న జంషెడ్‌పూర్‌లోని ఓ తమిళ కుటుంబంలో జన్మించారు. మాధవన్ విద్యాభ్యాసం కొల్హాపూర్‌లో సాగింది. చదువుకునే రోజుల్లో మాధవన్ సాంస్కృతిక కార్యక్రమాల్లో చాలా యాక్టివ్‌గా ఉండేవారు. చదువు పూర్తయ్యాక ముంబైకి రావడం, టీవీ ఇండస్ట్రీలో అవకాశం దక్కడం జరిగింది.

## పాటతో ప్రయాణం...

తొలుత 'ఇస్ రాత్ కీ సుబా నహీ' అనే హిందీ చిత్రంలోని ఓ పాట పాడి, ఇదే పాటలో గెస్ట్‌గా కనిపించారు మాధవన్. మణిరత్నం దర్శకత్వం వహించిన 'అలై పాయుదే..' (2000) చిత్రంతో మాధవన్‌కి నటుడిగా బ్రేక్ వచ్చింది. 'మిన్నలే, డుమ్ డుమ్ డుమ్' చిత్రాలూ మాధవన్‌కు గుర్తింపును తెచ్చిపెట్టాయి. కానీ 2002లో 'రన్' సినిమా మాధవన్‌కు మంచి కమర్షియల్ సక్సెస్‌ను తెచ్చిపెట్టింది. 'రెహ్నా హై తేరే దిల్ మే' ('మిన్నలే' సినిమాకు రీమేక్) హిందీలో మాధవన్‌కు తొలి చిత్రం. ఆ తర్వాత 'రంగ్ దే బసంతి, గురు, త్రీ ఇడియట్స్, తను వెడ్స్ మను, సైతాన్, ధురంధర్' చిత్రాల్లో నటించారు. తెలుగులో ప్రకాశ్ దంతులూరి డైరెక్షన్‌లో నవదీప్, కాజల్ అగర్వాల్ జంటగా నటించిన 'ఓం శాంతి' చిత్రంలో నటించారు. నాగచైతన్య 'సవ్యసాచి'లో మాధవన్ విలన్‌గా నటించి, మెప్పించారు. మాధవన్‌నటించి, స్వీయదర్శకత్వంలో నిర్మించిన బయోగ్రాఫికల్ డ్రామా 'రాకెట్రీ: ది నంబి ఎఫెక్ట్' బెస్ట్ ఫీచర్ ఫిల్మ్‌గా జాతీయ అవార్డు దక్కింది. నటుడిగా–దర్శకుడిగా మాధవన్ ప్రతిభకు ఇప్పుడు పద్మశ్రీ పురస్కారం దక్కింది.

# ప్రతిభకు పద్మం

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక పద్మ అవార్డులను ప్రకటించింది. ధర్మేంద్రను పద్మ విభూషణ్, మమ్ముట్టి, అల్కా యాగ్నిక్‌లను పద్మ భూషణ్, మురళీమోహన్, రాజేంద్రప్రసాద్, మాధవన్‌లను పద్మశ్రీ అవార్డులు వరించాయి.

**ఆల్ రౌండర్**

పంజాబ్‌లోని ఫాగ్వారా గ్రామం నుంచి ముంబై నగరానికి చేరుకుని సినీ రంగంలో 'స్టార్'గా ఎదిగిన ఘనత ధర్మేంద్ర సొంతం. ఆరు దశాబ్దాలకు పైగా చేసిన చిత్రాలతో 'రొమాంటిక్ హీరోగా, యాక్షన్ హీరోగా' ప్రశంసలు పొంది, 'హీ మ్యాన్'గా ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారు ధర్మేంద్ర. 2012లో కేంద్ర ప్రభుత్వం ధర్మేంద్రను 'పద్మ భూషణ్' పురస్కారంతో సత్కరించింది. సినీ రంగానికి చేసిన సేవలకు గాను తాజాగా 'పద్మ విభూషణ్' (మరణానంతరం) ప్రకటించింది.

**నాటకాల నుంచి సినిమాల వరకూ...**

ధర్మేంద్ర అసలు పేరు ధర్మేంద్ర కెవల్ క్రిషన్ డియోల్. 1935 డిసెంబర్ 8న పంజాబ్‌లోని ఫాగ్వారాలో ఆయన జన్మించారు. ధర్మేంద్ర తండ్రి ఉపాధ్యాయుడు కావడంతో తనయుడు ప్రొఫెసర్ కావాలని కోరుకున్నారు. అయితే ధర్మేంద్ర మెరిట్ స్టూడెంట్ కాదు. పైగా నాటకాలంటే ఇష్టం. స్కూల్ డేస్‌లో నాటకాల్లో నటించారు. నటనపై ఉన్న ఇష్టం సినిమాల వరకూ వచ్చేలా చేసింది. కొత్త ప్రతిభను ప్రోత్సహించేందుకు ఫిల్మ్‌ఫేర్ మేగజీన్ నిర్వహించిన కార్యక్రమంలో విజేతగా నిలిచి, ముంబై చేరుకున్నారు ధర్మేంద్ర. అప్పటికే ఆయనకు ప్రకాశ్ కౌర్‌తో వివాహం (1954) జరిగింది. వారికి కుమారులు సన్నీ డియోల్, బాబీ డియోల్, కుమార్తెలు విజిత, అజిత ఉన్నారు

**రెండో సినిమాతో తొలి విజయం**

'దిల్ బీ తేరా హమ్ బీ తేరే' (1960) సినిమాతో బాలీవుడ్‌లో నటుడిగా ఎంట్రీ ఇచ్చారు ధర్మేంద్ర. అయితే ఆ చిత్రం ఆశించిన విజయం సాధించకపోవడంతో పాటు ధర్మేంద్రకు గుర్తింపు తెచ్చిపట్టలేదు. ఆ తర్వాత చేసిన 'షోలా ఔర్ షబ్నమ్'తో తొలి విజయం అందుకున్నారు. వరుసగా 'అన్‌పద్, బందినీ' (ఉత్తమ చిత్రంగా జాతీయ అవార్డు సాధించింది) వంటి చిత్రాల్లో నటించారు. 'ఆయీ మిలన్ కీ బేలా' (1964) చిత్రంతో బాగా పాపులర్ అయ్యారు. ఈ చిత్రంలో ధర్మేంద్ర నెగటివ్ షేడ్ ఉన్న పాత్ర చేశారు. అదే ఏడాది ఆయన లీడ్ రోల్‌లో నటించిన చిత్రం 'హకీకత్'. ఈ చిత్రం భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. చైనా-ఇండియా యుద్ధం ఆధారంగా రూపొందిన చిత్రం ఇది. 1965లో చేసిన రొమాంటిక్ చిత్రం 'కాజల్'తో మరో భారీ విజయాన్ని అందుకున్నారు ధర్మేంద్ర. ఇక వెనక్కి తిరిగి చూసుకునే అవసరం లేనంతగా బిజీ అయ్యారు.

**సెలబుల్ స్టార్‌గా...**

ధర్మేంద్రకు సెలబుల్ స్టార్ అని పేరు తెచ్చిన చిత్రం 'ఫూల్ ఔర్ పత్థర్'. 1966లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా నమోదు అయింది. అదే ఏడాది చేసిన 'మమత, దేవర్, అనుపమ, ఆయే దిన్ బహర్ కే' చిత్రాలు ఆ విజయాన్ని కొనసాగించాయి. 'మేరా గావ్ మేరా దేశ్' (1971)తో తనలో మంచి యాక్షన్ హీరో ఉన్నాడని నిరూపించుకున్న ధర్మేంద్రకు, 'రాజా జానీ' (1972), 'జుగ్ను' (1973) వంటి చిత్రాలు ఆ ఇమేజ్‌ని బలపరిచాయి. అయితే అంతకు ముందు చేసిన ప్యార్ హి □యార్' (1966), 'ఆయా సావన్ ఝూమ్ కే' (1969), 'మేరే హమ్‌దమ్ మేరే దోస్త్' (1968)... వంటి చిత్రాలతో ధర్మేంద్ర రొమాంటిక్ ఇమేజ్ తెచ్చుకున్నారు. ధర్మేంద్ర కెరీర్‌లో 'షోలే' (1975) చిత్రం కీలకం. అమితాబ్ బచ్చన్ కాంబినేషన్‌లో చేసిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్‌గా నిలిచింది.

**తెరవెనకా హిట్ పెయిర్:**

అప్పట్లో బాలీవుడ్‌లో హిట్ పెయిర్ అనిపించుకున్నవారిలో ధర్మేంద్ర-హేమ మాలిని'లది ప్రత్యేకమైన స్థానం. 1970లలో ఈ ఇద్దరూ 'తుమ్ హసీన్ మే జవాన్, షరాఫత్, సీతా ఔర్ గీతా, రాజా జానీ, జుగ్ను, ప్రతిజ్ఞ, షోలే, చరస్, ఆజాద్' వంటి చిత్రాలు బ్లాక్‌బస్టర్‌గా నిలిచాయి. ఇలా తెరపై హిట్ జోడీ అనిపించుకున్న ఈ ఇద్దరూ తెరవెనకా హిట్ పెయిర్. డ్రీమ్ గర్ల్ అనిపించుకున్న హేమ మాలిని, హీ మ్యాన్‌గా పేరు తెచ్చుకున్న ధర్మేంద్ర వరుసగా సినిమాలు చేస్తున్న సమయంలో ప్రేమలో పడ్డారు. 1980లో వివాహం చేసుకుని రియల్ లైఫ్ జోడీగా మారారు. వీరికి కుమార్తెలు ఈషా డియోల్, అహనా డియోల్ ఉన్నారు.

**క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా...**

ఒకవైపు భారీ మాస్ కమర్షియల్ మూవీ 'షోలే'లో నటించిన ధర్మేంద్ర మరోవైపు 'సత్యకామ్'వంటి ఆఫ్‌బీట్ చిత్రాలకు జీవం పోశారు. కామెడీ పాత్రల నుంచి యాక్షన్ పాత్రల వరకు... 'చుప్కే చుప్కే'లోని హాస్య పాత్ర నుంచి 'ఫూల్ ఔర్ పత్థర్'లోని యాక్షన్ హీరో ఇమేజ్ వరకు ఆయన 'ఆల్ రౌండర్' అనిపించుకున్నారు. 1973లో ఎనిమిది హిట్స్, 1987లో వరుసగా ఏడు హిట్స్‌తో పాటు అదే ఏడాది తొమ్మిది విజయవంతమైన చిత్రాల్లో నటించిన ఘనత ఆయన సొంతం చేసుకున్నారు. 1983లో విజయా ఫిల్మ్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించి, తన పెద్ద కుమారుడు సన్నీ డియోల్ హీరోగా 'ఘాయల్' వంటి సూపర్‌హిట్ మూవీని నిర్మించారు.. తన కుమారులు బాబీ డియోల్, సన్నీ డియోల్‌లతో కలిసి 'అప్నే, యమాల పగ్లా దీవానా' వంటి సినిమాల్లో నటించారు ధర్మేంద్ర. 1995 తర్వాత ధర్మేంద్ర క్యారెక్టర్ నటుడిగా మారారు. క్యారెక్టర్ ఆర్టిస్‌ట్‌గా ధర్మేంద్ర నటించిన ఆఖరి చిత్రం 'ఇక్కీస్' (2025).

**రాజకీయాల్లోనూ...**

భారతీయ జనతా పార్టీ 2004లో చేపట్టిన 'షైనింగ్ ఇండియా' ప్రచారం ధర్మేంద్రను బాగా ప్రభావితం చేసింది. ధర్మేంద్రని రాజస్థాన్ లోని బికనీర్ పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టింది బీజేపీ. కాంగ్రెస్ అభ్యర్థి రామేశ్వర్ లాల్ దూడీని దాదాపు 60 వేల ఓట్ల తేడాతో ఓడించి, ఎంపీగా ఘనవిజయం సాధించారు ధర్మేంద్ర. నటుడిగా ఎన్నో విజయాలు చవిచూసిన ధర్మేంద్ర రాజకీయాల్లోనూ సక్సెస్. 2004 నుండి 2009 వరకు ఆయన బికనీర్‌కి ప్రాతినిధ్యం వహించారు. 2009లో తన పదవీకాలం ముగిసిన అనంతరం ఆయన రాజకీయాల నుంచి తప్పుకున్నారు. 2012లో పద్మభూషణ్: 1991లో 'ఘాయల్' సినిమాకు గానూ ధర్మేంద్ర నిర్మాతగా జాతీయ అవార్డు అందుకున్నారు. కళామతల్లికి ధర్మేంద్ర చేసిన సేవలకుగానూ 2012లో భారత ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. ఇప్పుడు పద్మ విభూషణ్ ప్రకటించింది.

**ఎవర్‌గ్రీన్**

డిఫరెంట్ జానర్స్‌లో నటించిన విలక్షణమైన నటుడు మమ్ముట్టి. ఏడు పదుల వయసులోనూ వరుస సినిమాలు చేస్తూ బిజీ. అందుకే మమ్ముట్టి ఎవర్‌గ్రీన్ స్టార్. సినీ పరిశ్రమకు మమ్ముట్టి చేసిన సేవలకు గుర్తింపుగా పద్మభూషణ్ అవార్డు వరించింది. మమ్ముట్టి పూర్తి పేరు ముహమ్మద్ కుట్టి ఇస్మాయిల్ పెనిపరంబిల్. ఇస్మాయిల్, ఫాతిమా దంపతులకు 1951 సెప్టెంబర్ 7న కేరళలోని అలప్పుళ జిల్లా చండీరూర్‌లో ఆయన జన్మించారు. పెరిగింది మాత్రం కేరళలోని కొట్టాయం జిల్లాలో. మమ్ముట్టిది మధ్యతరగతి ముస్లిం కుటుంబం. ఇద్దరు తమ్ముళ్ళు, ముగ్గురు చెల్లెళ్లు ఉన్నారు. ఎర్నాకులంలోని ప్రభుత్వ న్యాయ కళాశాలలో ఎల్ఎల్‌బీ డిగ్రీ పట్టా పొందారు మమ్ముట్టి. ఆ తర్వాత రెండేళ్లు న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. మరోవైపు సినిమాల్లో నటించే ప్రయత్నాలు చేశారు. చిన్న రోల్స్‌తో ప్రారంభం: 1971లో 'అనుభవంగళ్ పాలిచకల్' చిత్రంలో ఓ చిన్న పాత్రతో నటన ప్రారంభించారు మమ్ముట్టి. ఆ తర్వాత చిన్న చిన్న పాత్రలు చేసుకుంటూ వచ్చారు. వాసుదేవ్ నాయర్ తన డైరెక్షన్‌లోని 'విల్కన్ ఉండూ స్వప్నంగళ్'లో మమ్ముట్టిని మెయిన్ లీడ్‌గా ఎంచుకున్నారు. ఈ చిత్రంతో మమ్ముట్టికి మంచి గుర్తింపు లభించింది. 1971-1982 మధ్యకాలంలో మమ్ముట్టి ఎక్కువగా సపోర్టింగ్ రోల్స్, కీలక పాత్రల్లో నటించారు. త్రిష్ణ (1981), అహింస (1981) చిత్రాల్లో లీడ్ రోల్స్ చేశారు.

**ఏడాదికి ఇరవైకి పైగా చిత్రాలు..**

జోషియ్ డైరెక్షన్‌లో 1987లో వచ్చిన 'న్యూ ఢిల్లీ' సినిమా మమ్ముట్టి కెరీర్‌లో ఓ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. పౌరాణిక చిత్రం 'ఒరు వడక్కన్ వీరగాథ' చిత్రంతో మమ్ముట్టికి తొలి జాతీయ అవార్డు వచ్చింది. ఏడు పదుల వయసులో 'కన్నూర్ స్క్వాడ్', 'భ్రమయుగం', 'టర్బో', 'కలంకావల్' వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించారు. 'భ్రమయుగం', 'కలంకావల్' చిత్రాల్లో మమ్ముట్టి నెగటివ్ షేడ్స్ ఉన్న రోల్స్ చేయడం విశేషం.

**తెలుగు ప్రేక్షకులు మెచ్చిన హీరో**

ఇక టాలీవుడ్‌తో మమ్ముట్టికి ప్రత్యేక అనుబంధం ఉందని చెప్పవచ్చు. కె. విశ్వనాథ్ డైరెక్షన్‌లో మమ్ముట్టి నటించిన 'స్వాతి కిరణం' సినిమా 1992లో విడుదలై, ఎంతటి సక్సెస్ సాధించిందో ప్రత్యేకించి చెప్పక్కర్లేదు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి జీవితంలోని ముఖ్య సంఘటనల ఆధారంగా రూపొందిన 'యాత్ర' (2019) సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇందులో రాజశేఖర రెడ్డి పాత్రలో నటించారు మమ్ముట్టి. అలాగే ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జీవితం ఆధారంగా రూపొందిన 'యాత్ర 2' చిత్రంలోనూ మమ్ముట్టి నటించారు. 2024 ఫిబ్రవరిలో విడుదలైన ఈ చిత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ఈ రెండు చిత్రాలకూ (యాత్ర, యాత్ర 2) మహి వి. రాఘవ్ దర్శకత్వం వహించారు. గతంలో కోడి రామకృష్ణ డైరెక్షన్‌లో వచ్చిన 'రైల్వే కూలి' (2001) చిత్రంలో మమ్ముట్టి హీరోగా నటించారు. హిందీ హిట్ ఫిల్మ్ 'దివార్'కు ఇది రీమేక్‌గా రూపొందింది.

**తండ్రికి తగ్గ తనయుడిగా...**

1979లో సుల్ఫత్‌ను వివాహం చేసుకున్నారు మమ్ముట్టి. వీరిది పెద్దలు కుదిర్చిన వివాహం. ఈ దంపతులకు కుమార్తె సురుమి, కుమారుడు దుల్కర్ సల్మాన్ ఉన్నారు. నటుడిగా-నిర్మాతగా దుల్కర్ సల్మాన్ తండ్రికి తగ్గ తనయుడిగా దుల్కర్ దూసుకెళుతున్నారు. 'మహానటి, సీతారామం, లక్కీ భాస్కర్, కాంత' వంటి చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు దుల్కర్.

**పలు అవార్డులు..**

మమ్ముట్టికి మూడు జాతీయ అవార్డులు (ఒరు వడక్కన్ వీరగాథ, పొంతన్ మదా అండ్ విధేయన్, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రాలకుగాను) సాధించారు. 1998లో ఆయన్ను పద్మశ్రీ అవార్డు వరించగా, ఈ ఏడాది పద్మభూషణ్ అవార్డు దక్కింది.

**ఏ పాత్ర అయినా ఓకే**

హీరోగా కెరీర్ ఆరంభించి, ఆ తర్వాత క్యారెక్టర్ నటుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళీమోహన్ నిర్మాతగా కూడా సక్సెస్‌ఫుల్. 50 ఏళ్ల సినీ ప్రయాణంలో ఎన్నో అవార్డులు పొందిన ఆయనకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ప్రకటించింది. 1940 జూన్ 24 పశ్చిమ గోదావరి జిల్లా చాటపర్రు గ్రామంలో జన్మించారు మురళీమోహన్. అసలు పేరు మాగంటి రాజబాబు. మురళీమోహన్ విద్యాభ్యాసం ఏలూరులో గడిచింది. ఏలూరు సీఆర్ రెడ్డి కాలేజీలో డిగ్రీ విద్యాభ్యాసం చేశారు. 1963లో ఎలక్ట్రికల్ మోటార్లు, ఆయిల్ ఇంజన్ల వ్యాపారం ఆరంభించారు. వ్యాపారం చేస్తూనే నాటకాల్లో నటించేవారు. అలాగే వ్యాపారంలో భాగంగా మదరాసు (చెన్నై) వెళ్లేవారు.

**'జగమే మాయ'తో...**

అట్లూరి పూర్ణచంద్రరావు నిర్మించాలనుకున్న 'జగమే మాయ' (1973)లో నటించే అవకాశం మురళీమోహన్‌కి దక్కింది. ఆ చిత్రంతో సినిమా రంగ ప్రవేశం చేశారు. 1974లో దాసరి నారాయణరావు దర్శకత్వంలో నటించిన 'తిరుపతి సినిమాతో మురళీమోహన్‌కి గుర్తింపు వచ్చింది. ఒకవైపు హీరోగా నటిస్తూనే... మరోవైపు ఏ పాత్ర వస్తే అది కాదనుకుండా చేశారు మురళీమోహన్.

**'పొట్టేలు పున్నమ్మ'తో భారీ విజయం:**

హీరోగా మురళీమోహన్ కెరీర్‌లో భారీ విజయవంతమైన చిత్రం 'పొట్టేలు పున్నమ్మ'. 1978లో విడుదలైన ఈ చిత్రం ఆ ఏడాది బ్లాక్ బస్టర్ చిత్రంగా నమోదు అయింది. 50 ఏళ్ల కెరీర్ దాదాపు 350 చిత్రాల్లో నటించారు.

## ప్రముఖ గాయని అల్కా యాగ్నిక్‌ను పద్మభూషణ్ అవార్డు

సంగీత ప్రపంచంలో తన మధుర గాత్రంతో శ్రోతలను మైమరిపిస్తున్న ప్రముఖ గాయని అల్కా యాగ్నిక్‌ను పద్మభూషణ్ అవార్డు వరించింది. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైన కెరీర్‌లో నేపథ్య గాయనిగా తనదైన ముద్ర వేశారు. హిందీ, గుజరాతీ, ఒరిస్సా, మణిపురి, నేపాలీ, రాజస్థానీ... ఇలా దాదాపు పాతిక భాషల్లో వెయ్యికి పైగా చిత్రాల్లో పాడారు. సంగీత ప్రపంచానికి యాగ్నిక్ చేస్తున్న సేవలను గుర్తించి, కేంద్ర ప్రభుత్వం ఆమెను పద్మభూషణ్ పురస్కారానికి ఎంపిక చేసింది.

ధర్మేంద్ర శంకర్, శుభా దంపతులకు 1966 మార్చి 20న కోల్‌కతాలో అల్కా యాగ్నిక్ జన్మించారు. అల్కా యాగ్నిక్ తల్లి శుభా భారతీయ శాస్త్రీయ సంగీత గాయకురాలు. అలా తల్లి బాటలోనే అల్కా నడిచారు. తన ఆరో సంవత్సరంలోనే ఆమె కోల్‌కతాలోని ఆల్ ఇండియా రేడియో కోసం పాట పాడారు. పదేళ్ల వయసులో అల్కా యాగ్నిక్ ముంబైలో అడుగు పెట్టారు. ఆ సమయంలో కోల్‌కతాలోని ఓ సినిమా డిస్ట్రిబ్యూటర్ యాగ్నిక్ గురించి రాజ్ కపూర్‌కు ఓ లేఖ రాయగా, రాజ్ కపూర్ ఆమె స్వరం విని, మ్యూజిక్ డైరెక్టర్ లక్ష్మీకాంత్‌కు లేఖ రాశారట. అలా లక్ష్మీకాంత్ ఆమెకు వరుస అవకాశాలు కల్పించడంతో యాగ్నిక్ తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఇక ఆమిర్ ఖాన్ నటించిన 'హమ్ హై రహీ'యార్ కే' సినిమాలోని 'ఘూంఘట్ కి ఆద్ సే', షారుక్ ఖాన్ నటించిన 'కుచ్ కుచ్ హోతా హై' చిత్రంలోని 'కుచ్ కుచ్ హోతా హై' పాటలకుగాను యాగ్నిక్‌ను జాతీయ అవార్డులు వరించాయి. హిందీ చిత్రపరిశ్రమలో ప్రఖ్యాత గాయణీమణులు లతా మంగేష్కర్, ఆశా భోంస్లేల తర్వాత ఎక్కువ పాటలు పాడిన మహిళా గాయనిగా అల్కా యాగ్నిక్ పేరును ప్రత్యేకంగా చెప్పుకుంటారు. అలాగే 'రైజింగ్ స్టార్, సూపర్‌స్టార్ సింగర్, ఇండియన్ ఐడల్' టీవీ రియాలిటీ షోలకు అల్కా న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. షిల్లాంగ్‌కు చెందిన వ్యాపారవేత్త నీరజ్ కపూర్‌ను 1989లో వివాహం చేసుకున్నారామె. ఈ దంపతులకు సాయేషా అనే కుమార్తె ఉన్నారు. గాయనిగా పలు అవార్డులు పొందిన అల్కా యాగ్నిక్ మధుర స్వరానికి 'పద్మ భూషణం' ఓ ఆభరణం.

## కీర్తి కిరీటంలో పద్మం

నట కిరీటి అనిపించుకున్న రాజేంద్రప్రసాద్ కీర్తి కిరీటంలో పద్మశ్రీ అవార్డు చేరింది. కృష్ణా జిల్లా పామర్రు మండలం నిమ్మకూరు గ్రామంలో గద్దె నారాయణ, విజయ చాముండేశ్వరీ దంపతులకు 1956 జూలై 19న రాజేంద్రప్రసాద్ జన్మించారు. నిమ్మకూరు గ్రామంలోని ఎన్టీఆర్ నివాసంలోనే ఉండేవారు నారాయణ. ఆ గ్రామంలోని నందమూరి హరికృష్ణ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహించేవారు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యులకు రాజేంద్రప్రసాద్‌కు చిన్న నాటి నుంచి మంచి అనుబంధం ఉంది. కాగా రాజేంద్రప్రసాద్ సిరామిక్ ఇంజనీరింగ్‌లో డిపాలమా పట్టభద్రుడయ్యాడు. ఓ కంపెనీలో ఉద్యోగానికి చేరినప్పటికీ వయసు చిన్నది కావడంతో రాజీనామా చేయాల్సిన పరిస్థితి. 'తాతమ్మ కల' షూటింగ్ చూసిన తర్వాత రాజేంద్రప్రసాద్‌కి సినిమాల్లోకి వెళ్లాలనే ఆలోచన వచ్చింది. అప్పుడు ఎన్టీఆర్, ఆయన సోదరుడు త్రివిక్రమ రావు సూచన మేరకు నటనలో శిక్షణ తీసుకున్నారు. 'స్నేహం'తో... బాపు దర్శకత్వంలో రూపొందిన 'స్నేహం' (1977) నటుడిగా రాజేంద్రప్రసాద్ తొలి చిత్రం. ఆ తర్వాత 'మంచుపల్లకి, ఈ చరిత్ర ఏ సిరాతో, పెళ్ళి చూపులు, రామరాజ్యంలో భీమరాజు' తదితర చిత్రాల్లో చేసిన పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. 'ప్రేమించు పెళ్లాడు' సినిమాతో రాజేంద్రప్రసాద్‌ని హీరోగా పరిచయ చేశారు దర్శకుడు వంశీ. ఆ తర్వాత వంశీ దర్శకత్వంలోనే చేసిన 'లేడీస్ టైలర్'తో రాజేంద్రప్రసాద్‌కి హీరోగా మంచి గుర్తింపు వచ్చింది. జంధ్యాల దర్శకత్వంలో హీరోగా నటించిన 'అహ నా పెళ్ళంట' స్టార్‌ని చేసింది. 'క్విక్ గన్ మురుగన్' అనే హాలీవుడ్ చిత్రంలో నటించారు. 'మేడమ్ ' సినిమాలో ప్రయోగాత్మకంగా మహిళ పాత్ర పోషించి, తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఇంకా 'ఆ నలుగురు, ఓనమాలు, మీ శ్రేయోభిలాషి' వంటి చిత్రాల్లో నటుడిగా ప్రేక్షకుల మనసులను తాకారు రాజేంద్రప్రసాద్. అవార్డులు: మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా)కు 2015లో అధ్యక్షుడిగా చేశారు రాజేంద్రప్రసాద్. అవార్డుల విషయానికొస్తే... 'ఎర్ర మందారం' (1991)తో ఉత్తమ నటుడిగా, 'మేడమ్' (1994)కి స్పెషల్ జ్యూరీ, 'ఆ నలుగురు' (2004)కి ఉత్తమ నటుడిగా, 'టామీ' (2014)కి ఉత్తమ సహాయ నటుడిగా నంది అవార్డులు అందుకున్నారు రాజేంద్రప్రసాద్. తాజాగా పద్మశ్రీ వరించింది.



## సినిమా హిట్..

### దర్శకుడికి చిరు కాస్ట్ లీ బహుమతి

రెండో ఇన్నింగ్స్‌లో చిరంజీవి సినిమాలైతే చేస్తున్నాడు గానీ బాక్సాఫీస్ దగ్గర పెద్దగా వర్కౌట్ కాలేదు. కానీ ఈసారి సంక్రాంతికి మాత్రం చిరు ఫుల్ జోష్ చూపించాడు. 'మన శంకర వరప్రసాద్ గారు' మూవీతో ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నాడు. ఇప్పటికే రూ.300 కోట్లకుపైగా గ్రాస్ కలెక్షన్స్ వచ్చినట్లు నిర్మాతలు ప్రకటించుకున్నారు. ఈ క్రమంలోనే చిరు.. దర్శకుడు అనిల్ రావిపూడికి ఖరీదైన బహుమతి ఇచ్చాడు. గత పదేళ్ల కాలంలో 9 సినిమాలు చేసిన అనిల్ రావిపూడి.. ప్రతి దానితోనూ సక్సెస్ అందుకున్నాడనే చెప్పొచ్చు. 'ఎఫ్ 3'కి యావరేజ్ టాక్ వచ్చింది. ఇతడి సినిమాల్లో ఉండేది క్రింజ్ కామెడీ అని ట్రోల్స్ వస్తుంటాయి. కానీ ప్రతిసారి ఫ్యామిలీ ఆడియెన్స్ నుంచి అనిల్ చిత్రాలకు మంచి ఆదరణ దక్కుతూనే ఉంది. ఈసారి కూడా అదే ప్రూవ్ అయింది. దీంతో చిరు ఆనందంతో.. రేంజ్ రోవర్ స్పోర్ట్స్ కారుని అనిల్‌కి గిఫ్ట్ ఇచ్చారు. అనిల్ రావిపూడి బహుమతిగా అందుకున్న ఈ కారు ధర హైదరాబాద్ మార్కెట్‌లో దాదాపు రూ.2 కోట్ల పైనే ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ఫొటోలని నిర్మాణ సంస్థ.. సోషల్ మీడియాలో పంచుకోగా అవి వైరల్ అవుతున్నాయి. ఈ మూవీలో చిరు సరసన నయనతార హీరోయిన్ కాగా, వెంకటేశ్ కీలక పాత్ర పోషించారు. భీమ్స్ అందించిన పాటలు జనాల్ని బాగానే ఎంటర్‌టైన్ చేస్తున్నాయి.



## 'బ్లాక్' నుంచి 'అన్‌బ్లాక్'..

### పవన్ ఫ్యాన్స్ తో హరీష్ ప్రయాణం కొనసాగుతుందా?

టాలీవుడ్‌లో సాధారణంగా దర్శకులు, అభిమానుల మధ్య గొడవలు, విమర్శలే ఎక్కువగా కనిపిస్తుంటాయి. స్టార్ హీరో సినిమా ఫ్లాప్ అవయితే.. ఫ్యాన్స్ అంతా దర్శకుడిని ట్రోల్ చేస్తుంటారు. అతన్ని విమర్శిస్తూ.. సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటారు. కానీ హరీష్ శంకర్, పవన్ ఫ్యాన్స్ మధ్య తాజాగా ఒక ఆసక్తికరమైన పరిణామం చోటు చేసుకుంది. గతంలో ఉస్తాద్ భగత్‌సింగ్ సినిమాకు సంబంధించిన అప్‌డేట్స్‌పై కొందరు పవన్ కల్యాణ్ అభిమానులు సోషల్ మీడియాలో అతిగా స్పందించి, నెగటివిటీ ప్రచారం చేశారు. దీంతో తన పనికి ఆటంకం కలగకూడదనే ఉద్దేశంతో హరీష్ శంకర్ ఆ అకౌంట్లను బ్లాక్ చేశారు. అయితే, తాజాగా విడుదలైన సినిమా అప్‌డేట్స్, టీజర్లు చూసిన అభిమానులు హరీష్ శంకర్ విజన్‌పై పూర్తి నమ్మకం పెంచుకున్నారు. దీంతో నిన్న ఒక అభిమాని పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ తరపున బహిరంగంగా క్షమాపణలు చెప్పారు. "గతంలో జరిగిన పొరపాట్లను మన్నించి, అందరం కలిసి సినిమాను సెలబ్రేట్ చేసుకునేలా మమ్మల్ని అన్‌బ్లాక్ చేయండి" అని వినమ్రంగా కోరారు. ఈ అభ్యర్థనకు హరీష్ శంకర్ ఎంతో సానుకూలంగా స్పందించారు. "గతాన్ని మర్చిపోదాం.. మనమంతా ఒకటే కుటుంబం. సినిమాను కలిసి ఎంజాయ్ చేద్దాం" అంటూ తక్షణమే ఆ అకౌంట్లను అన్‌బ్లాక్ చేశారు. సినిమా రీలీజ్ సమయం దగ్గర పడడంతో హరీశ్ అన్‌బ్లాక్ చేయడం మొదలు పెట్టాడు. మరి పవన్ ఫ్యాన్స్, హరీష్‌ల మధ్య ఈ సఖ్యత ఇలానే కొనసాగుతుందా లేదా రిలీజ్ వరకే పరిమితం అవుతుందా చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com